నమ్మదగిన పాత పంపుడుబియ్యం మరబియ్యంనకు
శ్రీవిజయరైస్ కంపెనీ
గవర్నరుపేట, విజయవాడ-2. ఫోన్ నెం.704

Regd. No. M. 1118

సంపుటం 48 సంచిక 266

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO

శనివారం 30-12-1961 ★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

కంచి
ధర్మవరం
బెంగుళూరు
బెనారస్
పట్టుచీరలకు
లక్ష్మీ జనరల్ స్టోర్సు గవర్నరుపేట విజయవాడ-2

బ్రిటిష్ సైనికసన్నాహాలు ఇరాక్ భద్రతకు పశ్చిమాసియా శాంతికి ముప్పు

భద్రతామండలి అధ్యక్షునికి బాగ్దాద్ ప్రభుత్వం పిర్యాదు

బ్రిటిష్ ప్రమేయం అనవసరం; అరబ్ రాజ్యాల రక్షణ చాలని కువైట్ ప్రతినిధి ప్రకటన

ఐక్యరాజ్యసమితి (న్యూయార్క్), డిసెంబరు 29:

పశ్చిమ ఆసియాలో బ్రిటిష్ సాయుధదళాల తరలింపు దురాక్రమణోద్దేశంతో జరిగినట్టిదని, అందువల్ల సంభవించగల దారుణ పరిణామాలను భద్రతామండలి దృష్టికి తేవలెనని తాము ఆదుర్దా చెందుతున్నామని ఇరాక్ ప్రభుత్వం మండలి అధ్యక్షునికి వ్రాసిన లేఖలో పేర్కొన్నది.

పటాలాల తరలింపుద్వారా బ్రిటిష్ ప్రభుత్వం పశ్చిమఆసియాలో శాంతికి ముఖ్యంగా ఇరాక్ భద్రతకు ముప్పు తెచ్చిపెట్టుతున్నదని, గత జూన్‌లోవలె ఇప్పుడు ఇరాక్ ప్రమాదస్థితిని ఎదుర్కొనివున్నదనికూడా బాగ్దాద్ తన సందేశంలో తెలియజేసింది.

బ్రిటను సైనికసన్నాహాలు, బెదరింపులు చెయ్యడమేగాక బలప్రయోగం చెయ్యగలమని హెచ్చరిస్తున్నారని, కొంగొత్త కార్యాలకు కొలుగుపుత్తున్నదని విషప్రచారం కూడా సాగిస్తున్నదని ఇరాక్ ప్రభుత్వం ఆలేఖలో తెలియజేసి ఇంకా ఇలా పేర్కొన్నది:

చిన్న రాజ్యాలపై ఒత్తిడి రోజుకు బ్రిటిష్ప్రభుత్వం అత్యధికమై వున్నది. ఆలాంగిపోరేయడానికి బెదరించడం, ఆర్థికంగా రాజకీయంగా సర్వాధిపత్యత పహించడం అగ్రరాజ్యవాద ప్రయోజనాలను పంరక్షించుకోవడం బ్రిటను ఆశయమై వున్నది. బ్రిటను చర్యలవల్ల పశ్చిమ ఆసియాలో మహోద్రిక్త పరిస్థితి ఏర్పడిందని, ఇరాక్ స్వేచ్ఛకు, భద్రతకు ముప్పు వాటిల్లినదని మండలి చర్యత్వేచ్ఛకైన బ్రిటనుకు తెలుపవలసిందని మండలిని కోరుతున్నాము."

కువైట్ స్పష్టీకరణ:

కైరో, డిసెంబరు 29: తమ స్వాతంత్ర్యం కాపాడవలసిందని బ్రిటనును తాము అభ్యర్థించలేదనీ, అభ్యర్థించబడినా అదేమి స్వాతంత్ర్యానికి ముప్పు ఏర్పడజేసేదని ఇక్కడ కువైట్ రాయబారి శ్రీ అబిద్ అలీజ్ ఒక ప్రకటనలో విశదపరిచారు.

అరబ్ లీగులోని కువైట్ ప్రతినిధి శ్రీ అబ్దుల్ అజీజ్ హుస్సేన్ ఒక ప్రకటన చేస్తూ పశ్చిమఆసియాలో బ్రిటిష్ పటాలాల తరలింపునకు కువైట్ సమస్య కంటే తీవ్రమైన, ముఖ్యమైన కారణాలు మరికొన్ని కలవన్నారు.

బ్రిటనునుంచి 80 మంది సైనికులతో ఒక విమానం నిన్న సైరోబీ చేరింది.



శాంతిపరిరక్షణే భారత్ రష్యాధ్యేయం

బ్రెజ్నేవ్, రాధాకృష్ణన్ల ప్రకటన

నూతన కర్మాగారాల సందర్శనద్వారా సోవియట్ అధ్యక్షునికి భావిభారత స్వరూప సాక్షాత్కారం

న్యూఢిల్లీ, డిసెంబరు 29:

శాంతిని పటిష్ఠం చేయటానికి భారత సోవియట్ యూనియన్ల దృఢ నిశ్చయమే యీ ఉభయదేశాల సఖ్యతకు ప్రధాన సూత్రమని సోవియట్ అధ్యక్షుడు శ్రీ బ్రెజ్నేవ్, ఉపరాష్ట్రపతి డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ గౌరవార్థం నిన్న యిక్కడ ఏర్పాటుచేసిన విందులో ప్రసంగిస్తూ విశదంచేశారు.

శాంతి సహజీవనాల అవసరాన్ని గురించి డా॥ రాధాకృష్ణన్ తమ సమాధానంలో ప్రస్తావించారు.

భారతీయ నాయకులలో తాను జరిపిన గోష్ఠులను ఉదహరించి శ్రీ బ్రెజ్నేవ్ యింకా యీ విధంగా చెప్పారు. "అత్యంత ప్రధానమైన అనేక అంతర్జాతీయ సమస్యల విషయంలో మన ఉభయపక్షాలు అనుసరిస్తున్న విధానాలు బాగా సన్నిహితంగా ఉన్నట్లు యీ సమావేశాలు స్థిరపరిచాయి. మరో ప్రపంచ సంగ్రామం చెలరేగకుండా సుస్థిర శాంతిని గురించి పోరాటం సాగించటం అన్నిటికంటే ప్రధాన సమస్య. ఈ విషయంలో మన ఉభయుల దృక్పథాలు పూర్తిగా ఏకీభవిస్తున్నాయి.

"సామ్యవాదదేశాలు తిరిగి శాంతి కాముక రాజ్యాలు తమ సమైక్యకృషి ద్వారా దురాక్రమణ శక్తుల ఆమానుష పథకాలను వమ్ముచేసి సుస్థిరశాంతిని సాధించటం నేటి ప్రపంచంలో చాలా ముఖ్యమైన విషయం."

ఈ బిందువుకు ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ, తదితర మంత్రులు, విదేశీ రాయబారులు, ఉన్నతోద్యోగులు హాజరైనారు. 15 రోజుల పాటు, తమ దేశంలో జరిపిన పర్యటనానుభవాలను ముచ్చటిస్తూ శ్రీ బ్రెజ్నేవ్ యింకా యీ విధంగా చెప్పారు.

"భారతీయుల స్వతంత్రభావము తమ మార్గంలో పెద్ద ప్రతిబంధకంగా ఉన్న అడ్డంకులను దృఢసంకల్పంతో అధిగమించి ప్రశాంతి వాతావరణంలో వారు కొనసాగిస్తున్న నిర్మాణాత్మక కార్యకలాపాలు నన్ను ఎక్కువగా ముగ్ధుణ్ణి చేశాయి. భావి భారతి స్వరూపాన్ని దర్శించటానికి యిప్పుడు కొత్తగా ప్రారంభమవుతున్న వివిధ కర్మాగారాలు, నూనెబావులు, విద్యాసంస్థలు బాగా తోడ్పడతాయి.

సోవియట్ దేశమున్నా సోవియట్ ప్రజలన్నా కోట్లకొద్దీ భారతీయుల హృదయాల్లో నిండినిబిడీకృతమైఉన్న ఆదరాభిమానాలు, స్నేహ సుహృద్భావాలుగూడా నన్నెంతో ఆకర్షించాయి. సోవియట్ యూనియన్‌లో సఖ్యాన్ని పటిష్ఠం చేసుకోవాలనే తమ ప్రగాఢ ఆకాంక్షను ముక్తకంఠంతో వ్యక్తంచేసుకోవలసిందిగా ప్రజలు గొప్ప ఆసందర్భ లేకపోగొను, ఉత్సాహతేజియంతో ను ఉచ్చరించినమాటలు మా దేశంయొక్క శాంతికాముక విధానానికి, మరా తిరమైన సోవియట్ [illegible] మేము భారతదేశంలో చూచిన యీ సంఘటనను ఎన్నటికీ విస్మరించము" అని సోవియట్ అధ్యక్షుడు చెప్పారు.

రాష్ట్రపతికి, ఉపరాష్ట్రపతికి, ప్రధానమంత్రికి, యింకా యీ పర్యటనలో తమకు అపూర్వ స్వాగతపత్రాలు జరిపిన భారతి సోవియట్ సాంస్కృతిక సంఘానికి "హృదయపూర్వకమైన" కృతజ్ఞత తెలుపుతూ శ్రీ బ్రెజ్నేవ్ తమ ప్రసంగాన్ని ముగించారు.

కొత్తసంవత్సర సందేశం

"1962 లో మన భూగోళంలో శాంతి మరింత పరిష్కం కావలసిన ఆశాభావాన్ని వ్యక్తంచేస్తూ సోవియట్ అధ్యక్షుడు నూతన సంవత్సర సందేశం యిచ్చారు. భారతీయులకు ఉజ్జ్వల భవిష్యత్తు చేకూరాలని తాను కాంక్షిస్తున్నారన్నారు."

తమకు జరిపిన యీ సత్కారానికి ఉపరాష్ట్రపతి డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ సమాధానం చెప్పుతూ ప్రపంచంలో శాంతి సహజీవనాలను సుస్థిరం చేయవలసిన అవసరాన్ని గురించిన కొక్కి చెప్పారు. ఈ సహజీవన సిద్ధాంతం భారతి ప్రాచీన సంప్రదాయాలనుంచి ఉద్భవిస్తున్నదంటూ, యితర విధాల భావాలు, ప్రభుత్వాలు పరస్పర మేయం లేకుండా తమ దేశకోల పాత్రలకు అనుగుణంగా వర్తిల్లటమే తమ విధానంగా ఉన్నదని ఆయన చెప్పారు.

"విప్లవాన్నిగాని లేదా తిర్వత్తి లేకోద్యమాన్నిగాని యితర దేశాలకు రవాణా చేయటంలో మీ కేవిధంగా ఆసక్తి లేదో మాకూ ఆసక్తి ఏదీలేదు. నిజమైన సహజీవనం అంటే అదే.

జాతిపట్టు మమత్వభావాన్ని అంతర్జాతీయ బ్యాంతిలనుంచి నివసిస్తూ యుద్ధభీతిలేని శాంతియుతమైన ప్రపంచాన్ని రూపొందించటానికి పిలుపునిస్తున్నదని ఆయన విశదంచేశారు.

సోవియట్ జాతి భావి పురోభివృద్ధికి భారతి సుఖి కాంక్షి అంటూ సోవియట్ అధ్యక్షునికి డా. రాధాకృష్ణన్ హామీ ఇచ్చారు. తాత్కాలిక ప్రయోజనాలపై కాకుండా మూల సిద్ధాంతాలను సుస్థిర పాటిక పెట్టి ప్రజాస్వామ్య సోవియట్ యూనియన్లు స్నేహకాలమంతో పాటు దీనినే చెందగలదని హామీయిస్తున్నారు.

భారతగడ్డ యావత్తూ విశ్రాంతి నుంచి విముక్తి పొందినందుకు సోవియట్ అధ్యక్షుడు శ్రీ భారతి ప్రజలను అభినందించి

[illegible]

రష్యన్ ప్రజలపట్ల భారత ప్రేమాదరాలు

బ్రెజ్నేవ్ ఆనందం; భారతీయుల అభివృద్ధి కృషి ఫలించాలంటూ వీడ్కోలు సందేశం

న్యూఢిల్లీ, డిసెంబరు 29:

'పట్టణాలలోకానీ, పల్లెలలోకానీ నేను ఎక్కడ భారత ప్రజను కలుసుకుంటే అక్కడ సోవియట్ ప్రజల ఎడ భారత ప్రజానీకానికి గల స్నేహ గౌరవాదరాలు మూర్తీభవించాయి' అని సోవియట్ రష్యా అధ్యక్షుడు శ్రీ బ్రెజ్నేవ్ భారత దేశంలో రెండు వారాల పర్యటన ముగించుకొని నేడు మాస్కోకు బయలుదేరిపోయే ముందు పాలంవిమానాశ్రయంలో అన్నారు.

విమానాశ్రయంలో శ్రీ బ్రెజ్నేవ్‌కు వీడ్కోలు ఇస్తూ ఉపరాష్ట్రపతి శ్రీ రాధాకృష్ణన్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు.

"ఖాద్దిరోజులపాటయినా మీరు మామధ్య వున్నందుకు చాలసంతోషం. మా ఆహ్వానిని ఆహ్వానాన్ని అంగీకరించి మా దేశంలో పర్యటించి భారత్‌ను కొంతవరకు దర్శించారు. మీరు చూడనిప్రదేశాలు ఇంకా అనేకం వున్నాయి. మరోసారి వాటిని చూద్దుగాని. మీ పర్యటన సందర్భంగా మీ ప్రభుత్వంయొక్క ప్రజలయొక్క మా ప్రజలకుగల స్నేహమర్యాదలను గమనించి ఉంటారు.

'కొత్తసంవత్సరంలో అడుగిడుతున్నాం. మన ఆశలు భయాలూ ఏ అగ్రనాయకులలో పెట్టుకున్నామో ఆ అగ్రనాయకులు పరస్పరం అవగాహన చేసుకొని సామాన్యులైన మనం స్వేచ్ఛగా భయరహితంగా జీవించేట్లు చేయగలరని ఆశిస్తున్నాను. రానున్న సంవత్సరంలో ఇంతకన్నా మంచి పరిస్థితులు సృష్టించటానికి మీరు మీ శక్తి సంతా వినియోగిస్తారనటంలో నాకు సందేహంలేదు.

మీ ప్రజకూ, ప్రభుత్వానికి, ప్రధాని క్రుశ్చేవ్‌కూ మా శుభాకాంక్షలు అందజేయండి. నూతన సంవత్సరం మీకు శుభస్కరం కావాలని కోరుతున్నాను' అని శ్రీ రాధాకృష్ణన్ అన్నారు.

శ్రీ బ్రెజ్నేవ్ తమ సమాధానంలో ఇలా అన్నారు:

'మరి కొద్దిక్షణాల్లో అదరాభిమానాల కొలపాలమైన ఈ భారత్ నుండి బయలుదేరుతున్నాను. భారత్‌లో మా పర్యటనను గురించిన అత్యద్భుత భావాలతో వెళ్తున్నాము. సోవియట్ ప్రజలఎడల భారతప్రజలకుగల అత్యంత గౌరవానికి నిదర్శనంగా నిలచే అనేక సందర్భాలను మేము ఇక్కడ కొంత గమనించాం!

'భారతదేశపు మహోజ్వల గతచరిత్ర చిహ్నాలనూ, అత్యద్భుత భవిష్యత్ చిహ్నాలనూ మేమిక్కడ చూడగలిగాం. ఈ మహోజ్వల భవిష్యత్తును గురించి మేము సదా జ్ఞాపకం ఉంచుకుంటాం. స్వతంత్ర జాతీయ ఆర్థిక వ్యవస్థను స్థాపించి జీవనప్రమాణాలను వృద్ధిచేసుకోవటానికి భారతి ప్రజలు కృతనిశ్చయంతో ఉన్నారు ఈకృషిలో వారికి విజయం చేకూరాలని సోవియట్ ప్రజలు నేను వాంఛిస్తున్నాం. భారతిప్రజలకు సోవియట్ ప్రజల ఎడల అగ్రరాభిమానాలను భారతి మిత్రుడూ, శాంతిమోద్గుడూ అయిన శ్రీ కృశ్చేవ్‌కూ సోవియట్ ప్రజకూ అందజేస్తాను.

'ఈ దేశంసందర్శించవలసిందని ఆహ్వానించిన రాష్ట్రపతి రాజేంద్రప్రసాదుకూ తద్వారా డా॥ రాధాకృష్ణన్, ప్రధాని నెహ్రూ తదితర ఉన్నతి రాజనీతిజ్ఞులకూ భారతిప్రజకూ నా కృతజ్ఞత తెలియజేస్తున్నాను.'

'భారతిప్రజలందరికీ ఇతోధిక సౌఖ్యం సంప్రాప్తం కావాలనీ, విజయం లభించాలనీ, 1962 లో సుస్థిర శాంతిస్థాపన జరుగాలనీ ఆకాంక్షిస్తున్నాను.'

'భారత్-రష్యా మహా ప్రజలమధ్య స్నేహం చిరకాలం వర్ధిల్లాలి.'

'విశ్వశాంతి జిందాబాద్' అని శ్రీ బ్రెజ్నేవ్ అన్నారు.

శ్రీ బ్రెజ్నేవ్ విమానం అధిరోహించబోయేముందు ఉభయ దేశాల జాతీయగీతాలాపన జరుగుతుండగా వివిధదళాల సైనికవందనం స్వీకరించారు.

ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, ప్రధాని నెహ్రూ, కేంద్రమంత్రులు దౌత్య ప్రతినిధులు తదితరులు శ్రీ బ్రెజ్నేవ్‌కూ ఆయన బృందానికి విమానాశ్రయంలో వీడ్కోలు ఇచ్చారు.

విమానంనుండి సందేశం

సోవియట్ అధ్యక్షుని విమానం భారత ప్రాంతాన్ని వదలి వెళ్తుండగా శ్రీ బ్రెజ్నేవ్ విమానంనుండే రాష్ట్రపతి ఉపరాష్ట్రపతులకు ఒక సందేశాన్ని ప్రసారం చేస్తూ మీ ఉభయులకు ప్రధాని నెహ్రూకు భారత ప్రజకూ మా ఎడల చూపిన ఆదరాభిమానాలకు మరోసారి కృతజ్ఞత వెల్లడిస్తున్నాను. భారతి రిపబ్లిక్‌లోని మహత్తర ప్రజలకు ఆరోగ్య శ్రేయస్సులు కలగాలని కాంక్షిస్తున్నాను అని అన్నారు.

కూర మంచి! కుండ చేదు!!

మాస్కో, డిసెంబరు 27:

సాలినిన్నీ, స్టాలినిజాన్నీ కూడ పదమీభ్రష్టం చేసిన సందర్భంలో, రెండవ కుట్రకేసు, అని స్టాలిన్ రాసిన పెద్ద అయిదారువందల పేజీల గ్రంథాన్నీ, ఉత్తమ సాహిత్య గ్రంథాలుగా స్వీకరించాలని నిర్ణయం జరిగినట్లు "ప్రావ్దా" వార్త తెలుపుతున్నది. ఆ పుస్తకాలు యివి: 'సోవియిజం పునాది' 'మార్క్సిజం: జాతీయ సమస్యలు'.

గోవాకు ఇంతలో వెళ్లే సూచనలేదు

నెహ్రూ జబు

న్యూఢిల్లీ, డిశం 28: ఇంతలో గోవాకువెళ్ళే సంకల్పంలేదని, కొంతకాలం తర్వాత వెడితే వెళ్ళవచ్చునని, అయినా ఆ సంగతి గురించి ఇప్పుడేమీ ఆలోచించడంలేదని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ఇవాళ పత్రికా విలేఖరుల సమావేశంలో చెప్పారు.

శ్రీమతి కెనెడీ భారత పర్యటన విరమణ?

గోవాపై చర్యకు నిరసన

పామ్‌బీచ్ (ఫ్లారిడా), డిసెంబరు 29: 'గోవా దండయాత్ర, కారణంగా అమెరికా అధ్యక్షుడు కెనడీ అర్థాంగి భారతదేశానికి పెట్టుకొన్న ప్రయాణం గురించి పునరాలోచన చేస్తున్నట్టు కొలంబియా బ్రాడ్‌కాస్టింగ్ సిస్టమ్ రాత్రి ఒకవార్తను ప్రసారంచేసింది.

ఈ సమయమైన అధ్యక్షుడిపని ఉద్యోగిని అడిగితే, ఆ ప్రయాణంగురించి రెండు మూడురోజులలో భార్యాభర్తలిద్దరూ కలిసి నిర్ణయిస్తారని చెప్పారు.

శ్రీ కెనడీ భార్య భారతదేశం నుంచి పాకిస్తాన్ వెళ్లాలని కూడా సంకల్పించిన సంగతి తెలిసిందే.

శ్రీ కెనడీ తండ్రికి సుస్థిరమైన భార్యాభర్తలిద్దరూ ప్రసుతం ఇక్కడేవున్నారు. ఆయన ఆరోగ్యస్థితిబట్టి ఈ ప్రయాణం నేడే నిర్ణయం కావచ్చునని ఆ ఉద్యోగి అన్నారు. దానిమీదట ఒక విలేఖరి గోవాలో భారతదేశపు చర్యకూడా ఈ నిర్ణయం సందర్భంలో ఆలోచనకు వస్తుందా అని అడగగా, 'నేను చెప్పలేను,' అని జవాబు చెప్పారు.

వాషింగ్టన్‌లో ఉద్యోగులు మాత్రం శ్రీమతి కెనెడీ ప్రయాణ కార్యక్రమంలో ఇప్పటివరకూ మార్పు ఏమీలేదన్నారు. అయితే, ఆ ప్రయాణానికి ఖచ్చితమైన తేదీలు ఇంకా నిర్ణయం కాలేదని కూడా అన్నారు.

15 న నెహ్రూ రాక

బొంబాయి, డిసెంబరు 29: నగర కాంగ్రెసు ఎన్నికల ప్రచారానికి ప్రారంభం చేసేనిమిత్తం ప్రధాని శ్రీ నెహ్రూ జనవరి 15 న ఇక్కడకొస్తారు. ఒకరోజు వుంటారు. కొలాబాలో తాతా ఇన్‌స్టిట్యూట్ నూతన భవనాలకు ప్రారంభోత్సవం జరుపుతారు.

పాండీచేరి, డిసెంబరు 28: అతిథిగా రాజు సర్దార్ ఇందర్ అజీజ్ నవాబింగ్ వచ్చి ఆహ్వానించారని శ్రీ కెనెడీ తెలిపినట్లు ఒకప్రకటన జరిగింది. సర్దార్ ప్రస్తుతం బోస్టన్‌లో చికిత్స పొందుతున్నారు.

బీహార్‌లో కూడా చలిగాలి తగ్గి సూర్యుని దర్శనం

మరి 118 మంది మృతి; పీడితులకు కంబళీల పంపిణీ

పాట్నా, డిశంబరు 28: గత 31 రోజులుగా బీహార్ ప్రజలను ఏకధాటిగా పీడిస్తున్న శీతలవాయువు ఉధృతి నేడు తగ్గుముఖం పట్టింది. పాట్నా పరిసర ప్రాంతాలలో నేటి ఆపరాహ్ణవేళకు దట్టమయిన మంచుతెరలు విడిపోయి, సూర్యకిరణాలు ప్రసరించాయి.

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలనుంచి చేరిన సమాచారాన్నిబట్టి మరి 118 మంది చలిగాలుల మూలంగా ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. ఇంతవరకు బీహార్‌లో మొత్తం 251 మంది మృతిచెందారు. 700 పైగా పశువులు మృతిచెందినట్టు అంచనా వేయబడింది.

జనవరి మొదటివారంలో జరుగబోతున్న భారత జాతీయకాంగ్రెసు మహాసభల (పాట్నా) కార్యక్రమంలో మార్పులు చేర్పులు జరగడాన్ని గురించి ఇంతవరకు నిర్ణయం పేదీ తీసుకోలేదని కేంద్ర రైల్వేమంత్రి మహాసభఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ జగ్జీవన్‌రామ్ నేడిక్కడ తెలియజేశారు. శీతలవాయువుల ఉధృతిందృష్ట్యా కార్యక్రమంలో మార్పు రాగలదని పలువురు భావిస్తున్నారు. మహాసభ ప్రారంభమయే సమయానికి చలిగాలి తిన్నగుఖం పట్టవచ్చునని, అలాంటప్పుడు కార్యక్రమాన్ని మార్చే అవసరం వుండదని ఆయన చెప్పారు.

పూర్ణియా జిల్లాలో మొత్తం 52 మంది మృతిచెందారు. పోమవారం నాడుర్రాత్రి డ్యూటీ ముగించుకుని ఇళ్ళకువెళ్లి ఒకపోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్, మరొకపోలీసు చనిపోయారు. ఆ గ్రామంలో బట్టలుతికి ఇంటికి వెళ్ళిన చాకలివాడొకడు తన ముగ్గురు పిల్లలు శీతలవాయువుకు బలి అవడం గమనించి, ప్రాణాలు విడిచాడు.

పూహేజ్‌గంజ్‌లో నిన్న ఇద్దరు కుష్టివాళ్లు కుదుకున్నవారు పడుకున్నచోట్లే చనిపోయారు. గత మంగళవారంరాత్రి ఛప్రా గ్రామంలో ఒక అసామి సైకిలుతొక్కి ఎక్కడో పోయి క్రిందపడి మాణించాడు. పాట్నా, గయా మోంఘీర్ పట్టణాలలో మునిసిపాలిటీవారు వీధులలో భారీఎత్తున చలిమంటలు ఏర్పాటుచేశారు.

గయజిల్లాలో 59మంది మృతి

గయజిల్లాలో నేడు మరొక 7 గురు చనిపోవడంతో మొత్తం మృతులసంఖ్య 59 మంది అయింది. ఫల్గు నదిలోస్నానం చేసి, విష్ణుపద దేవాలయ ప్రాంగణంలో ప్రవేశించిన ఒక యువయాత్రికుడు చలి వల్ల ప్రాణాలు కోల్పోయాడు. కొహుదాగ్ గ్రామంలో గ్రాండ్ ట్రంకు రోడ్డుమీదపోతున్న ఒక గుర్రపుబండిలోని ఇద్దరు ప్రయాణీకులు, వడిచేవాడు మృతిచెందారు. రోడ్డుమీద అడ్డదిడ్డంగా పరుగెడుతున్న గుర్రపుబండిని గ్రామస్థులు ఆపి, ముగ్గురు వ్యక్తులు చనిపోయినట్లు గుర్తించారు.

మోంఘీర్, భాగల్‌పూర్, పాట్నా, గయపట్టణాలలో క్రిందటిసారి వరదలు వచ్చినప్పుడు సర్వమూ కోల్పోయిన అభాగ్యజీవులకు కంబళీలు దుప్పట్లు పంచిపెడుతున్నారు.

ఢిల్లీలో మరి నలుగురిమృతి

న్యూఢిల్లీ, డిశంబరు 28: ఒక పసిపాపతో సహా మరినలుగురు చనిపోవడంతో ఢిల్లీనగరంలో శీతలవాయువులవల్ల మృతిచెందినవారి సంఖ్య 14 మంది అయింది. గత పదిరోజులుగా ఇక్కడ ఎముకలు కొరికే చలిగాడ్పు విపరీతంగా వీస్తున్నది.

అసిస్టెంటు లేబర్ ఇన్‌స్పెక్టర్ తొలగింపు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, డిసెం 28: ఉద్యోగంలోంచి తాత్కాలికంగా తొలగింపబడిన అనంతపురం జిల్లా అసిస్టెంటు లేబర్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎన్. రామారావు లేబర్ శాఖ కమీషనర్ ఉత్తరువుల ప్రకారం పూర్తిగా బర్తరఫ్ చేశారు.

విజయవాడ, బందరు ప్రాంతాలలో చలిగాలి

పగటిపూట కూడా చలిబాధ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, డిసెంబరు 29: కొన్ని రోజులుగా విజయవాడలో విపరీతంగా చలిగాలి వీస్తున్నది. నిన్న చలిగాలి మరీ విపరీతమైంది. రోజంతా చలిగాలి కొడుతూనేవుంది. ఉదయం అది మరీ హెచ్చుగావుంది.

బందరులో చలిగాలి

బందరు, డిసెంబరు 28: పకుం రోజులుగా ఈ ప్రాంతంలో చలి ఎక్కువగా వుంటున్నది. రాత్రిళ్లు ఈ చలిగాలి విపరీతంగా పెరుగుతున్నది. పగటివేళల్లో ఏ కొద్దిగంటలో మినహా మిగిలిన కాలంకూడా చలిగాలి వీస్తున్నది.

ఈ ప్రాంతంలో మరీ చిత్రవ్యాధి రోజు రోజుకు పెరిగి అనేకమందికి సోకుతున్నది. దీనివల్ల అనేకమంది వాళ్ళుకూడా గురి అయ్యారని తెలుస్తున్నది. ఆరోగ్యశాఖ సిబ్బంది వ్యాధినిరోధానికి టీకాలు వేయించుతున్నారు.

జగత్యాలలో వర్తక ప్రముఖుని హత్య

హైదరాబాదు, డిసెంబరు 28: శ్రీ కోటగిరి సాంబయ్య (82) అనే వైశ్యుడుగానికి చెందిన వర్తకుని 23 వ నేటిరాత్రి జగత్యాలలో ఎవరో దుండగులు హత్యచేశారు. మృతుని భార్య పోచక్కకుకూడా తీవ్రముగా గాయాలు తగిలాయి.

అంతా నిద్రపోతూ వుండగా దుండగులు ఇంట్లో ప్రవేశించి నిద్రపోతున్న సాంబయ్యను హత్యచేసినట్లు తెలుస్తున్నది. పోచక్కవద్ద వున్న 20 తులాల బంగారం గొలుసును దొంగిలించారు.

ఈదారుణ సంఘటన ఘటితముగా జగత్యాలపౌరులు చాలా అలజడిగా, ఆందోళనగా వున్నారు.

రష్యన్ ప్రజలపట్ల భారత ప్రేమాదరాలు

బ్రెజ్నేవ్ ఆనందం; భారతీయుల అభివృద్ధి కృషి ఫలించాలంటూ వీడ్కోలు సందేశం

న్యూఢిల్లీ, డిసెంబరు 29:

'పట్టణాలలోకానీ, పల్లెలలోకానీ నేను ఎక్కడ భారత ప్రజను కలుసుకుంటే అక్కడ సోవియట్ ప్రజల ఎడ భారత ప్రజానీకానికి గల స్నేహ గౌరవాదరాలు మూర్తీభవించాయి' అని సోవియట్ రష్యా అధ్యక్షుడు శ్రీ బ్రెజ్నేవ్ భారత దేశంలో రెండు వారాల పర్యటన ముగించుకొని నేడు మాస్కోకు బయలుదేరిపోయే ముందు పాలంవిమానాశ్రయంలో అన్నారు.

విమానాశ్రయంలో శ్రీ బ్రెజ్నేవ్‌కు వీడ్కోలు ఇస్తూ ఉపరాష్ట్రపతి శ్రీ రాధాకృష్ణన్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు.

"ఖాద్దిరోజులపాటయినా మీరు మామధ్య వున్నందుకు చాలసంతోషం. మా ఆహ్వానిని ఆహ్వానాన్ని అంగీకరించి మా దేశంలో పర్యటించి భారత్‌ను కొంతమేరకు దర్శించారు. మీరు చూడనిప్రదేశాలు ఇంకా అనేకం వున్నాయి. మరోసారి వాటిని చూద్దుగాని. మీ పర్యటన సందర్భంగా మీ ప్రభుత్వంయొక్క ప్రజలయొక్క మా ప్రజలకుగల స్నేహమర్యాదలను గమనించి ఉంటారు.

'కొత్తసంవత్సరంలో అడుగిడుతున్నాం. మన ఆశలు భయాలూ ఏ అగ్రనాయకులలో పెట్టుకున్నామో ఆ అగ్రనాయకులు పరస్పరం అవగాహన చేసుకొని సామాన్యులైన మనం స్వేచ్ఛగా భయరహితంగా జీవించేట్లు చేయగలరని ఆశిస్తున్నాను. రానున్న సంవత్సరంలో ఇంతకన్నా మంచి పరిస్థితులు సృష్టించటానికి మీరు మీ శక్తి సంతా వినియోగిస్తారనటంలో నాకు సందేహంలేదు.

మీ ప్రజకూ, ప్రభుత్వానికి, ప్రధాని క్రుశ్చేవ్‌కూ మా శుభాకాంక్షలు అందజేయండి. నూతన సంవత్సరం మీకు శుభస్కరం కావాలని కోరుతున్నాను' అని శ్రీ రాధాకృష్ణన్ అన్నారు.

శ్రీ బ్రెజ్నేవ్ తమ సమాధానంలో ఇలా అన్నారు:

'మరి కొద్దిక్షణాల్లో అదరాభిమానాల కొలపాలమైన ఈ భారత్ నుండి బయలుదేరుతున్నాను. భారత్‌లో మా పర్యటనను గురించిన అత్యద్భుత భావాలతో వెళ్తున్నాము. సోవియట్ ప్రజలఎడల భారతప్రజలకుగల అత్యంత గౌరవానికి నిదర్శనంగా నిలచే అనేక సందర్భాలను మేము ఇక్కడ కొంత గమనించాం!

'భారతదేశపు మహోజ్వల గతచరిత్ర చిహ్నాలనూ, అత్యద్భుత భవిష్యత్ చిహ్నాలనూ మేమిక్కడ చూడగలిగాం. ఈ మహోజ్వల భవిష్యత్తును గురించి మేము సదా జ్ఞాపకం ఉంచుకుంటాం. స్వతంత్ర జాతీయ ఆర్థిక వ్యవస్థను స్థాపించి జీవనప్రమాణాలను వృద్ధిచేసుకోవటానికి భారతి ప్రజలు కృతనిశ్చయంతో ఉన్నారు ఈకృషిలో వారికి విజయం చేకూరాలని సోవియట్ ప్రజలు నేను వాంఛిస్తున్నాం. భారతిప్రజలకు సోవియట్ ప్రజల ఎడల అగ్రరాభిమానాలను భారతి మిత్రుడూ, శాంతిమోద్గుడూ అయిన శ్రీ కృశ్చేవ్‌కూ సోవియట్ ప్రజకూ అందజేస్తాను.

'ఈ దేశంసందర్శించవలసిందని ఆహ్వానించిన రాష్ట్రపతి రాజేంద్రప్రసాదుకూ తద్వారా డా॥ రాధాకృష్ణన్, ప్రధాని నెహ్రూ తదితర ఉన్నతి రాజనీతిజ్ఞులకూ భారతిప్రజకూ నా కృతజ్ఞత తెలియజేస్తున్నాను.'

'భారతిప్రజలందరికీ ఇతోధిక సౌఖ్యం సంప్రాప్తం కావాలనీ, విజయం లభించాలనీ, 1962 లో సుస్థిర శాంతిస్థాపన జరుగాలనీ ఆకాంక్షిస్తున్నాను.'

'భారత్-రష్యా మహా ప్రజలమధ్య స్నేహం చిరకాలం వర్ధిల్లాలి.'

'విశ్వశాంతి జిందాబాద్' అని శ్రీ బ్రెజ్నేవ్ అన్నారు.

శ్రీ బ్రెజ్నేవ్ విమానం అధిరోహించబోయేముందు ఉభయ దేశాల జాతీయగీతాలాపన జరుగుతుండగా వివిధదళాల సైనికవందనం స్వీకరించారు.

ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, ప్రధాని నెహ్రూ, కేంద్రమంత్రులు దౌత్య ప్రతినిధులు తదితరులు శ్రీ బ్రెజ్నేవ్‌కూ ఆయన బృందానికి విమానాశ్రయంలో వీడ్కోలు ఇచ్చారు.

విమానంనుండి సందేశం

సోవియట్ అధ్యక్షుని విమానం భారత ప్రాంతాన్ని వదలి వెళ్తుండగా శ్రీ బ్రెజ్నేవ్ విమానంనుండే రాష్ట్రపతి ఉపరాష్ట్రపతులకు ఒక సందేశాన్ని ప్రసారం చేస్తూ మీ ఉభయులకు ప్రధాని నెహ్రూకు భారత ప్రజకూ మా ఎడల చూపిన ఆదరాభిమానాలకు మరోసారి కృతజ్ఞత వెల్లడిస్తున్నాను. భారతి రిపబ్లిక్‌లోని మహత్తర ప్రజలకు ఆరోగ్య శ్రేయస్సులు కలగాలని కాంక్షిస్తున్నాను అని అన్నారు.

...డుట లేదు

...డు తీడిగుంట రామకృష్ణ ...1-61 సాయంత్రమునుండి ...లేదు. రైలుఎక్కినట్లు తెలి...యస్సు 30 సం॥ లు. చామన ...రెండు కాళ్ళు బోద. మూగ్గు ...డుండును. పడిచేయి విరిగికొంటం ...గ అరుక్కున్నది. తనపేరు, వా... అడిగిన చెప్పును. తిరిగివచ్చుట ...లియదు. కనుక ఆపిల్లవానిని చూచిన వారు జాగ్రత్తచేసి వారకు తెలుప ప్రార్థన. కుర్రవానిని అప్పజెప్పువారికి తగుబహు మతివ్వబడును. జీడిగుంట కృష్ణమూర్తి, హైవేస్ సూపరీ టెండెంటు, కొవ్వూరు (పశ్చిమగోదావరి జిల్లా.)

కాలెండరు ఉచితము

ఏజంట్లు కావలెను. క్రొత్త సంవత్సరపు చేతి గడియారపు క్యాటలాగుకు వ్రాసి ఉచితముగా క్యాలండరొకటి పొందండి. Vijaya Rajan Watch Co, P. B. No. 3068, Bombay-3

ఆగ్నేయ రైల్వే

ఎంప్లాయిమెంటు నోటీసు

నెం. S & T/Rect/2-61

ఆగ్నేయ రైల్వేలో యీ క్రింద కేటగిరీకి దరఖాస్తు చేయదల్చుకున్న అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. దరఖాస్తులను నిర్ణయింపబడిన ఫారములపై ముఖ్యమైన స్టేషనులలో రు. 1/- చెల్లించి పొందవచ్చును. (పెడ్యూలు కులము/తెగలవారికి 25న.పై.) వయస్సు, అర్హతలు, అనుభవము, జాతి మరియు ఆటలకు చెందిన సర్టిఫికేట్లు ఎటెస్టు చేయించిన కాపీలు అభ్యర్థులు నివసించుచున్న స్థలమునకు చెందిన డిస్ట్రిక్ట్ సిగ్నల్ అండ్ టెలి.కమ్యూనికేషన్ ఇంజనీరునకు రిజిష్టరు కవరులో పైన పేర్కొనబడిన ఉద్యోగమునకని వ్రాసి, పం.....” (కేటగిరి నెంబరు, పోస్టు, డిస్ట్రిక్టు టెలియా పరచవలెను) ఆ డిస్ట్రిక్టు టెలి-కమ్యూ.ఇంజనీరునకు 16-1-62 న గానిఅందుకు ముందుగా గాని అందునట్లు పంపవలెను. గరిష్ఠ వయోపరిమితి (ఎ) షెడ్యూలు కులములకు తెగలకు 5 సంలు (బి) రైల్వేలో పనిచేస్తున్న IV క్లాసు పనివారికి (క్యాషులేట్ లేబరు మినహాయించి) ఆ నిర్ణీత కనీస విద్యార్హతలు గల వారికి వారు రైల్వేలో పనిచేసిన కాలం అయితే యిది 10 సంలు ఎక్కువ కాకుండాను మరియు అభ్యర్థికి 30సంలు దాటకుండాను వెంచబడును.

(సి) రిజర్వ్‌డ్ సులభ్యత నవలైన కొందరికులకు & యుద్ధంలో సర్వీసు చేసినవారికి 30 సంలు వరకు వయస్సు సడలింపబడును. 1-4-61 కు ఈకేటగిరికి పై వయోపరిమితికి వుండవలెను. పై వివరించిన (బి) కు చెందినవారు మరియు ప్రభుత్వోద్యోగులు వారి అధికారుల ద్వారా తమ దరఖాస్తులు 31-1-62 తేదీగాని అందుకుముందుగాని చేరునట్లు పంపవలెను. అన్ని విషయాలు పూర్తి చేసి పంపినదరఖాస్తులు స్వీకరింపకపోవచ్చు వివిధమైన ప్రచారమైనను అభ్యర్థి అర్హతలను తిరస్కరించుటకు దోహదమగును. ఎన్నికైన అభ్యర్థులు రైల్వేలో ఆకేటగిరిలో వివరించిన నిర్ణీతకాలము వరకు అప్రెంటీసుగా పనిచేయుటకు అంగీకరించి రైల్వేవారిచేత నిర్ణయింపబడిన ఎగ్రిమెంటు వ్రాసియివ్వవలెను. ఆ అగ్రిమెంటు అభ్యర్థి తల్లిదండ్రులు లేక గార్డియన్‌చే అటెస్టుచేయబడి రు25/- డిపాజిట్టుగా రైల్వేకు కట్టవలెను. అప్రెంటీసు తమ ట్రైనింగు పూర్తి చేయని పక్షమున లేక పై అగ్రిమెంటులోని షరతులను పూర్తి చేయని పక్షమున అభ్యర్థులు పెక్యూరిటీని పోగొట్టుకొందురు. విజయవంతంగా ట్రెయినింగు పూర్తి చేసిన తర్వాత ఉద్యోగములకు గ్యారంటీ యివ్వబడదు.

ఎంప్లాయిమెంటు నోటీసు నెం. S& T/Rect/1-61 కేటగిరి 7నకు దరఖాస్తు చేసిన అభ్యర్థులు యీ మార్పిన వయస్సు సంతృప్తి పరచినచో, మరల యిప్పుడు దరఖాస్తు చేయ నవసరము లేదు.

కేటగిరి నెం. 7-(పేడు అప్రెంటిస్-టెలి. కం: - మెకానిక్స్)

ఖాళీలు: 9(రెండుఖాళీలు షెడ్యూలు కులములకు, ఒకటి షెడ్యూలు తెగలకు రిజర్వుచేయబడి వున్నవి.) డిస్ట్రిక్టు సిగ్నల్ & టెలి. కం. ఇంజనీరు-ఖరగ్‌పూర్ వారిఆఫీసు. ఖాళీలు 8 (రెండు షెడ్యూలు కులములకు, ఒకటి షెడ్యూలు తెగలకు రిజర్వు చేయబడినవి)డిస్ట్రిక్టు సిగ్నల్ & టెలి. కమ్యూ. ఇంజనీరు-చక్రధర్‌పూరు వారిఆఫీసు. ఖాళీలు: 8 (రెండు షెడ్యూలు కులములకు, ఒకటి షెడ్యూలు తెగకు రిజర్వు చేయబడినవి) డిస్ట్రిక్టు సిగ్నల్ & టెలి. కం. ఇంజనీరు - బిలాస్‌పూర్ వారిఆఫీసు.

ట్రెనింగు: 35 రూ॥ స్టయిఫండు మీద ఒక సంవత్సరము అయినపిమ్మట ఈ తీర్గులైనవారు-60-130 (P. S) లేదా సమానమైన (A. S) స్కేలులలో ఉద్యోగములో నియమింపబడుదురు.

కేటగిరి నెం. 7-నకు విద్యార్హతలు: మిడిల్ స్కూలు స్టాండర్డువరకు చదివి వుండవలెను, మెట్రికు లేదను వరకు క్వాలిఫికేషన్ అర్హత అదనార్హతగా పరిగణింపబడును.

కేటగిరి 7 నకు వయోపరిమితి 17 నుండి 21 సంలు.

చీఫ్ సిగ్నల్ & టెలి, కమ్యూనికేషన్సు ఇంజనీరు,

గార్డెన్‌రీచ్, కలకత్తా-43.

విజయవాడలో అరెస్టులు

జొన్నలగడ్డ రామలింగయ్య మరి 26 మంది ఇతరులు

విజయవాడ డిశంబరు 29: గవర్నరు శ్రీ భీమసేన్ సచార్, ఆయన పరివారం మకాం వేసివున్న ప్రభుత్వ అతిథి భవనం వద్ద గతరాత్రి 11 గంటలకు చేరిన క్రియుతులు జొన్నలగడ్డ రామలింగయ్య మరి 26 మందిని న్యూసెన్సు చట్టం కింద పోలీసులు అరెస్టుచేసి కోర్టులో హాజరు పెటారు.

శ్రీ రామలింగయ్య పరోపదేశవాది శ్రీసోపరాజు రామచంద్రరావు(గో.రా) అల్లుడు గవర్నరు మొన్నటి ఉదయం నుంచి ఇక్కడ వుంటున్నారు.

నాణ్యమైన

హనీమూన్

స్నోకు ...

శ్రీ సాయినాథ్ ఏజన్సీస్,

పోస్టు బాక్సు నెం. 2315

మద్రాసు-3

- L. R. SWAMI

కూచిపూడి పంచాయితీసమితి

తెనాలి తాలూకా, కూచిపూడి పంచాయితీసమితి దేరియాలో పదవ సమితిచే నిర్వహింపబడు పనులు చేయుటకుగాను కంట్రాక్టర్లుగా సమర్థులగా గుర్తింపుగల “కూచిపూడి పంచాయితీ సమితి జనరల్ ఫండ్సు”కు రు 25/-లు తెనాలి సబ్ రిజిస్ట్రారీలో చెల్లించి, చలానాతో పాటు ఈ క్రింది పంతకం దారులు దరఖాస్తులు 15-1-62 లోగా పంపుకోవలసినది. పదరుపొమ్ము యోగ్యత పరిస్థితులలోను వాపసు వ్యవస్థబడును.

(సం) టి లక్ష్మయ్య,

బ్లాక్ డెవలప్ మెంటు ఆఫీసరు, కూచిపూడి.

డి. బి. కే. రైల్వ ప్రాజెక్టులు

టెండరు నోటీసు

నెం. కేబి/16/61/26-12-1961

కొత్తవలస-బైలదిల్ల క్రొత్తరైల్వేలైను నిర్మాణమునకు, కొత్తవలస యార్డువద్ద మట్టిపని మరియు యితర నిర్మాణముల పనులకై అనుభవముగల కంట్రాక్టర్ల వద్దనుండి నిర్ణీతఫారములమీద సీలు చేయబడిన టెండర్లు క్రింది పంతకముదారుని ఆఫీసులో 8-2-62 ఉ॥ 10-30 గంటలవరకు కోరబడుచున్నవి. టెండర్లు ఆరోజే ఉ॥ 11 గంలకు క్రింది పంతికం దారునిచేతి తెరువబడును. టెండరుకు చెల్లించవలసిన ఎర్నెస్టు సొమ్ము రు. 2,750/-

కంట్రాక్టుపరతులతోనున్న టెండరు ఫారములకు రు 5/-(ఐదురూపాయలు) ఈసొమ్ము తిరిగియివ్వబడదు చీఫ్ క్యాషియర్, డి.బి.కే.రైల్వేప్రాజెక్టు,వాల్తేరుఆర్.ఎస్.వారికి స్వయముగాగాని లేక మనియార్డరుద్వారాగాని చెల్లించినపరు రశీదును దొరువ పంతిక పుదారునికి చూపి, వారిఆఫీసులో, రోజు పనిచేయు దినములలో సైనను తేదీ 7-2-62 వరకు పొందవచ్చును. చీఫ్ ఇంజనీరు,

డి. బి. కే. రైల్వేప్రాజెక్టు,

దొండపర్తి, వాల్తేరు, ఆర్. ఎస్.

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు నం: 58/CN/61/26-12-61

ఇంజనీర్-ఇన్-చీఫ్, దక్షిణ రైల్వే, ఎగ్మూరు, మద్రాసు-8, వారు ఈక్రింద వివరించిన పనులకు వేరు వేరుగా సీలు వేసిన టెండర్లను 1962 జనవరి 31 వ తేదీ బుధవారం మ॥ 1 గం. వరకు దాఖలు చేయ గోరుచున్నారు.

పని పేరు	పనియొక్క సుమారు కొలవిలువ	ఎర్నెస్టు సొమ్ము	టెండరు ఫారం ఖరీదు	పని పూర్తి చేయవలసిన కాలము
	రు.	రు.	రు.	
I. చేజేర్ల నుండి చుండూరు వరకు వేయదలచిన కార్డ్ లైన్‌కు రాళ్లు మరియు గులకరాళ్ళు, కంకర మరియు పరపరాళ్ళు సప్లయి చేయుట.	99,600	2490	10	3 నెలలు
II. పెరంబూరు కాలేజివర్క్సు అభివృద్ధి పనులు :—	1,02,500	2563	10	4 నెలలు
1. క్యాలేజి మరామత్తు పాపు ఫార్ మెన్‌యొక్క ఆఫీసు				
2. రీక్లేమేషన్ షెడ్డు				
3. గ్యాలేజి లిఫ్టర్ సర్వీస్ జటుపుట మొదలుసవాటి కొఱకు షెడ్డు				
III. మద్రాసు ఎగ్మూరు-ఇంజినీర్ ఇన్-చీఫ్ వారి ఆఫీసుకై అదనపు వసతికై కట్టదలచిన అంతస్థుల భవనము	67,400	1685	10	6 నెలలు

పైన తెలిపిన విధముగా ధరావస్తు సొమ్మును ముందుగా నే చీఫ్ కాషియర్, దక్షిణ రైల్వే, పార్కు టౌన్. మద్రాసు-3, వారికి 1962 జనవరి 27 వ తేదీ శనివారం మ॥ 12 గంలలోగా చెల్లించి, పొందిన రశీదును టెండరుకు తప్పక జతపర్చి పంపవలెను.

టెండర్లు 1962 జనవరి 31వ తేదీ బుధవారం మ॥ 3గంలకు తెరువబడును.

టెండరుతోపాటు ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటును తప్పక జతపరిచి పంపవలెను. ఇదివరకే పంపియున్నచో, ఏ పనికై పంపబడినదియు రెఫరెన్సు నెంబరుతోటి స్పష్టముగా తెలుపవలెను.

ఇతర వివరములు, టెండరు ఫారములు (ఇతరులకు మార్చనివి) కావలసిన వారు టెండరు ఫారం పెట్టుబడికి రు. 10/- (ఈ సొమ్ము తిరిగి ఇవ్వబడదు) వంతున చీఫ్ క్యాషియర్, దక్షిణరైల్వే, పార్కు టౌన్,మద్రాసు-3,వారికి గాని లేదా దక్షిణరైల్వేమీద మరే స్టేషను మాస్టరుకు గాని 1962 జనవరి 27 వ తేదీ శనివారం మ॥ 12 గంలలోగా చెల్లించి, పొందిన రశీదును హాజరుపరచి, ఇంజనీర్-ఇన్-చీఫ్, దక్షిణరైల్వే, ఎగ్మూరు, మద్రాసు-8, వారినుండి సదరు ఫారములను పొందవచ్చును.



తాడేపల్లిగూడెంలో ఎడ్వాన్సు స్కౌటుమాస్టర్ల శిక్షణశిబిరం ఏలూరు, తణుకు, బందరు రాజమండ్రి ప్రాంతాల హైకండరీస్కూలు ఉపాధ్యాయ బృందం. కూర్చున్నవారిలో మధ్యను క్యాంపు ఆఫీసరు టి. ఎస్. ఎన్. శిర్డి, యు. యస్. బావాజీ (ఏలూరు) యార్లగడ్డ గోపాలస్వామి (తాడేపల్లిగూడెం).

క్రీడారంగం

బాడ్మింటన్ పోటీల సమాప్తి:

రైల్వేస్‌కు సీనియర్‌ల, ఆంధ్రకు బాలుర టైటిల్సు

అపూర్వోత్సాహంతో సాగిన మద్రాసు-రైల్వే మ్యాచిలో ముగింపు కలిగిన దిగ్భ్రాంతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) మద్రాసు, డిసెంబర్ 29:

1961 వ సంవత్సరపు రీడా చరిత్రలో అత్యాశ్చర్యకర సంఘటనలలో ఒకటి నేటి ఉదయం మద్రాసులో సంభవించింది.

ఏడవ జాతీయ బాల్ బాడ్మింటన్ సీనియర్‌ల పోటీలలో ఓటమి ఎరుగని రైల్వేస్, మద్రాసు నేడు చివరిమ్యాచీ ఆడుతూ ఈ వినూత్న విస్మయం కలిగించినవి. మద్రాసుతో మొదటి గేమును సులభంగా పోగొట్టుకొని, రెండవ గేములో మద్రాసు 28 పాయింట్లతో విజయం వరించుష్టితో పెట్టుకొనివుండగా మణి (మద్రాసు రైల్ (ఫంట్) తప్పిదంవల్ల దానిని భేదించి ఆ గేమును గెలుచుకొని, మూడవ గేములో 14-23 పాయింట్లతో వెనుకపడిఉండి ఓటమి భాయమని నిస్సయంగా చెప్పుకొన్న రైల్వేస్ మదరు ఆ గేమును ఓవర్ చివరి హ్యాండ్‌తో(కరీంది) 29-26 పాయింట్లతో గెలుచుకొని “క్రికెట్‌లో ఎంతటి అద్భుతమైనా జరుగవచ్చు” ననేసూక్తిని బాల్ బాడ్మింటన్‌కు కూడా వర్తింప జేసింది.

బాగా ఆడని రైల్వేస్ ఆ విధంగా సీనియర్‌ల ఛాంపియన్‌షిప్ తొలిసారి సాధిస్తే కేరళపై బాగాఆడిన ఆంధ్ర బాలుర ఛాంపియన్‌షిప్‌ను (29-21, 29-5) నిలుపుకొన్నది.

ఆంధ్రజట్టులో అహమ్మద్ ఖాన్, రామమోహనరావు ప్రతిభావంతంగా ఆడినారు.

నేటి ఉదయంతో పోటీలు సమాప్తమైనవి.

రైల్వేస్, మద్రాసు ప్రథమ, ద్వితీయ స్థానాలు వహించగా మూడేసి ఓటములకు గురైన ఆంధ్ర, హైదరాబాద్, మైసూర్ మూడవ స్థానాన్ని వహించినవి. మైసూర్ జట్టు రైల్వేస్ మద్రాసు, ఆంధ్రాలతోను, హైదరాబాద్ జట్టు రైల్వేస్, మద్రాసు, మైసూర్‌లతోను, ఆంధ్రజట్టు హైదరాబాద్, రైల్వేస్, మద్రాసులతోను ఓడిపోయినవి.

నేటి ఉదయం ఆంధ్ర బొంబాయిని 29-19, 26-29 పాయింట్లతోను, హైదరాబాదు, కేరళను 29-15,29-26 పాయింట్లతోను ఓడించినవి. మహారాష్ట్ర, రాజస్థాన్‌పై 29-6, 29-7 పాయింట్లతో గెలుపొందగా మైసూరు పుదుచ్చేరిపై 29-17, 29-24 పాయింట్లతో విజయమొందింది. మద్రాసు బాలురు కేరళ బాలురపై 29-13, 29-19 పాయింట్లతో గెలుపొందారు.

బీహార్‌కు ఐదువిజయాలు

పంతవత్సరం సంవత్సరానికి ప్రావీణ్య అభివృద్ధి పరచుకొంటున్న, ప్రవాసాంధ్రులకల బీహార్ జట్టు ఈ సంవత్సరపుపోటీలలో ఐదువిజయాలు సాధించింది. పుదుచ్చేరి ఢిల్లీ మహారాష్ట్ర, రాజస్థాన్ పశ్చిమబెంగాల్ తలపై అది గెలుపొంది. ఈజట్లకు నాన్ ప్లేయింగ్ కెప్టెన్ “రాకెట్” తుని నారాయణ; ఫీల్డు కెప్టెన్ శ్రీ జంకటేశ్వరరావు.

రైల్వేస్-మద్రాసు మ్యాచి వివరం

(క్రీడా) ప్రపంచపు ఎనిమిదవ వింతగా మద్రాసుపై రైల్వేవిజయాన్ని అభివర్ణించవచ్చు దాదాపు గంటన్నర సేపు జరిగిన ఈకడపటిపోటీలో రైల్వేస్ మద్రాసుపై 19-29,29-28 29-26 పాయింట్లతో గెలుపొందింది.

రైల్వేస్ ప్రతిభావాతావరణంలో వుండగా మొదటి గేము (ప్రారంభమైంది. మద్రాసు జట్టునాయకుడు, సెంటర్ అయినజోసఫ్‌చారిత్రక వీరులఖడ్గపు వేటులలా బ్యాటు మాపి పాయింట్లు సంపాదించడంతో మద్రాసుకు విజయపథ నిర్మాణం ఆరంభమైంది. రైట్ బ్యాక్ సుబ్బయ్య అప్రతిహత భేదనలతో మద్రాసు 24-16 కు, 29-19 కు పోయి మొదటి మెలురాయి దాటింది.

రెండవగేములో రైల్వేస్ సానుకూలమైన కోర్టులో వున్నప్పటికీ ఒకప్పుడు 21-9 పాయింట్లతో ఆధిపత్యం వహించి వున్నప్పటికీ మద్రాసు నిరుత్సాహపడక, నిత్య వయోత్సాహంతో గడియారపు చక్రాలల్లా కలసి ఆడి 22-23ఘట్టానికి వచ్చింది, అంతటితోటి, అంతకు ముందుకూడా రైల్వేల నాయకుడు కరీం పాయింటు పాయింటుకూ,పోర్క్ స్ట్రోక్ కూడ ఆట గాళ్ళను వేధించి, చీదరించి, ఈడడించి, నిరుత్సాహపరిచి తనుకూడాయధాశక్తి గ్యాపులుయివ్వడం వగైరా తప్పిదాలు చేసి మద్రాసుకు విజయచిహ్నం (సిగ్నల్) చూపడంలో మిక్కిలి తోడడ్డారు. ఇట్టి చీదరింపులతో గోవిందన్ అంతటి ఆటగాడే తబ్బిబ్బయ్యారు. కరీంతో పాటు ఒక్కరూ సరిగా ఆడలేరు. మరి పాయింట్లు ఎలా వచ్చినవంటే మద్రాసు ఆటగాళ్ళు, పొందికబలమైన ప్రేక్షకుల మద్దతుతో మైమరచి తప్పిదాలు చేసినందుకుగా నే రైల్వేస్‌కు పాయింటులు వచ్చినవి. తుదకు మద్రాసు 28-28 పాయింట్లతో వుండి చివరిహ్యాండ్ సర్వీ చేస్తుండగా “ఇక అయిపోయింది. మద్రాసు రెండవ మెలురాయి చేరి పోయింది” అని ప్రేక్షకులు లేస్తూ వుండగా మద్రాస్ రైట్ (ఫంట్ మణి వలలోకి బంతికొట్టి మద్రాసుకు స్వయం ప్రేకు చేశాడు. సైడ్ ఓవర్ కోర్టాగనే రైల్వేస్ 29-28 పాయింట్లతో రెండవ గేము గెలుచుకొని మద్రాసుతో సమవుజ్జీ అయింది. శ్రీ మణి అంతేసముంగు ఎంతో బాగా ఆడి విషమసమయంలో చెడగొట్టారు.

మొదటి రెండు గేములూ చెడగొట్టిన కరీం మూడవ గేములో విశ్వరూపం దాల్చాడు. అయినా తోటివారిపై చిదరింపులు తగ్గలేదు. తిత్త్వలితంగా వారు తమ అసలు ఆటను చూడలేకపోయారు. మద్రాసు 23-14 పాయింట్లతో ఆధిపత్యం వహించింది. మూడవ గేము మెలురాయిని మద్రాసుముందు చేరడం తథ్యం, మమ్మల్నటికీ తథ్యమని ప్రేక్షకులలోను, ఆటగాళ్ళలోను నూటికి నూరుమంది భావించారు. దరిమిలా మద్రాసు 26-21 పాయింట్లతో ఆధిపత్యం వహించివుండగా సైడ్ ఓవర్ అయింది. రైల్వేస్‌కు సర్వీస్ వచ్చి 25-26 కు వచ్చేసరికి వాలుగు హ్యాండ్ లు పోయినవి. చివరి హ్యాండ్ కరీంది. అది మద్రాసుపాలిటి “డై మెకిల్స్ ఖడ్గ”మైంది. ప్రేక్షకులు, ఆటగాళ్ళు నూటికి నూరుమందీ దిగ్భ్రాంతి చెందుతుండగ కరీం వరుసగ వాలుగుపాయింట్లు సంపాదించి 29-26 తో గెలచి విజయగమ్యపు మెట్టుయిరాయి నిస్వార్థహస్తంతో తాకేశారు.

పోటీ ఆరంభంలో తమ చెడిగొట్టినా, తోటివారిని చెడగొట్టినా విషమ సమయంలో వీరు నిలబెట్టలేని తొలిసారి రైల్వేస్‌కు టైటిల్ సాధించిన కరీం అభినందనీయుడు.

రెండు జట్ల ఆటగాళ్ళ వివరాలు:

రైల్వేస్: చిట్టి, బిళ్ళి, కరీం, జక్నాథన్, గోవిందన్.

మద్రాసు: పరీఫ్, మణి, జోసఫ్, సుబ్బయ్య, గోపాల్.

నిన్న సాయంకాలం హైదరాబాద్ జట్టు మహారాష్ట్ర బొంబాయిలను, ఆంధ్ర ఢిల్లీని, రైల్వేస్ కేరళను (29-17, 28-29, 29-23పాయింట్లతో) ఓడించినవి.

నిన్న సాయంకాలం జరిగిన బాలుర పోటీలో ఆంధ్ర జట్టు కేరళజట్టును 2-0 స్కోరుతో 29 20, 29 5 పాయింట్ల తేడాతో ఓడించడంతో ఈ ఏడు జాతీయబాల్ బాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ తిరిగి ఆంధ్ర బాలురకే దక్కింది. ఇంతవరకు జరిగిన పోటీలలో ఓటమి అనేది ఎరుగకుండా, అన్ని ఇతర జట్లను అతిసులువాయంగా ఓడిస్తూ అందరికన్నా అత్యధిక పాయింట్లతో ఆంధ్రబాలురు ముందంజవేశారు.

నిన్న జరిగిన పోటీలో మొదటి గేము ప్రారంభదశలో మనబాలురు కొట్టిన ప్రతిబంతీ అవుటుకావడమో, నెట్టుకు తగలడమో జరిగి కేరళీయులు 10 పాయింట్ల ఆధిక్యతతో నిలిచివున్నారు. దరిమిలా ఆంధ్ర కేరళీయులను 20 పాయింట్ల వరకు రానిచ్చారు. తర్వాత మనవారు పుంజుకొని వారినక్కడే నిలబెట్టి గేముకొట్టారు 29-20. రెండవ గేములో ఆంధ్ర ఆటగాళ్లు అశ్రద్ధ ప్రయాసపడకుండా సులభంగా గేము గెలిచారు, ఈ గేములో రెండుసార్లుమాత్రమే సర్వీసు మారింది 29-5.

ఆంధ్ర బాలురజట్టులో ప్రతివారు గట్టివారే. ముఖ్యంగా అహమ్మదుల్లా ఖాన్ (నూజివీడు) తిరుగులేని బంతులుకొట్టారు. చేతిలోపడిన ప్రతి బంతిని ఊరికే పోనివ్వకుండా అవతలి వారిని తికమకపెట్టేటట్లు కొట్టారు. మున్ముందు ఆటను పెంపొందించుకుంటే అతడు స్టీయర్ల పోటీకి బాగాపనికిరావన్న, తిరువాతీ (గుంటూరు) ఆడిన సి హెచ్. బుద్ధరాజు (పాలకొల్లు) రామమోహనరావు (నిడదవోలు), రాంబాబు (బందరు) చక్కని ఉపజ్ఞను ప్రదర్శించారు.

ఆంధ్ర బాలురజట్టులో పాల్గొన్న వారిపేర్లు వారిస్థానాలు- అహమ్మద్గుల్లా ఖాన్ (కెప్టెన్), (రైట్ బాక్ -నూజివీడు), ఆర్. వి. రామమోహనరావు (రైట్ (ఫంట్ -నిడదవోలు), సి హెచ్. బుద్ధరాజు (లెఫ్ట్ (ఫంట్ (పాలకొల్లు) రాంబాబు (బందరు), వాడ్రేవు వీరసింహరావు (సెంటర్ -అమలాపురం) మునియ్య (బ్యాక్ - నెల్లూరు) పి. వి. ఎల్. ప్రసాద్ (లెఫ్ట్-బాక్ బందరు).

ప్రాంతీయమైన అభివృద్ధికి ప్రజలే శ్రద్ధ చూపాలి

బందరు సభలో గవర్నరు సచార్ విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

బందరు, డిశంబరు 29: బందరు మురుగునీటిపారదల పథకాన్ని తృతీయ ప్రణాళికలో చేర్చక పోవడానికి కారణం తగినధనం లేకపోవడమేనని, ఉన్న ధనాన్ని ప్రజాపంగ్లలు సద్వినియోగం చేసి పనిచేయాలనీ నిన్న పాయంకాలం యిక్కడ బహిరంగ సభలో మాట్లాడుతూ రాష్ట్రగవర్నరు శ్రీ భీమసేన్ సచార్ తెలివారు.

హిందూ కళాశాల ఆడిటోరియంలో జరిగిన బహిరంగ సభలో పురపాలక సంఘం తరఫున అధ్యక్షుడు శ్రీపన్నాల వేణుగోపాలరావు స్వాగతపత్రం సమర్పించారు. ఈ పట్టణ మురుగు నీటి పథకం 1947నుంచీ త్రిశంకు స్వర్గంలో వేలాడుతోందనీ, దీనికి అయ్యేదు 60 లక్షల ఖర్చును ఏడాదికి రు 70 వేల వంతున భరించడానికి పురపాలక సంఘం అంగీకరించిందనీ, వివరణ పథకాలకు రు 22.49 లక్షల ఖర్చుతో ప్రధానదశ నిర్మాణానికి అంచనాలను ప్రభుత్వం ఆమోదించిందనీ, ఇందుకు ప్రభుత్వం రు 3.02 లక్షల విరాళం యిస్తుందని కూడా సూచించ బడినదనీ, యీ పథకాలను భారతీప్రభుత్వ ఆరోగ్యశాఖ ప్రణాళికా సంఘానికిపంపినట్లు 8 నెలలైనా బగులా రాష్ట్రప్రభుత్వం తెలిపిందనీ ఇప్పుడు కేంద్రంనుండి వచ్చిన పథకాలను రాష్ట్ర చీఫ్ ఇంజనీరుకు పంపామని తెలిపారనీ, ఈ పథకాన్ని మూడవ ప్రణాళికలో చేర్చేటట్లు చూడమనీ స్వాగతపత్రంలో పేర్కొన్నారు.

జిల్లా పరిషత్తు తరఫున అధ్యక్షుడు శ్రీ ఎస్. ఆర్. వై. ఎస్. ప్రసాద్ స్వాగతపత్రం సమర్పించారు. తిరుపతిలో యిటీవల రాష్ట్ర పంచాయతీ సమ్మేళనం చేసిన సూచనలను ప్రభుత్వం అమలుపరచేటట్లు చూడవలసినదనీ, జిల్లాలో కోట్లు అభివృద్ధికి అధికధనం కేటాయించేటట్లు చూడమనీ యీ స్వాగత పత్రంలో కోరారు.

పరిషత్తు, పురపాలక సభ్యులను గవర్నరుకు పరిచయంచేశారు.

గవర్నరు శ్రీ సచార్ యిలా అన్నారు. “మురుగునీటి పథకం సమస్యను ప్రతి పురపాలక సంఘం ఎదుర్కొంటున్నదే.

“నేటి సమస్యలకు, 15 ఏళ్లనాటి సమస్యలకు పోలిక లేదు. ప్రమత్తులు తమ నుంచి వేరని ప్రజలు నేడు భావించారు. ప్రజలు తమ అభివృద్ధికి తామే బాధ్యతవహించాలి; కృషి చేయాలి. సామాన్యమానవుడు తన అవసరాలను తీర్చుందుకు అధికారుల వంక చూస్తాడు కాని నేడు యీ తత్వం పనికిరదు. మన సమాజసంపదలను సద్వినియోగం చేసికొనే విధమేయాన్ని మనమే నిర్ణయించుకోవాలి. ప్రతిపట్టణము, గ్రామము ఎన్నో పథకాలను అమలు చేయవలసి ఉంది. ఈ పరిస్థితులలో మనం ప్రణాళికలో లేని పథకాలను గురించి ఆలోచించే వీలులేదు. తృతీయ ప్రణాళికలో తగిన డబ్బులే పందు నే బందరు మురుగునీటి పాయదల పథకాన్ని చేర్చలేదు. వీటి కన్నా ఆహారోత్పత్తి పథకాలకు ప్రాధాన్యం యివ్వవలసి ఉన్నది.”

బందరులో విద్యుత్ సరఫరా జాతీయం చేయడం ప్రస్తావించి, యిందువల్ల తమ ఆదాయం తగ్గిందని పురపాలక సంఘం భావిస్తోంది కాని జాతీయం అన్నది జాతీయ కార్యక్రమాలలో భాగమన్నారు. ప్రభుత్వంలోని వివిధ శాఖలకుఒక్కొక్క విషయంపైఆసక్తి ఉన్నట్లు, పరిషత్తులు, పురపాలక సంఘాలు కొన్ని విషయాలకు సంబంధించి పనులు చేస్తాయి. అన్ని శాఖలు సంఘాలు కలిసి కట్టుగా పనిచేసినప్పుడే జీవితాభివృద్ధి.

దేశంఆర్థికవృద్ధి ఉత్తమ పరిపాలనపై ఆధారపడిఉంది. ఇందువల్ల సమితులు, పరిషత్తులలోనివారు ఎంతో జాగ్రత్తగా వ్యవహరించవలసి ఉంది. ఆసక్తమైన పనులను చేయనని చెప్పేవాడే మంచి పరిపాలకుడు తమ భుజములపై మోపిన బాధ్యతలను వీరు గుర్తించి పనిచేయాలి. అప్పుడే వికేంద్రీకరణ విజయం పొందుతుంది.

పాండిచేరి కెప్టెన్‌గా భారత సాహకారులకు చెందిన కమాండర్ పి ఐ. టెల్స్ అధికారం స్వీకరించారు.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1-50; సా॥ 7; ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8. మ॥ 1-30; సా॥ 6; రా॥ 9]

ఆదివారం, డిసెంబరు 31

హైదరాబాద్ (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6 30 సుప్రభాతం : జండాలో తిరుప్పావై 6 40 భక్తిరంజని (విజయవాడనుండి రిలే) 6-55 కార్యక్రమ వివరణ 7-15 సంగీత శిక్షణ 7-30 అమరవాణి: సంస్కృతి కార్యక్రమం(విజయవాడనుండి రిలే) 7-45 ప్రభాతవీణ ముక్రిఫ్ : ఖయాల్ 8-15 హిం. వా. 8 30 ఇండియన్ మార్కెట్ట్యూన్స్ 9-00 ఛత్రోంకేలియే 9 30 మణిమంజూష 10-00 సంగీత కచేరీ 11-00 హైదరాబాద్ బి బలే.

మ॥ 12-30 చిత్రజగత్ 1-00 రంగవల్లి (స్త్రీలకు) 1-45 విరామ సంగీతం 2-00 ప్రాదేశిక సుగమ సంగీత్ 2-10 ఉ. వా. 2-20 బాలవినోదం 3-00 సంగీతోత్సవం (మద్రాసునుండి రిలే) 4-00 బి. బలే 4-25 వాతావరణ సూచన.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-15 విరామసంగీతం 6-20 సంగీతోత్సవం (మద్రాసునుండి రిలే) 7-5 కన్నడ శ్రోతలకు 7-30 రూపకం (ఉర్దూ) 8-00 చిత్రసీమ 8-30 ప్రభాతవీణ ముక్రిఫ్ : ఖయాల్ 8-15 ఉ. వా. 9-45 ప్రభాతవీణ ముక్రిఫ్ : ఖయాల్ 10 బి బలే 11-00 ప్రసార సమాప్తి.

హైదరాబాదు (బి)

ఉ॥ 6-30 హైదరాబాదు ఎ బలే, 8 ఎ బలే 8-30 సంగీతోత్సవం మద్రాసునుండి రిలే 9-15 ఆకాశవాణి వాద్యబృందము.

(42.02 మీటర్లు)

మ॥ 10-15 క్రికెట్ సమీక్ష 12-30 ఎ బలే 2-10 శాస్త్రీయసంగీతం 2-20 క్రికెట్ సమీక్ష 3-20 క్రికెట్ సమీక్ష 4-25 వాతావరణ సూచన.

సా॥ 6 ఎ బలే 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 ఎ బలే 9-15 శ్రీ సి. డెమోన్ గారి ది ఇన్ ఫ్లుయెన్స్ ఆఫ్ టాబాకో 9-30 సంగీతోత్సవం మద్రాసునుండి రిలే 11 ప్రసారసమాప్తి.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 శుభోదయం: తిరుప్పావై 6 45 భక్తిరంజని 6-55 ప్రసార తీరంగిణి 7-15 సంగీత శిక్షణ 7-30 అమరవాణి: సంస్కృతి కార్యక్రమం 7-45 త్యాగరాజ కృతి సమామ్నాయం: 8-15 హిం. వా. 8-30 పాలబిలో పిల్లలకు.

మ॥ 10-0 క్రికెట్ సమీక్ష 12-30 వి. లక్ష్మీనరసమ్మ వీణ 1-00 నిన్నార్ హుస్సేన్‌ఖాన్ 1-30 లల

కటాంగాలో సమితి కార్యకలాపాలు

నిష్పాక్షికంగా దర్యాప్తు చేయించాలని రోడీషియా మంత్రివర్గం అభ్యర్థన

సాలిస్‌బరీ, డిసెంబరు 27: కటాంగాలో ఎక్యరాజ్యసమితి కార్యక్రమాలు తీరును నిష్పాక్షికంగా దర్యాప్తు చేయించాలని రోడీషియా ఫెడరల్ మంత్రివర్గం నేడు తీర్మానించింది.

ఇలాంటి దర్యాప్తు ఏనాడో జరగవలసి ఉంది అని మంత్రివర్గం అభిప్రాయపడింది.

మంత్రివర్గ సమావేశానికిముందు ఇక్కడి బ్రిటిష్ హైకమీషనర్ ప్రధాని రాయ్‌సెలన్‌స్కీతో ఒక గంట కాలం సంభాషణలు జరిపారు.

రోడీషియా ఫెడరల్ ప్రభుత్వం కటంగాలోకి సైనిక సరిఫరాలూ సైనికులనూ పంపిస్తున్నదని ఇటీవల సమితి చేసిన ఆరోపణలనూ, అదనపు బలాలు, ఆయుధాలు కాంగో కార్యక్రమానికి కావాలని సమితి ప్రధాన కార్యదర్శి చేసిన విజ్ఞప్తినీ పరిశీలించటానికిమంత్రిమండలి సమావేశం జరిగినట్లు సమావేశానంతరం ప్రకటించారు.

స్వీయదళాలకు సమితి హెచ్చరిక

లియోపోల్డ్‌విల్లే, డిసెంబరు 27: ఉత్తర రోడీషియానుండి కటాంగా రాజధాని ఎలిజబెత్‌విల్లేకి భారీఎత్తున పెద్ద పెద్ద లారీలూ, తిరిగి ఆయుధాలూ మందుసామాగ్రివచ్చి చేరుతున్నట్టు వార్తలందినందున ఇక్కడి సమితి ప్రధాన కార్యాలయం ఎలిజబెత్‌విల్లేలోని తన దళాలను అప్రమత్తంగా ఉండవలసిందని హెచ్చరిక చేసింది.

కటాంగా సేనలు, కూలి సైనికులు పునఃసన్నాహాలు ప్రారంభించినట్టు ముఠాలుగా చేరుతున్నారని సమితికి స్పష్టమైంది.

కొన్నాళ్లనుండీ ఐరాసచిక్కని కటాంగా జేరీయాంగమంత్రి మునంగో సమితికి వ్యతిరేకంగా బలాలను వదుపుతున్నారని తెలుస్తున్నది.

కొందరి ఒత్తిడివల్ల యుద్ధవిరమణ కంగీకరించిన సమితికి ఈ కొత్త పరిస్థితి నెదుర్కొనటానికి అదనపు బలాల అవసరం ఎంతైనా ఉంది తాత్కాలికంగా యుద్ధవిరమణ వంగీకరించినా ఎదిరికి సహకరించటమే పని కటాంగా లోని సమితి సైనికాధికారులు భావిస్తున్నారు.

కటోంగా ఒప్పందం ప్రకారం కేంద్ర పార్లమెంటులో పాలాన్స సలసిన కటాంగా సభ్యులలో మొదటి బృందం (ముగ్గురు సెనెటర్లూ ముగ్గురు డెప్యూటీలు) సమితి విమానంలో లియోపాల్డ్‌విల్లే కి వచ్చారు. కటాంగా మంత్రి శ్రీ ఆల్బర్ట్ కాలెయంబో వారాయకత్వం వహించారు.

ఇదిలా ఉండగా 17 మాసాల క్రితం కెల్లియం కాంగోల మధ్య తెగిపోయిన దౌత్య సంబంధాలు నేడు తిరిగి ప్రారంభమయ్యాయి. రాయబారుల స్థాయిలో దౌత్య సంబంధాలు ఘనః ప్రతిష్టమవాలనుకుంటున్నామని రెండు ఉభయ ప్రభుత్వాలు ప్రకటనలు చేశాయి.

ఎలిజబెత్‌విల్లేలో నేడు బ్రుక్సెల్ మండి నూనె దింపుతున్న 7 మంది సమితికి చెందిన స్వీడన్ సైనికులనూ 15 మంది ఆఫ్రికను కార్మికులనూ కటాంగా సైనికులు నేడు అరెస్టు చేశారు.

ప్రస్తుత రాజకీయ పరిస్థితిని చెడగొట్టటం ఇష్టంలేనందున ఈవిషయమై సమితి సైనిక చర్య తీసుకోవాలనుకోలం లేదనీ, అయితే వీరి విడుదలకు కటాంగా మంత్రులతో సంప్రతింపులు జరుపుతున్నదని సమితి ప్రతినిధి ఒకరు చెప్పడం జరిగింది.

ఏరి బెకె విలేకరితో సమితి ఆధ్వర్యంలో కూలికుల క్రమ నిర్మాణం విధి నిర్వహణలో కటాంగా సైనికమంత్రి జాక్ బాల్టీకేస్ నేడు ప్రస్తుతించారు.

కటోంగా ఒప్పందంపై షో బే సంతకం పెట్టలేదట

పారిస్, డిసెంబరు 28- కటోంగా సంప్రతింపుల సందర్భంగా కాంగో కేంద్రప్రభుత్వ ప్రధాని శ్రీ అడౌలా ప్రతిపాదించిన అస్థాయి సమాధానానికి కటాంగా అధ్యక్షుడు శ్రీ మోంబే సంతకం చేయలేదని, జనవరి నుంచి సమితి పనుల పరిశీలనకు కటాంగా పార్లమెంటు తీర్మానాల నమోదుకు కటాంగా ప్రభుత్వం తన విధానాన్ని సమీక్షించుకుంటుందనీ కటాంగా విదేశాంగ మంత్రి శ్రీ ఎలిసెస్టీ కింజా నేడిక్కడ చెప్పారు.

కటోంగాలో శ్రీ ఆడౌలా చేసిన ప్రతిపాదనలను శ్రీ మోంబే చేసిన ప్రత్యామ్నాయ ప్రతిపాదనలనూ పార్లమెంటు చదవగలదని ఆయన అన్నారు.



హైదరాబాదులో పురపాలక సంఘాల అధ్యక్షులు, కమీషనర్ల ప్రారంభోత్సవం చేస్తున్న ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, పభోగ్యశాఖలు మంత్రి శ్రీ మంగుసుల వరవీంగారావు.

కాకినాడలో తూర్పు గోదావరిజిల్లా పరిషత్తు సభ్యుల సభలో ప్రసంగిస్తున్న గవర్నరు శ్రీ భీమసేన్ సచార్.

గోవాలో హైదరాబాద్ యువకుని వీరమరణం

హైదరాబాద్, డిసెంబరు 28: గోవా విముక్తి సందర్భంగా అంజదేవ్ దీవిపై ఫిరంగి మిస్సు పోర్చుగీసు కాల్పులవల్ల మరణించిన హైదరాబాద్ యువకుడు మోహన్‌దాస్ తదితర నిహతుల త్యాగాన్ని ప్రశంసించి శ్రద్ధాంజలి ఘటిస్తూ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నేడు తీర్మానించింది.

నేడు ట్రిబ్యూన్‌లో జరిగిన అఖిలభారత మహిళాసభ స్థాయీ సంఘం గోవా డయ్యూ డామన్‌లకు విముక్తి కలిగించినందుకు భారత ప్రభుత్వాన్ని హర్షిస్తూ తీర్మానించింది.

గోవాలోని పోర్చుగీస్ ఫాసిస్టు రాజకీయ సంస్థలు రద్దు

నిధులు, పత్రాలు జప్తుకు గవర్నర్ ఉత్తర్వు

ఉమాపణ చెప్పిన మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి తిరిగి ఉన్నత పదవి

పాంజిమ్, డిసెంబరు 28:

గోవా సైనికగవర్నర్ మేజర్ జనరల్ కాండెత్ నేడు గోవాలోని రాజకీయసంస్థ 'ముసిడజే పోర్చుగీసా'ను రద్దు చేస్తూ ఒక ప్రకటన చేశారు. ఈ పక్షపు స్త్రీలశాఖ అయిన 'ముసిడజే పోర్చుగీసా ఫిమినినా'ను కూడా రద్దుచేశారు.

ఈ సంస్థలను ఫాసిస్టు సంస్థలని ఇక్కడి దాగు పరిగణిస్తుంటాగు.

ఇంతకు ముందు గోవాలో అనుమతింపబడిన రాజకీయపక్షాలు ఇవి మాత్రమే, వీనినే అధికారపక్షాలని కూడ పిలుస్తుండేవారు.

పాంజిమ్‌లో కాక ఇతర ప్రాంతాలలో ఉన్న ఈ సంస్థల ప్రతులు, నిధులు వెంటనే మిలిటరీ పోలీసు కాణాలో ఇవ్వవలసిగు పొందాలనీ, పాంజిమ్‌కు సంబంధించి సంబంధపడుతు ప్రధాన పౌరపాలకాధికారికి సమర్పించాలనీ సైనిక గవర్నర్ ఉత్తర్వు చేశారు.

గోవాలోని విదేశీయులందరూ 1962 జనవరి 7 వ తేదీలోపున తమకు సమీపాన ఉన్న పోలీసుస్టేషనుకు వెళ్లి తమ పేరూ చిరునామా, పాస్‌పోర్టులకు సంబంధించిన వివరాలు అందివ్వగలనీ, అలా కాని పక్షంలో ఆ తేదీలోపున గోవా ప్రధాన పౌరపాలకాధికారికి పత్రమైన సమాచారం పంపవచ్చునని గోవా గవర్నర్ వేరొక ప్రకటన చేశారు.

పాంజిమ్‌లో నీటి సరఫరా

పోర్చుగీసువారి పాలనకు చిహ్నంగా నిలవలేకపోయిన నీటిసరఫరా లేపటికి కొంతవరకూ పునరుద్ధరితమాతుందనీ, మరి కొద్ది రోజులలో మరమ్మతులు అన్నీ పూర్తి అయితే సైనిక గవర్నర్ శ్రీ కాండెత్ అన్నారు.

నేటినుండీ గోవాలో రాత్రి పడుకున్నాయనీ, జనవరి 1 నుండి విమాన సర్వీసు ప్రారంభమౌతుందనీ ఆయన నెల్లడించారు.

నీటి ఎద్దడి కారణంగా ఇక్కడ ఉన్న పోర్చుగీసు నిర్బంధితులను పోండాకు తరలిస్తున్నారు.

శ్రీ కెనెడీ పంపిన లేఖను శ్రీ జోన్స్ అందజేసినట్లు తెలిసింది. సమస్య శాంతియుతంగా పరిష్కారం కావాలన్న ఆకాంక్షను శ్రీ కెనెడీ వెలిబుచ్చారట.

పశ్చిమ ఇరియన్‌పై సార్వభౌమాధికారాన్ని చెలాయించడానికి అంగీకరించే నెదర్లాండ్స్‌తో సంప్రతింపులకు దిగుతామని శ్రీ సుకర్నో గత రాత్రి తిరిగి స్పష్టంచేశారు.

సుమారు 1. నెలబస్, దీవులలో లొంగిపోయిన విప్లవకారులను ఉదేశించి వారిపై జరుగనున్న యుద్ధానికి నియోగిస్తామని ఇండోనేషియా సైనికప్రతినిధి ఒకరు చెప్పారు. వీరిసంఖ్య దాదాపు లక్షమంది కలదని, వీరంతా పశ్చిమ ఇరియన్ విముక్తికి ప్రభుత్వంతో సహకరిస్తామని ప్రతిజ్ఞ చేశారని తెలిపారు. సైన్యంలో విరిగిపోగలవన్న సుకర్నో ఉత్తర్వును అన్ని వర్గాల ప్రజలు మన్నించి ఉత్సాహంగా ముందుకొస్తున్నారని వివరించారు. పశ్చిమ ఇరియన్ సరిహద్దులో సైనిక సంచలనం పొగుతోందని, విన్యాసాలు రోజూ జరుగుతున్నవని, ఏతీరుగనయినా దుష్ట సేనలతో ఢీకొనే అవకాశంకలదని చెప్పారు.

పశ్చిమ ఇరియన్ విముక్తికి బలప్రయోగమే శరణ్యం

చర్చలు వృథాఅని ఇండోనేషియా భావం

త్రివిధ సైనికబలాల ప్రతినిధుల సంఘంపై సుకర్నో అధ్యక్షత: సైన్యసమీకరణ ఏర్పాటు

లండన్ డిసెంబరు 28: పోరాటమంటే మాకు పరదా కాదు కాని పొరాడవలసి వస్తే ఎవరికైనా కొన్ని పరిస్థితులంటూ ఏర్పడాలి." అని ఇండోనేషియా అధికార వర్గాల వారు నేడు చెప్పారు.

తూర్పు పశ్చిమ ఇరియన్ గురించి సమితిలోను బయటా కూడా ప్రయత్నించాం. కాని పాశ్చాత్య రాజ్యాలు మాకు కుట్రలను బలపరచటంలేదు. ఆసియా-ఆఫ్రికా రాజ్యాలు మమ్మల్ని బలపరుస్తున్నాయి. సంప్రతింపుల ద్వారా తేల్చడం అసాధ్యమని తోచకనే ఇక బలప్రయోగమే శరణ్యమనినిర్ణయించాం అని వివరించారు.

శ్రీ సుకర్నో నేడు సాయుధ దళాలతోరించి సైనిక సలహాదారులతో చర్చించినట్లు విదేశమంత్రి శ్రీ సుబాండ్రియో ప్రకటించారు. పదాతి 'నాకా' పైదుగుల బలాల ప్రతినిధుల సంఘ అధ్యక్షులుగా వ్యవహరించాలని శ్రీ సుకర్నో నిర్ణయించారని, రోజూ ఉన్నతాధికారులతో చర్చలు జరుపుతుండాలని నిర్ణయించారని కూడా శ్రీ సుబాండ్రియో జకార్తాలో విలేకరులకు తెలిపారు.

ఇది ఇలా వుండగా మరోవైపున 18-40 మధ్య వయస్కుల స్త్రీపురుషులందరూ సైన్యంలో చేరడం త్వరలో పూర్తికావాలని సుకర్నో ఆదేశించారు. పశ్చిమ ఇరియన్‌ను స్వాధీనం చేసుకున్న పిదప అచటి ప్రజలలో విస్తృత ప్రచారానికిగాను కార్యక్రమాలను నిర్ణయించబలసిందిగా "సేవసల్ ఫ్రంట్" కు ఆదేశాలివ్వబడినవి.

ఈ తీరుగా గురించి నెదర్లాండ్స్‌తో చర్చలు జరపాలని ఇండోనేషియా పట్టే శిస్తున్నట్లు అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి శ్రీ లిన్‌కోలన్ వైట్ చెప్పినట్లుగా వెలువడిన వార్తను ఇండోనేషియా సమాచారశాఖ ప్రతినిధి ఖండించారు. డచ్ వారిని శాంతి పనిని ఇరికించి బలపర్చుకోవాలని ఇండోనేషియా ప్రజలు ఇప్పుడు కోరినంత ఉత్సాహంగా ఇదివరకన్నదూ లేదనీ చెప్పారు. అసలు రాజీ సూచనే లేదని అతివాద పత్రిక లేటా ఇండోనేషియా వ్రాసింది. ఆర్థిక విషయాలలో నేరాలు చేసినవారికి మరణశిక్ష విధించాలని సుకర్నో ఇచ్చిన ఆదేశాన్ని తమశాఖ ఖచ్చితంగా అమలు జరుపుతుందని అటార్నీ జనరల్ శ్రీ సువాన్ చెప్పారు. కొంగ రవాణా, అధికారులు, ముదలైనవన్నీ ఆర్థిక నేరాలుగా నే పరిగణిస్తాగు.

సుకర్నోను శ్రీ కెనెడీ ఏదో లేఖను అమెరికా రాయబారిద్వారా అందజేశారన్న వార్తను వాషింగ్టన్‌లో విదేశాంగ శాఖ ప్రతినిధి ఖండించారు.

సైనిక సలహాదార్లతో సుకర్నో చర్చ

జకార్తా, డిసెంబరు 27:

అధ్యక్షుడు సుకర్నో, విదేశ మంత్రి సుబాండ్రియో నేడు ఉన్నతస్థాయి సైనిక వ్యూహ రచయితలతో రెండు గంటల సేపు సమావేశం జరిపారు.

అమెరికా రాయబారి శ్రీ హోవార్డ్ జోన్స్‌తో శ్రీ సుకర్నో నేడు గంటసేపు సంభాషించారు. పశ్చిమ ఇరియన్‌పై అమెరికా వైఖరిని, విధానాన్ని ఆయన వివరించినట్టు సమాచారం. కమీషనర్ల ప్రారంభోత్సవం చేస్తున్న ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, పభోగ్యశాఖలు మంత్రి శ్రీ మంగుసుల వరవీంగారావు.

శ్రీశైల జీర్ణోద్ధరణ నిధి

నేటి విరాళాలు

నంద్యాల, డిసెంబరు 29. శ్రీశైల భ్రమరాంబా మల్లికార్జునస్వామి పునరుద్ధరణనిధికి నేడు ఆంధ్ర పత్రిక కార్యాలయానికి చేరిన విరాళాలు:

కరటంపాడు: జిల్లా పరిషత్తు మిడిల్ స్కూల్ ఉపాధ్యాయులు పి. వాసుదేవరావు రు 3, బి. రమణయ్య రు 2, డి. పెంచలయ్య, ఐ. దత్తాత్రేయులు, పి. సీతారామయ్య, టి. ముకుందరావు ఇజ్జాయిలు రు 1; డి. సి. పెంచలయ్య గారలు తలా రూపాయి.

కె. సుబ్బారావు, పేటపాలెం రు 10 వి. ఎ. నరసింహారావ్ అండ్ సన్స్. ఎ. సరస్వతీబాయి, ఎనమదుర్లు, రు 2, కె. మస్తానమ్మ, అనంతవరం రు 1-16 సుమ్మల్ల హనుమంతరావు, బందరు 1-15

23వ లీడీన చేరిన మనియార్డర్ వివరాలు:

మువరపల్లి సీతారామశర్మ అంతిర్వేది పాలెం రు 25 ఇ. తిప్పయ్య, పుల్లయ్య జి. సుబ్బయ్య, (పల్లపేలపల్లి) తలా రు 5 డి. వంకటప్పయ్య రు 1 కరీం నగరు రాజేశం 2-10 ముల్లారెడ్డి 2, పి హెచ్. బాలశేఖరం ఎ. వెంకటనారాయణరు 1-05 జి. పండూరి రు 1; పి. సత్యనారాయణ పి. వెంకటం చెరి రు 1-05 పెద్ది వంకన్న 2; యల్ కైలాసం 1-05.

మెట్లపల్లి సత్యనారాయణ విజయవాడ, కె. రామచంద్రరావు కర్నూలు చెరి రు 11. జీడిగుంట నారాయణమూర్తి జీడిగుంట రు 10 బిక్కిన సత్యనారాయణమూర్తి నాగేపుపల్లి, ఎస్. గాండ్ల శివలింగప్ప కర్నూలు చెరి రు 5. వి. నాగేశ్వరరావు చిలకలూరిపేట, టి. వీరన్న గూడూరు, బి. వరసన్మ ఆదోని, యం. కామేశ్వరి ముడకశిర, యం. సుబ్రహ్మణ్యశెట్టి గుడిపాడు తలా రు 2. భిమిడిపాటి పేరాధానులు కట్టంగరు 1-25. టి. ప్రసాదరావు చిలకలపూడి రు 1.

నేటి మొత్తం	131-91
పాత మొత్తం	93,804-12
వెరసి	93,936-03

విదేశాంగ విధానం

విమర్శలకు ప్రధాని సమాధానం

న్యూఢిల్లీ, డిసెం 28: భారత విదేశాంగవిధాన రక్షణ మంత్రి శ్రీ కృష్ణ మీనన్ ఈ మధ్యనే పుట్టుకొచ్చిన అభిప్రాయాలను ఖండించి శ్రీ మీనన్ భారత విధానాలను సమితిలో సరిగా, సమర్థవంతముగా నిర్వహించినట్టు ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ చెప్పారు.

బీవాళి ఉదయం పత్రికా ప్రతినిధుల సమావేశంలో పాశ్చాత్య పత్రికలలోను, కొన్ని దేశీయ పత్రికలలోను వస్తున్న విమర్శలకు ప్రధానమంత్రి పైన సమాధానము ఇచ్చారు.

శ్రీ నెహ్రూ ఇంకా ఇలాఅన్నారు: "అన్నిటికంటే ముందు మన విధానాలు ప్రభుత్వానికేగాని ఒక వ్యక్తికి గావు విధానాలను రూపొందించడములో వాటి ఎక్కువ బాధ్యత వున్నప్పటికీ అవి ప్రభుత్వ విధానాలని గుర్తుకోవాలి. సమితి ముందు శ్రీ కృష్ణమీనన్ ఈ విధానాలని సక్రమంగా, సమర్థముగా నిర్వహించారు. ఈ విషయం వ్యక్తిగత అభిప్రాయాలతో ముడిపడటం చాలా విచారకరము, తర్కంతో దీనికి సంబంధములేదు. అంగీకరించవచ్చు. అంగీకరించక పోవచ్చు.

సుఖజీవిత సేవకు

శ్రీ మల్ మాయిల్ మందు

(ప్రపంచములో ప్రఖ్యాతిగాంచిన వేడి, కుష్ఠు నివారణ ఔషధాలైన వేపా వ్యాధిగల కష్టపడువారలకు పునర్జీవిత్వము ఆద్భుతి ఔషధం. వేపాకులు, నీళ్లారు, కొత్తగా, శ్యామము. ప్రతి ఆది, గురువారములో విరించిపురం (RS) గ్రామంలో కలుసుకొనవచ్చును.

డా॥ కే. టి. కృష్ణమూర్తి ఆచారి & సన్సు,

5/22 మేల్ మాయిల్, (P. O.) N. A. Dt. (S. India.)

సామాన్య ధరలలో అతిశ్రేష్టమైన తువ్వాళ్లు

తువ్వాళ్లు • చేతిరుమాలలు • బాత్‌మేట్స్ • బాంబే - డైయింగ్ సాంప్రదాయకంగా శ్రేష్టమైనవి • ఏళ్ల తరబడిగా వాడకము విమర్శం నేయబడినవి • తెలుపులోను ఎన్నికైన అచేక వివిధ ఆకర్షణీయ రంగులలోను మరియు నాజూకైన నమూనాలలోను గలవు.

బాంబె - డైయింగ్

కనీసం తారకమువకు పోర్ డిస్ట్రిబ్యూటర్లు:

వెల్లారామ్స్ 3/4 గౌరవ స్ట్రీట్ సెంట్రల్, లిమిటెడ్ రోడ్, హైదరాబాద్,

మరియు ఆశేష పెద్ద సాంప్రదాయ లతింయతున్నవి.

CBBD-61/TEL

సమగ్రమైన పార్శిల్ సర్వీసు

శ్రీ గోవిందన్ ఇలా అంటారు: సదరన్ రోడ్‌వేస్ కేవలం పార్శిళ్లను చేరవేయడమే. వారు సమగ్రమైన ట్రాన్స్‌పోర్ట్ సర్వీసును నిర్వహిస్తున్నారనీ నాకు తెలుసు. వారిప్లాన్ యేమి, వారు చేసే పనియేమి శ్రద్ధగా వుంటుంది. అందుచేతనే రేడియో సెట్లనుకూడా వారిద్వారానే నేను రవాణా చేస్తాను."



సమగ్రమైన సర్వీసు అంటే:

- పదుపులు ఎత్తి, దించడంలో పూర్తిగా శిక్షణపొందిన సిబ్బంది
- స్టేషన్‌నుంచి బయలుదేరేముందు ప్రతి లారీకి తాళాలు వేయడం
- ప్రతి లారీని సురక్షితమైన మార్గాన, ఒకే స్పీడుతో నడపడం
- మైలు ప్రకారం ప్రతిలారీ నడిచేటట్టు చూడడం
- మీ సరుకులు బట్వాడా అయ్యేవరకు సురక్షితంగా వుండడానికి 348 కేంద్రాలలో పూర్తిగా అచ్చాదం. కలిగివున్న గిడ్డంగులు
- మీకు కావలసినప్పుడు ఒక లారీని పూర్తిగా వినియోగించుకొనే సౌకర్యత

వసతిగల తీసుకొనివెళ్లేటంత జాగ్రత్త మీ పార్శిల్‌ను రవాణా చేయగలము.

మీ సరుకును రోడ్డు మార్గాన రవాణా చేయం

సదరన్ రోడ్‌వేస్ ప్రైవేట్ లిమిటెడ్ (టివిఎస్ వారి సంస్థ) మధురై

FDS-SR / TE

బ్రిటిషరాజు ఎం. ఎం. అమెరికా స్వాతంత్ర్యయుద్ధ నైతికమేన?

అలహాబాదు హైకోర్టు న్యాయమూర్తి ప్రశ్న: నాటోరాజ్యాల పక్షబోధలపై విమర్శ

లండన్, డిసెంబరు 28: నీతి అనితి నిర్ణయాలలో నాటోరాజ్యాలు పక్షపాతి పరిశీలిస్తున్నాయని అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి ఎస్ ధావన్ 'టైమ్స్' పత్రికకు వ్రాసిన ఒక లేఖలో అభిప్రాయపడ్డారు.

గోవాపై చర్య తీసుకున్నందుకు ప్రధాని నెహ్రూను విమర్శించిన 'టైమ్స్' పత్రికకు సమాధానమిస్తూ శ్రీ ధావన్ అమెరికనులు, ఆంగ్లేయులు నైతిక విలువలను ప్రస్తావించారు.

'జాతీయ అంతర్జాతీయ వ్యవహారాలలో న్యాయసమస్యలపై నైతిక విలువల ఉధృతి తిప్పలు పరి అయిన పరిణతులు ఏర్పడవచ్చు. 1 వ వాగ్రెస్ అంగ్లప్రభువుగా ఉన్నప్పుడు బ్రిటిష్ ప్రజలు ఇదే పరిస్థితిని ఎదుర్కొనవలసి వచ్చింది. రాజు చేయటానికే వీలులేని రాజద్రోహ నేరానికి రాజునే విచారించి ఉరితీశారు. ఈ విధానాన్ని పట్టుకుంటాం కాదు.

'ఇక అమెరికా ప్రతినిధి శ్రీ అడ్లాయ్ స్టీవన్‌సన్ భద్రతామండలిలో భారతి నైతికపాయినిగా నిలిచారు. కాని మనుగుతాతియుతా తిలు 1776 వ సంవత్సరంలో ఇదే పరిస్థితి పునరుత్పన్నమవలసి వచ్చింది. అప్పుడూ నైతిక విలువలే చిట్టాన్ని జయించాయి. అమెరికా స్వాతంత్ర్యప్రకటనపత్రిక న్యాయసమ్మతమైంది కాగు. కాని ఆ చట్టబద్ధమైన పత్రికే అమెరికాకు జన్మనిచ్చింది' అని శ్రీ ధావన్ ఈ లేఖలో జస్టిఫై చేశారు.

సామ్రాజ్యవాదంఅంటే అభియోగులు ఎలా చూస్తారో నాటో రాజ్యాలకు అర్థం చేసుకునే అలవాటులేదని గోవా ఉదంతంతో తేలిపోయిందని అయన అన్నారు.

4

పంచాంగం

గ॥ మార్గశిర బ॥ అష్టమి
1॥ డిసెంబరు 30 శనివారం
ఉ॥ రా॥ 10-29; హస్త
2; వర్జ్యం ప॥ 8-56ల
కు.
మి డిసెంబరు 31 ఆదివారం
మి రా॥12-4; చిత్త తె॥4-11
ం ప॥10-52ల12-36కు.

ఆంధ్రపత్రిక

ఒకుబేరుని యొసరించిన
పరపర యత్రియము తన మనంబున తగు దా
కొరుంతు పని పేయుటనికి
తకాయుబను పరమధర్మపథముల నెల్లన్.
(మహాభారతము)

శ్రీ ప్లవనామసంవ॥ మార్గశిర బ॥ సప్తమి
శనివారం

టిబెట్‌పై చైనాతో ఒప్పందం

—(o)—

మొదటిసారి టిబెట్‌ను గూర్చి భారతదేశం చైనాలు ఒప్పందం వ్రాసుకున్నప్పుడు చైనా భారతదేశాన్ని రెండు విధాలుగా బోల్తా కొట్టించింది. (1) టిబెట్‌లో భారతదేశానికి వున్న అధికారాలను,---అవి కొంచెమే అయినా - రద్దు చేయించుకొనడం; టిబెట్‌పై సర్వాధికారాన్ని పొందడం. (2) టిబెట్‌ను పొందుతున్నదానికి ఫలితంగా, భారతదేశం సరిహద్దులను గురించి,ఆసంధిలో ఏరకమైన మాటలు ఉదహరింపబడకుండా చేసుకోవడం. ఆ సరిహద్దుల విషయాన్ని గురించి, [illegible] ప్రధానితో మాట్లాడవలసిన మంతనాలు జరిపి, మెక్‌మోహన్ సరిహద్దును తాము గుర్తిస్తున్నట్లే నటించి, చైనా ప్రధాని ఆ ఒప్పందాన్ని కుదుర్చుకుపోయారు. ఆ తర్వాత జరిగిన కథ అంతా సర్వజన విదితంగానే వుంది.

చైనా ప్రధాని భారత ప్రధానికి ఆ సరిహద్దులను గురించి ఎటువంటి మాటనుగాని ఇవ్వలేదని ప్రకటించారు. పైగా శ్రీ నెహ్రూ అబద్ధం ఆడుతున్నారన్న అప్రతిష్ఠ మాటనుకూడా అని వేశారు. నిజానికి, టిబెట్టును చైనాకు దారాదత్తం చేస్తున్నప్పుడే, భారతప్రధాని సరిహద్దుల విషయమై పట్టుబట్టి వున్నట్లయితే, ఈ సరిహద్దుల కథ ఇంతవరకు వచ్చివుండేది కాదు. తాడో, పేడో అప్పుడే తేలేది.

అందువల్ల ఇప్పుడు తిరిగి టిబెట్‌ను గురించి ఒప్పందం వ్రాసుకుందామని చైనా కోరుతున్నప్పుడు, గత అనుభవం ద్వారా భారతదేశం ఎంతో జాగ్రత్తతో వ్యవహరించవలసిన అవసరం ఏర్పడుతున్నది. ఒక్కసారి తగిలిన దెబ్బే, ఎప్పుడూ మరిచిపోకుండా తగిలింది. అందువల్ల ఇప్పుడు మంచితనానికి పోయిగాని, తొందరపడి గాని వ్యవహరించరాదని భారతదేశం నిశ్చయించుకున్నది; అది ఉచితం కూడాను.

శ్రీ నెహ్రూ చెబుతున్నదాన్ని బట్టి, ఇప్పుడు భారత ప్రభుత్వం, చైనాతో టిబెట్‌ను గూర్చి ఇంకో ఒప్పందం వ్రాసుకుందామంటే అందుకు కొన్ని షరతులు పెట్టింది. (1) చైనా తాను ఆక్రమించుకొని వున్న భారత భూభాగాలనుంచి వెళ్లాలి. (2) భారతదేశం రీతిగా అనుసరిస్తున్న వైఖరిని చేసుకోవాలి. అంటే, వాటిని నమ్ముకొని వున్న ఒప్పందాలను తు. చ. తప్పకుండా చైనా పాలించగలదన్న నమ్మకం భారత దేశానికి కలగాలి. ఇది జరగాలంటే ముందు తాను సాగించిన దురాక్రమణను చైనా ఉపసంహరించాలి.

పూర్వం చేసుకున్న ఒప్పందాన్ని పైన పేర్కొన్న విధంగా భగ్నం చేయడమే గాక, ఆ ఒప్పందంలో ఉదహరింపబడి వున్న పంచశీలను గూడా చైనా కాలరాచింది. అంతేగాక, టిబెట్‌తో భారతదేశానికి వుండవలసిందిగా గుర్తించిన వ్యాపార సంబంధాలను కూడా ఒకదాని తర్వాత ఒకటిగా త్రెంచివేసింది. టిబెట్‌తో భారతదేశం వ్యాపారం అంత ప్రధానమైంది ఏమీ కాదు. అయినా అది అతి ప్రాచీన కాలం నుంచీ సాగుతూ వస్తున్నది. ఈ ఏర్పాటును కూడా చైనా భగ్నం చేసింది.

అందువల్ల తన బుద్ధిని మార్చుకోకుండా చైనా, ఈ ఒప్పందాన్ని గూర్చిన ప్రస్తక్తిని ఎత్తడంలో అర్థం లేదు. మొదటి ఒప్పందం కుదిరినప్పటి పరిస్థితులకు, ఇప్పటి పరిస్థితులకు ఎక్కడా పోలిక లేదు. అందు చేత, తిరిగి అటువంటి పరిస్థితి ఏర్పడితేనే గాని, ఈ ఒప్పందాన్ని వ్రాసుకొని లాభం లేదు. అందుకే భారతదేశం ఈ షరతులు విధించింది. చైనా ఈ షరతులను పాటిస్తే సరే సరి: లేదా, ఆ ఒప్పందమూ అనవసరమే; చైనా నిజాయితీని మన్నించడమూ అనవసరమే. అప్పుడు ఇక మనకు మిగిలే మార్గం, చైనాను భారత భూభాగంలోంచి గెంటి వేయడానికి అనువైన మార్గాలను ఆలోచించుకొనడమే.

వ్యవసాయదృష్టి

వ్యవసాయదేశంగా ప్రసిద్ధి చెందిన భారతదేశంలో వ్యవసాయమంత్రులు కూడా ప్రత్యేకతను సంపాదించుకుంటున్నారు. ఉత్తమమైన వ్యవసాయ పథానాలను రూపొందించి అమలు జరిపించడంలో కాక, తమ శాఖలద్వారా చిరకాలంగా జరుగుతున్న కృషి నిరర్థకంగా వుందని పదేపదే ప్రసంగించడంలో ఆ ప్రత్యేకత కానవస్తున్నది. భారత వ్యవసాయమంత్రి శ్రీ పాటిల్ వ్యవసాయరంగంలో గత 50 ఏళ్లుగా చేస్తున్న కృషి నిష్ప్రయోజనంగా వుందని, ఇందుకు కారణాలు ఏవైనప్పటికీ కొంతవరకైనా సంజాయిషీ కోరవలసివుందని భారత వ్యవసాయ పరిశోధనా కేంద్రం శిక్షణసంస్థ తొలి పట్టప్రదానోత్సవ సభలో చెప్పారు.

ఆయన మంత్రి కనుక తన శాఖలో అందుకు సంబంధించిన ఉద్యోగుల వద్ద బహుశా సంజాయిషీ రాబట్టవచ్చు; తగు శిక్షణ చర్యలు తీసుకోవచ్చు. కాని, గత 50 ఏళ్ళనుంచి కాకపోయినా గత 10-15 సంవత్సరాలనుంచి వ్యవసాయ మంత్రులుగా వున్నవారు నిర్వహిస్తున్న బాధ్యతలు, వ్యవసాయాభివృద్ధిపట్ల శ్రద్ధ ఏమిటని ప్రశ్నించి, వాటిని నమ్ముకొని వున్న వైఖరి ఇంకో ఒప్పందం వ్రాసుకుందామని చైనా కోరుతున్నప్పుడు, గత అనుభవం ద్వారా భారతదేశం ఎంతో జాగ్రత్తతో వ్యవహరించ వలసిన అవసరం ఏర్పడుతున్నది. ఒక్కసారి తగిలిన దెబ్బే, ఎప్పుడూ మరిచిపోకుండా తగిలింది. అందువల్ల ఇప్పుడు మంచితనానికి పోయిగాని, తొందరపడి గాని వ్యవహరించరాదని భారతదేశం నిశ్చయించుకున్నది; అది ఉచితం కూడాను.

శ్రీ నెహ్రూ చెబుతున్నదాన్ని బట్టి, ఇప్పుడు భారత ప్రభుత్వం, చైనాతో టిబెట్‌ను గూర్చి ఇంకో ఒప్పందం వ్రాసుకుందామంటే అందుకు కొన్ని షరతులు పెట్టింది. (1) చైనా తాను ఆక్రమించుకొని వున్న భారత భూభాగాలనుంచి వెళ్లాలి. (2) భారతదేశం రీతిగా అనుసరిస్తున్న వైఖరిని చేసుకోవాలి. అంటే, వాటిని నమ్ముకొని వున్న ఒప్పందాలను తు. చ. తప్పకుండా చైనా పాలించగలదన్న నమ్మకం భారత దేశానికి కలగాలి. ఇది జరగాలంటే ముందు తాను సాగించిన దురాక్రమణను చైనా ఉపసంహరించాలి.

పూర్వం చేసుకున్న ఒప్పందాన్ని పైన పేర్కొన్న విధంగా భగ్నం చేయడమే గాక, ఆ ఒప్పందంలో ఉదహరింపబడి వున్న పంచశీలను గూడా చైనా కాలరాచింది. అంతేగాక, టిబెట్‌తో భారతదేశానికి వుండవలసిందిగా గుర్తించిన వ్యాపార సంబంధాలను కూడా ఒకదాని తర్వాత ఒకటిగా త్రెంచివేసింది. టిబెట్‌తో భారతదేశం వ్యాపారం అంత ప్రధానమైంది ఏమీ కాదు. అయినా అది అతి ప్రాచీన కాలం నుంచీ సాగుతూ వస్తున్నది. ఈ ఏర్పాటును కూడా చైనా భగ్నం చేసింది.

అందువల్ల తన బుద్ధిని మార్చుకోకుండా చైనా, ఈ ఒప్పందాన్ని గూర్చిన ప్రస్తక్తిని ఎత్తడంలో అర్థం లేదు. మొదటి ఒప్పందం కుదిరినప్పటి పరిస్థితులకు, ఇప్పటి పరిస్థితులకు ఎక్కడా పోలిక లేదు. అందు చేత, తిరిగి అటువంటి పరిస్థితి ఏర్పడితేనే గాని, ఈ ఒప్పందాన్ని వ్రాసుకొని లాభం లేదు. అందుకే భారతదేశం ఈ షరతులు విధించింది. చైనా ఈ షరతులను పాటిస్తే సరే సరి: లేదా, ఆ ఒప్పందమూ అనవసరమే; చైనా నిజాయితీని మన్నించడమూ అనవసరమే. అప్పుడు ఇక మనకు మిగిలే మార్గం, చైనాను భారత భూభాగంలోంచి గెంటి వేయడానికి అనువైన మార్గాలను ఆలోచించుకొనడమే.

దక్షిణభారత హిందీ ప్రచారసభ జాతీయ సంస్థగా మార్పు

స్నాతకసభలో కేంద్ర విద్యామంత్రి వెల్లడి

మద్రాసు, డిసెంబర్ 29:

దక్షిణ భారత హిందీ ప్రచారసభ (మద్రాస్)ను, ప్రయాగ్‌లో హిందీ సాహిత్య సమ్మేళనను జాతీయ సంస్థలుగా చేయాలని భారత ప్రభుత్వమువారు నిశ్చయించారు.

ఇవాళ ఉదయం ఇక్కడ దక్షిణభారత హిందీ ప్రచారసభ 26 వ స్నాతకోపన్యాసము చేస్తూ కేంద్ర విద్యామంత్రి డాక్టర్ కె. యల్. శ్రీమాలీ పై విషయం వెల్లడించి ఈ చర్య దక్షిణభారత హిందీ ప్రచారసభ అభివృద్ధికి తోడ్పడగలదని ఆశిస్తున్నామన్నారు.

స్నాతకోత్సవము సభా ఆవరణలో ప్రత్యేకము వేసిన మందిరంలో జరిగింది. పుత్తూరానికి కౌర్య నిర్వాహక మండలి అధ్యక్షుడు శ్రీ డి. శ్రీనివాస అయ్యంగార్ అధ్యక్షత వహించారు.

కార్యక్రమం శ్రీమతి పలని విజయలక్ష్మి చే ప్రార్థనతో ప్రారంభమైంది. కేంద్ర మంత్రికి సదస్యులకు స్వాగతము చెపుతూ శ్రీ శ్రీనివాస అయ్యంగార్ ఇలా చెప్పారు:

"48 సంవత్సరాల క్రితము జాతీయత వేసిన విత్తనము మొలిచి పెరిగి పెద్దదై దక్షిణభారత హిందీ ప్రచారసభ అనే మహా వృక్షమైంది. ఈ సభ నాలుగు ప్రాంతీయ కార్యాలయాలద్వారా దక్షిణాదిన హిందీప్రచారము చేస్తున్నది. ఈ విత్తనాలలో, పరిపతి సికార్యాలలో, నీటివారుదల వసతులలో ప్రభుత్వం చేస్తున్న ఏర్పాట్లకు నిష్పత్తి కట్టి, పోల్చిచూస్తే ఈ విషయం స్పష్టపడుతుంది.

అయితే ఈ సంగతి మంత్రి శ్రీ పాటిల్ కూడా అంగీకరిస్తున్నారు. ప్రభుత్వానికి ఒక శాస్త్రీయ దృక్పథం, నిర్దిష్టమైన పాలకవిధానం లేదన్నారు. "అభివృద్ధి పంథాలో తాబేటి నడక నడుస్తూ, ఉత్పత్తిలో అనేక ఎగుడుదిగుళ్ళను ఎదుర్కొంటూ మన జనాభాకు తగినంత మంచి ఆహారం ఇవ్వలేకుండా వున్నాము" అంటున్నారు. రెండు పంచవర్ష ప్రణాళికలు అమలుజరిగినా వ్యవసాయానికి సంబంధించిన సందిగ్ధస్థితి, ప్రభుత్వపరంగా ఇంతవిన్నపాలువుంటే దేశంలో ఆహార స్వయం సమృద్ధి లేకపోవడాన్ని గురించి ఏమనుకోవాలి? ఎవరు కారణమనాలి?

ప్రభుత్వానికి శాస్త్రీయ దృక్పథం, పాలనావిధానం అనేది ఆచరణలో విఫలమైన సిద్ధాంతాలు వల్లించడం వల్లను, అనుభవంలోకిరాని ఏర్పాట్లకు సంబంధించిన అంకెలు ఏకరువు పెట్టడంవల్లను రావు. దేశంలో వ్యవసాయ పరిస్థితులు పూర్తిగా ఆకళింపుచేసుకొని, రైతుల మనస్తత్వాన్ని గ్రహించి, ఆధునిక పరిశోధనల ఫలితాలను, వ్యవసాయదారులఅనుభవాలను సమన్వయం చేయాలన్న దృష్టి ప్రభుత్వానికి వున్నప్పుడే అసాధ్యం ఆ దృష్టి లోపించినందునే ప్రభుత్వ వ్యవసాయ విధానాలన్నీ విఫలమౌతున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం వ్యవసాయం పట్ల నూతన దృక్పథంతో ఆచరణీయమైన, అధికాహారోత్పత్తిని సాధించగల విధానాలను అనుసరిస్తూ కర్షక జనోపయోగకరంగా పరిశోధనలను పెంపొందజేసేమార్గ మేమిటో ఆలోచించాలి.

48 ఏళ్ళలో సభ నిర్వహించిన పరీక్షలకు దాదాపు 20 లక్షలమంది కూర్చున్నారు. 80 వేలమంది డిగ్రీలు తీసుకున్నారు. దీనినిబట్టి సభ నిర్వహించిన పని తెలియగలదు. పట్టప్రదానము కోసము 25 సమారంభములు జరిగాయి. దేశభక్తులు మహాపండితులు స్నాతకోపన్యాసాలు చేశారు. సంస్థాపక అధ్యక్షులు బాబూ రాజేంద్ర ప్రసాద్ ఆచార్య వినోబా భావే మౌలానా సాహెబ్ కాలేల్కర్ శ్రీమతి సరోజినీనాయుడు, గవర్నరు డాక్టర్ బూర్గుల రామకృష్ణారావు ప్రభృతులు వారు వున్నారు. ఆ పరంపరలోనే నేడు కేంద్ర విద్యామంత్రి, మహా పండితులు సభకు అధ్యక్షులు అయిన డాక్టర్ కె. యల్. శ్రీమాలీదియతో స్నాతకోపన్యాసము ఇప్పడానికి అంగీకరించారు. స్నాతకోపన్యాసము ఇప్పటివలసిందిగా మూడు సంవత్సరాలనుండి వారిని అరిస్తుంటే వారికి వీలుపడక మనకోరికను మన్నించే అవకాశము కల్గింది. ఇది సభకు సభ్య నూచకముగా భావించి వారికి సుస్వాగతము చెపుతున్నాను.

మూడు సంవత్సరాల క్రిందట దక్షిణ భారత హిందీ ప్రచారసభకు వార్షిక మండలి చేయించవలసిందిగా కోరుటకు నేను మరికొందరు ప్రతినిధులం శ్రీమాలీ దగ్గరకు వెళ్లాం సభ చేస్తున్న కృషిలోమనకు తెలుసునని ప్రత్యేకముగా చెప్పవలసిన అవసరం ఏమీ లేదనీ గాంధీ సూచించిన కార్యక్రమం ఏ సంస్థ అయినా నిర్వహిస్తూవున్నదంటే అది దక్షిణ భారత హిందీ ప్రచారసభయే అని అన్నారు. దీనినిబట్టి ఈ సభ ఎడల వారికుగల అభిమానము అలాంటి వ్యక్తము కొనవలసి వుంది. ఈనాడు వారిముందు అనేక క్లిష్ట సమస్యలు వున్నాయి. ఇంగ్లీషు, హిందీ, ప్రాంతీయ భాషల బోధనకు ఒక మార్గములోకి తీసుకొనే రావలసి వుంది. ఈ సమస్యత్తో ఈ సభను ఏమీ ప్రసక్తి లేదు. మహాత్మాగాంధీ మాటిన సూత్రములో నిష్కామముగా నిర్వహించే కార్యక్రమమును కొనసాగించుటయే ఈ సభవారి కర్తవ్యము సభకు సంబంధించినంతవరకు హిందీ ప్రచారములో రాజకీయం ఏమీ లేదు. కేంద్రప్రభుత్వము, రాష్ట్రప్రభుత్వము సహకారి నే స్వల్పకాలంలో ఇంకా ఎక్కువ ఫలితాలను సాధించ వలసి వుంటుంది. అయితే ఇది పూర్తిగా ప్రభుత్వాలకు సంబంధించిన సమస్య. ఇవాళ 1500 మంది పట్టభద్రులు ఇక్కడ చేరారు. ఇంతమంది ఇది వరకెన్నడూ లేదు. వారికి దీక్షాంతభాషణ చేయవలసిందిగా కోరుతున్నాను.

నూతన పట్టభద్రులను పరిచయం చేయుటకు ఈ సంవత్సరం కొత్త పద్ధతి అనుసరించారు. ఒక్కొక్కరి గా గాక సంవత్సరంలో జరిగిన పరీక్షలలో వృత్తిరుత్వ వారిని పరీక్షల వరుసలో పట్టుబట్టుగా నిలబెట్టి శ్రీ యన్. వెంకటేశ్వరన్ పరిచయం చేశారు.

ఆ తరువాతి స్నాతకోపన్యాసములో డాక్టర్ శ్రీ మాలి ఇంకో ఇంత చెప్పారు. "ఇన్ని ఎత్తు ఎదో కారణములున్నవి రాలేకపోయాను. అందువల్ల నన్నపడింది పొకంటే నేనే. ఇప్పుడు రాగలిగినందుకు సంతోషముగా వుంది. నిరాశ ప్రతిజ్ఞాపత్రిలో చదువుతూ వుంటే నీకు హిందీ జ్ఞానము బాగా వున్నట్టు నాకు అర్థమైంది. ఈ నాడు ఒక విషయం చెప్పడంచేత సంతోషముగా వుంది. అది భారతి ప్రభుత్వము వారు దక్షిణ భారత హిందీ ప్రచార సభను, ప్రయాగ్‌లో హిందీ సాహిత్య సమ్మేళనను రాష్ట్రీయ జాతీయ సంస్థలుగా గుర్తించి పోషించాలని నిశ్చయించారు. ఈ సారి పార్లమెంటు సమావేశములో ఇందుకు అవసరమైన బిల్లును ప్రవేశపెడతాము. వారధిలో ఈ సభ చేస్తున్న పని చాలా ఉత్కృష్టము, పున్నతి పైనది. ఈ రోజులలో హిందీప్రచారము చాలకష్టమైనది. దక్షిణభారత హిందీప్రచార సభ ప్రచారకులు దీక్షతో ఆసక్తితో పని చేస్తూ వున్నారు.

ఇక్కడ పట్టభద్రులను చూస్తూ వుంటే సభ చేసిన కృషి తెలుస్తున్నది. దక్షిణాదివారు హిందీకి వ్యతిరేకులు అనేది నిజము గాదని ఇంగువలవ వ్యక్తమవుతున్నది. అభివారి కృషిఫలితముగా దక్షిణాదిహరంతా హిందీని నేర్చుకోగలరని నా ఆశ. అంతేగాక పురుషుల కంటే స్త్రీలు ఎక్కువగా హిందీని నేర్చుకుంటున్నారు. ఇది శుభసూచకము. ఇంగువలవ హిందీ ప్రచారము సులభమవుతుంది. బయట ప్రచారకులుగా నే గాక ఇంట్లో బిడ్డలకు హిందీ నేర్పే అవకాశము వుంటుంది. తిల్లలద్వారా భాషను నేర్చుకోవడము సులభము.

దేశ ఐక్యతకు హిందీ అవసరమైన విషయంలో భిన్న అభిప్రాయం లేదు. హిందీ ప్రచారము హిందీ ప్రాంతాల వారికంటే హిందీరాని ప్రాంతాలవారి ద్వారా జరగడము మంచిదని నాఅభిప్రాయం. అభ్యర్థి దక్షిణాదివారిపై అధికముగా వుంది!

దక్షిణ భారత హిందీ ప్రచారసభ దాదాపు 50 సంవత్సరాలుగా హిందీ ప్రచారం చేస్తున్నది. ఈ సంస్థను జాతీయసంస్థగా గుర్తించాలని నిశ్చయించాము. హిందీ ప్రచారము చాలా సమస్యాపూర్ణమైనది. ఈసమస్యను దేశ ఐకమత్య దృష్టితో చూడాలి. దేశములో ఒక సామాన్యభాష వుండటము చాలా అవసరం. అది అందరు సులభముగా మాట్లాడ గలిగేదిగా, అర్థము చేసుకోగల గల్గినదిగా, వ్యవహారాలు నడుపుకొనుటకు వీలైనదిగా వుండాలి. ఆ సౌలభ్యము హిందీకి వుంది. అందువలన హిందీప్రచారము జాతీయ కార్యక్రమం. జాతీయ ఏకీకృతిని పెంపొందించవలసిన బాధ్యత దక్షిణ భారత హిందీ ప్రచారసభపైన అధికముగా వున్నది.

హిందీ ప్రాంతీయ భాషలమధ్య స్పర్థ ఏమీ లేదు. హిందీ వికసిస్తే ప్రాంతీయ భాషలకు లాభిస్తుంది. ప్రాంతీయ భాషలు వికసిస్తే హిందీ వృద్ధిఅవుతుంది. ఈ రెండు ఒకదానికొకటి పూరకములగా వుంటాయి. ఈ దృష్టితో ఈ కార్యక్రమమును కొనసాగించాలి. ఈ రెండిటికి జరగడము వుండవలసిన అవసరంలేదు. దేశములో వర్తమాన పరిస్థితులనుబట్టి హిందీ కార్యక్రమము దుడుకుగా కాక సాగించవలసివుంది. ఇంగ్లీషు ప్రచారము కోసము దూరదేశములనుండి ఎంతడబ్బు వచ్చేవారు. ధనకాంక్షతో గాక పాశ్చాత్య సంస్కృతిని వ్యాపింపజేయుటకు వారు వచ్చేవారు. ఇంగ్లీషును ప్రచారము చేయడము అవసరమనుకున్నారు. దృష్టితో హిందీకోసముకూడా జనము కృషి చేయాలి. ప్రజల మనస్సు గ్రహించి, ప్రేమను దారగొని హిందీప్రచారమును చేయాలి కొద్దికొద్దిగా హిందీకి ఉచితస్థానము లభించవలదని నా విశ్వాసము.

ఈరోజులలో ప్రతికార్యక్రమము పణాళికాబద్ధముగా జరుగుతోంది. అందువలన సమీక్షణ రీతి హిందీ ప్రచారసభ హిందీ ప్రచారమునకు ఒక ప్రణాళికను తీయాలి. ఈ సభను చూస్తూవుంటే కొద్దికొద్దిగా అంతా హిందీ నేర్చుకుంటారనే ఆశకలుగుతోంది. హిందీ ద్వారా దేశంలో ఏకత్వము ఏర్పడుతుంది. ఏర్పాటుద్వారా దేశము అభివృద్ధి అయి ముందుకుపోతుంది. స్త్రీలు అధికముగా హిందీని నేర్చుకోవడము చాలాసంతోషం చేస్తోంది. సంతోషముగావుంది. పురుషులకంటే తమకర్తవ్యాన్ని గుర్తించారు. ఈ కార్యక్రమం జరుగుప్రదేశము తీరుతుంది. దేశ ఐకమత్యము కోసము హిందీ వికాసము అవసరమని గాంధీజీ చెప్పారు. ఆమాట ఈనాటికీ సత్యము.

సభ కార్యదర్శి తమ నివేదికలో వర్తమాన సంవత్సరం 1,33,372 మంది నుండి పరీక్షలకు దరఖాస్తులు అందాయనీ 1472 మంది డిగ్రీ పరీక్షలు వ్రాసినారని తెలియజేశారు. ఇందులో 611 ప్రథమ 4241 విశారద వ్యాసయినారు. 226 ప్రథమలో 1230 మంది విశారద వ్యాసయినవారు ముక్తము 1486 మంది ఇవాళ స్వయంగా పట్టములు స్వీకరించారు. ఇందులో 988 మంది స్త్రీలు వున్నారు. 3966 మంది పరోక్షముగా డిగ్రీ తీసుకున్నారు.

శ్రీ వున్నిత రాజగోపాలకృష్ణయ్య గారు వందన సమర్పణచేసిన తరువాత జాతీయగీతగానంతో ఉత్సవం ముగిసింది.

ఫ్రాన్సులో రహస్య ముఠా అక్కృత్యాలు

శ్రీ రోమాన్ ఫాజాన్స్

"ఆల్జీ సెక్రట్" అనే విద్యుత్ పటాల పాయింట్లో వీరు దీన్ని సమర్థవంతంగా వినియోగిస్తున్నారు.

వీరివి 30 శాఖలు ఒక్క అల్జీరియాలోనే ఉన్నాయని తెలుస్తోంది. 50 మంది దాకా వీరివాళ్ళు అక్కడ అయ్యారు. వీరిలో అధికంగా యితర ప్రాంతాలకు చెందినవారు పనిచేస్తుంటారు. వీరికి వీరి సానుభూతిపరులిచ్చే 80 డాలర్ల వరకే దాన శీలం ముడుతుంది.

పారిస్‌వల్ల విశ్వాసంగల ప్రెంచి పౌరులు కూడా వీరి సూచనలు పట్టుకోడం చాలా కష్టమంటారు. వీరికి బలంతంగానో, యిష్టంగానో ప్రెంచివారు, ముస్లిములు కూడా అండనిస్తారు. ఈమేధ్యనే ఒక అమెరికను నిపేరికి జెనరల్ సాలన్ యింటర్వ్యూ కూడా యిచ్చాడు. పాడు పెట్టబడిన ఒక యింటిలోకి ఒంటరిగా తీసుకొని వెళ్లబడిన రిచర్డ్ కాల్సెన్ అనే కొంబియా నిపేరికి, సాలన్ ఒంటరిగా పట్టగలు ఇంటర్వ్యూ యిచ్చాడు. 20 నిమిషాలపాటు ఆ యింటర్వ్యూ జరిగింది.

ఆ సమావేశంలో సాలన్ యిలా చెప్పారు. "అల్జీరియాలో స్థానిక ప్రభుత్వమే గనుక వస్తే అది కమ్యూనిస్టుల ప్రభుత్వం అవుతుంది. మేం ఎంతమాత్రం యిందుకు అంగీకరించము."

బాణే సాలన్ ఏం చెప్పేడు? ఏమన్నాడు అన్నది ముఖ్యం కాదు. అనలు పోలీసులచేత సదా తరుమబడుతూ ఉన్న వ్యక్తి పట్టగలు అంత సులువుగా యింటర్వ్యూ ఎలా యివ్వగలిగేడు. అదే ఆశ్చర్యం. మిగతా నాయకులు కూడా యిదేవిధంగా, సులువుగా, నిర్భయంగా తిరుగుతున్నారు.

మాజీ కర్నల్ గొడ్డార్డ్‌ను మొన్న ఒక పోలీసు లిటిల్‌మన్ రోడ్డుమీద చూసి కూడా ఒక పోలీసు అరెస్టు చేయలేక పోయాడు. అనక ఆ పోలీసే ఆనంగతి ఒప్పుకున్నాడు. అలాగే బోమేరీ దగ్గరి డిపో కానలా పోలీసులు కూడా, ట్రక్కునిండా పోతున్న మందుగుండు సామాను చూసీ చూడకుండా వదిలివేశారు. అంతేనా, యీ ముఠా బలం లెలియడానికి యిటీవల 900 పారాట్రూప్ కవాలు, మున్నగు పరికరాలు పట్టుబడ్డాయని చెబితే చాలు.

పోలీసులు మాత్రం పిల్లకి బలం తగ్గుతుందంటారుగాని అలాంటిదేమీ అగుపించడం లేదు. దీనికి అల్జీరియాలోనే మన్నుగా అండదండలున్నాయి. పారిస్ ప్రభుత్వం ప్రయత్నాలు మాత్రం కుంటువడేలా అది ప్రస్తుతానికి చేయగలిగింది.

రోజురోజుకీ లేలేది ఏమిటే అంటే, యీ ర. సే. వ్య. (యో. ఏ. ఎస్) భయాన్ని, భీతిని కలిగించి అందర్నీ హడలగొట్టిస్తున్నది. దీని వల్ల ముస్లింల మనస్సులూ ప్రెంచివారి మనస్సులూ కూడా విషపూరితా లయిపోతున్నాయి. (ఎఫ్. ఎస్. ఎస్.)

"నిర్దాక్షిణ్యంగా సవ రిస్తూ అటు డిగాలేను, ఇటు అల్జీరియానీ కూడా ఎదుర్కొనే రహస్య ముఠా ఫ్రాన్సులోవుంది వ్యాన కర్త వివులంగా రాస్తున్నది దానిగురించే. సం॥

రియా ఫ్రాంసులోనే ఉండేలా ప్రయత్నం చేస్తున్నారు. నిజానికి డిగాలే కూడా అరు సంవత్సరాలుగా సాగుతున్న యీ యుద్ధాన్ని అరికట్టాలనే చూస్తున్నాడు కాని అనలు కిటుకంతా యీ క్రింది విషయంలో ఉంది. పైన పేర్కొన్న అధికారులే అనలు డిగాలేను బలపర్చి నిలబెట్టారు. అతను వాళ్లను అణచివేశాడు. సైన్యాన్ని కూడా తగ్గించి దాని బలాన్ని తగ్గించేశాడు. అందుకు వారు కూడా డిగాలే అంటే గుర్రుగా ఉన్నారు.

సాలన్, శాల్లే, జెక్లర్ అనే ముగ్గురి నాయకత్వం క్రింద గత ఏప్రిల్‌లో తిరుగుబాటును నెయ్యానుకున్నారు గాని అది విఫలమైంది. శాల్లే, జెక్లర్‌లు దొరికిపోయారు. వాలాగేకు అతను లేకుండానే కోర్టులో వివరణ జరిపి మరణదండన వేశారు. అయితే అతగాడు యింకా నిక్షేపంగా బ్రతికి యీ రహస్య దండుకు నాయకత్వం వహిస్తూ ఉన్నాడు. పట్టుబోలేకనో, యిష్టంలేకనో ఇంతవరకూ అతన్ని ప్రెంచి భద్రతా సైన్యాలు వదిలేస్తున్నాయి.

అల్జీరియాలోని ఈ ముఠాకు దన వంతులైన జాతి, మత, ఆవేశపరులైన అధికార్లు, పౌరుల సహాయంతో అల్లర్లు సాగిస్తున్నది.

పారిస్, వీరలోని చాలా సైనిక దళాలను అల్జీరియా నుంచి పొమ్మని ఆదేశించినా చాలామంది సేన యీ ముఠా అండను దాక్కొన్నారు. ముఠా తన చర్యలు తాను సాగిస్తూనే ఉన్నది.

అల్జీరియాలోని యీ రహస్య ముఠా బలం యింతా అంతా అని చెప్పలవికాదు. మనుషు లెందరెంద ఉన్నారో చెప్పలేం కాని దాన్ని అంటిపెట్టుకున్నవారు మాత్రం నలుగురికి మూడు వంతున ప్రెంచి అధికార్లలోను, పౌర సిబ్బందిలోను ఉంటారు. అది నిస్సందేహం. అయితే వీరంతా వాలంటీర్లు కాదు గాని దాన్ని వీరంతా ఏదోవిధంగా బలపర్చుతే వుస్తారు.

ఈ రహస్య ముఠావారు, మిలటరీలోను, పోలీస్ శాఖలలోను, పౌరశాఖలలోనూ కూడా ఎలాగో చోటు చేసుకుని బోరబడి ఉన్నారు. సమ్మె చేయండనో, ప్రదర్శనలు చేయండనో సంకేతప్రదేశం వస్తే చాలు అరి అంటగానే పొదర్పించడే. అదీ వీరిశక్తి. వీరు రహస్య పోలీస్ రేడియో ప్రసారాలు కూడా చేస్తున్నారు.

లేఖలు

గ్రామోద్యోగుల ఉద్యమం ఇప్పుడు కాదు

ఆర్వా, గ్రామోద్యోగులు జనవరి ఒకటవ తేదీనుండి ప్రత్యక్షదర్శకు పూనుకోవలసినదే సహేతుకమైన చర్య యే అయినప్పటికీ, ఇప్పటో సమర్థింపలేకపోయినది. గ్రామోద్యోగులకు ప్రభుత్వం ముట్టచెప్పుతున్న ప్రతిఫలం అతి స్వల్పమైనా, వీరు వంశపారంపర్యవాహకులను చూచుకొని, మురియుచు, తమ తిమ్మబీరాలను గౌరవపదముగా పల్లెలలో ఘోషించుకొంటూవచ్చేవారు. అప్పటో గ్రామస్థులుకూడా తమ గ్రామ యజమానులుగా వీరిని గుర్తించి, కొయో, కసువో వీరికి ముట్టజెపుతూ, తద్వారా తమ తమ రాతికోతలు, వ్యవసాయాలు వారి పరంగా వదుపుకొనుచుండెడివారు. ఇప్పుడు కొలామగుణ్యముగా గ్రామోద్యోగులు వ్యాపారరంగములోజొరబడుట చేత ప్రతిఫలసాయపరం, బజార్లో అమ్ముటకు అయత్తపడుచుండుట చేతను, గ్రామోద్యోగులు తమ రాబడి పడిపోయినదని గుర్తెరిగి, కొలామగుణ్యముగా తమ జీవితాలు సుఖమయంగా సాగవాలంటే, తమకు తగిన జీవనభృతి ప్రభుత్వమునుండి పొందాలనే ఆరాటం ఎక్కువైనది.

ప్రభుత్వానికి గ్రామోద్యోగులు లేకపోతే ఎంతమంది రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లు, తహశీలుదార్లు, సబ్‌కలెక్టర్లు, కలెక్టర్లు నాకరివి న్యూ పరిపాలన నిమిత్తం భిన్నమైన పోతుంగనేది అందరూ ఎరిగిన విషయమే!

"స్వరాజ్య సాధనకు గ్రామోద్యోగులందరూ, తమ కనిలే కట్టలు విసర్జించి, సహాయనిరాకరణకు పూనుకుంటే, అతి త్వరలో స్వరాజ్యమును పొందవచ్చు" అన్న గాంధీజీ భాషణంలోని పత్యాన్ని ప్రభుత్వం గమనించుట ఈ సమయంలో చాలా అవసరం. రెవిన్యూ డిపార్టుమెంటు ఉద్యోగులుకన్న గ్రామోద్యోగులకు ప్రభుత్వానికి బలం. శిస్తులు లెక్కకట్టడం దగ్గరనుండి, శిస్తులు గైతులవద్ద నుండి వసూలు చేసి ప్రభుత్వ ఖజానాకు చేర్చేవరకు వారుపడే శ్రమ, కొయ్యతీక్ష, పికిక, ఓర్మి, రెవిన్యూ డిపార్టుమెంటుకే కాక యావత్తు ప్రభుత్వానికి అదనపు ప్రాయమైనది. దేశ పునర్నిర్మాణానికి, పల్లె సీమల అభివృద్ధి పట్టుగొమ్మ లే, ఆ పల్లెలలోని, ఏ ప్రదేశం ఎవరెస్టో, ఏ సెంబరుగూడా ఎవరిదో, ఏదిబంజరో, ఏది పొరంబోకో, అని ఎవరెవరి ఆక్రమణలలో నున్నవో, తెలుసుకొనుటకూ, ప్రభుత్వం విధించు ప్రతిపన్నుకు, చాలా సులభతరబుద్ధితో, అనిగాహ

షోంబేకి వెలెన్‌స్కీ మద్దతు

సాక్షం చూపగలమని సమితి కార్యదర్శికి రొడీషియా జాతీయపక్షం జాబు

అసాకా (ఉత్తర రొడీషియా), డిసెంబరు 29 :

కటంగా అధ్యక్షుడు షోంబేకి రొడీషియా ప్రధాని వెలెన్‌స్కీ మద్దతు వున్నదనేందుకు తిరుగులేని సాక్ష్యం తమవద్ద కలదని శ్రీ కెన్నెత్ కౌండా నాయకత్వానగల రొడీషియా ఐక్య జాతీయ స్వాతంత్ర్యపక్షం సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ ఢాంట్‌కు తెలియజేసింది.

ఇందుకు సంబంధించిన వివరాలు తెలిపేనిమిత్తం సమితి సర్వప్రతినిధి సభకు హాజరు అయేందుకు తమకు అనుమతి ఇవ్వవలసిందనీ, శ్రీ కౌండా గానీ, లేక ఫ్లాట్రీ కార్యవర్గంలోని మరొకరుగానీ న్యూయార్కు రావటానికి సిద్ధంగావున్నారనీ కూడా ఈవారీ శ్రీ ఢాంట్‌కు వ్రాసినట్లు కార్యదర్శి మెంజాబోనా చెప్పారు.

ఇదిలా వుండగా రొడీషియా ప్రధాని నేడు కటంగా పరిపాలనపై వున్న ఎన్నోలా ఇదుతున్నట్లు దక్షిణ రొడీషియా ముఖ్యపట్టణం సాలిస్బరీ నుంచి వార్త వచ్చింది. ఉత్తర రొడీషియానుంచి కటంగాకు సైనికసిబ్బందిని, ఆయుధసామగ్రి వెళ్ళకుండా నిరోధించేందుకు తీసుకొన్న చర్యలను స్వయంగా పరిశీలించేందుకే ఆయన అక్కడికి వెడుతున్నట్లు అధికార రీత్యా ప్రకటించబడింది.

గెరిలాయుద్ధం చేస్తామని కటంగామంత్రి బెదరింపు

కాంగో ప్రధానికి కటంగా అధ్యక్షునికీ సమాధానం కుదరకపోతే తాము గెరిల్లాయుద్ధానికి దిగుతారని కటంగా విదేశాంగమంత్రి కింబా రాత్రి బ్రస్సెల్స్‌లో అన్నారు.

నిన్న కటంగా ముఖ్యపట్టణం ఎలిజబెత్‌విల్లే శివారులో గనీ, తిరుగుతున్న సమితి సైనిక బృందంపై కటంగా సైనికులు కాల్పులు ప్రారంభించారు. సమితి సైనికులు ఎదురు కాల్పులు జరపగా కటంగావారు ఇద్దరు చనిపోయారు. ఒకరు గాయపడ్డారు. పైగా చాలా మంది పట్టుబడ్డారు. సమితి వారెవరికీ ఎట్టిహాని కలుగలేదు. వాటిల్లేదని ఒక అధికారి అన్నారు.

కటంగావారు మొన్న నిర్బంధించిన నలుగురు సమితి సైనికులను నిన్న విడిచిపెట్టారు. అందుకుబదులుగా సమితి ఆధీనంలో వుండిన 35 మంది కటంగా పోలీసులను వెడిచిపెట్టటం అయింది. రెడ్ క్రాస్ వారు ఈపరిణామాన్ని ఏర్పాటుచేశారు.

కాంగో సైనికోద్యోగులకు శిక్షణ

భారత ప్రభుత్వానికి సమితి అభ్యర్థన

కాంగో సైన్యానికి కావలసినఉద్యోగులను శిక్షణచేసేందుకు తగిన వారిని సమితి అప్పగిస్తానవుండి పనిచేయటానికి పంపవలసిందని సమితి భారత ప్రభుత్వాన్ని కొన్ని దేశాలను ఇప్పటికే కోరివుంటుందనీ, లేదా త్వరలో కోరుతుందనీ సమితి ప్రధాన కార్యాలయ వర్గాలద్వారా తెలిసింది.

మంచి కుశలురైన బోధకులు వచ్చేటట్టు జీతభత్యాలు మిందలైనవి చాలా ఆకర్షణంగా వుంటాయట. కాంగో జాతీయసేనలూ, భారత జాతీయసేనలూ ఎదుర్కొనే సమస్యలు ఒకేమాదిరివే నందున ఈ బోధకులు భారతదేశం నుంచి తేనే బాగుంటుందనే అభిప్రాయం వుంది.

కాంగో పార్లమెంటులో కటంగా ప్రతినిధులు

కాంగో పార్లమెంటు సమావేశం నిన్న లియోపాల్డ్‌విల్లేలో ప్రారంభమైంది. కటంగా ప్రతినిధులు ముగ్గురు హాజరైనారు. వారు ఇతర ప్రాంతాల వారితో కలిసి మెలిసి, హాయిలా హాయిలాగా మెలిగారు. కేంద్ర ప్రభుత్వాన్ని తృప్తిపరచటానికి తాము వచ్చారనీ, ఇకతమను కేంద్రప్రభుత్వం తృప్తిపరచవలసి వున్నదనీ వారిలో ఒకరు అన్నారు. కటంగా కోరుతున్నది కాన్ఫెడరేషన్‌కు ఇతోధిక అధికారాలు అనేవిధంగా ఇప్పటి రాజ్యాంగాన్ని మార్చాలనేనని ఆయన అన్నారు.

కాంగోనది పొంగు

విపరీతవర్షాలు కురిసినందువల్ల కాంగో నది చాలాచోట్ల పొంగి ఊళ్ళు మునిగిపోయింది. జనం ఇళ్ళూ వాకిళ్ళూవదలి పెట్టి సురక్షితప్రాంతాలకు పరుగులు పెట్టారు. కొన్నిచోట్ల విద్యుచ్ఛక్తి, టెలిఫోనుతీగలకు ఆటంకం కలిగింది. బాధితుల సహాయార్థం పనిచేయించేందుకు అమెరికా రాయబారి గుల్లియాన్ పదివేల డాలర్లకు ఒక చెక్కును నిన్న సమితి ప్రతినిధి స్టూరీలిన్నర్‌కు ఇచ్చారు. ఇదిప్రధాని అడోలా సమక్షంలోనే జరిగింది. కొడిపోయిన విద్యుత్తీగలను బాగుచేయడంలో తోడ్పడటానికి కూడా అమెరికా ముందుకు వచ్చింది.

టాష్కెంట్‌కు బ్రెజ్నేవ్ రాక

మాస్కో, డిసెంబరు 29: సోవియట్ అధ్యక్షుడు బ్రెజ్నేవ్ ఈ ఉదయం ఢిల్లీనుంచి మాస్కోకు బయలుదేరి, టాష్కెంట్ చేరినట్లు సోవియట్ వార్తా సంస్థ టాస్ ప్రకటించింది.

గోవాపై చర్యకు కారణాలు

విలేఖరుల గోష్ఠిలో నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 29. గోవా సమస్య శాంతియుత పరిష్కారానికి అమెరికా చేసిన సూచనను పోర్చుగల్ తిరస్కరించినమీదటే చర్య జరిపినట్లు ప్రధాని నిన్న విలేఖరుల గోష్ఠిలో వివరిస్తూ ఇలా తెలిపారు:

పరిస్థితి విషమిస్తుండినది. ఈరకమైన ఏ చర్య అయినా వెంటనే తీసుకోవాలి. తీసుకోదలచిన చర్యను ఒకసారి వాయిదా వేసినతరువాత పరిస్థితి యిది. కాని అమెరికా కోరినందువల్ల, శాంతియుత పరిష్కారానికి ఏమాత్రము అవకాశమున్నా ఉపయోగించుకుందామనే ఆలోచనతో చర్యతీసుకోవడాన్ని మళ్ళీ వాయిదా వేసుకున్నాము. కాని ఒకటి రెండుదినాల తరువాత తమ సూచనకు పోర్చుగల్ విముఖతగూపినదని అమెరికా ప్రభుత్వం భారత్‌కు తెలియజేసింది. అమెరికా ప్రభుత్వ సూచనను పోర్చుగల్ అంగీకరించలేదు. ఈ సూచనను అమెరికా ఎప్పుడు ఎలా చేశారో మనకు తెలియదు. గోవా పోర్చుగల్ రాష్ట్రాలలో ఒక భాగమే నని దాన్ని పోర్చుగీసులు పునరుద్ఘాటించారు. అంతటితో ఆ విషయం ముగిసింది. చర్యతీసుకోవడాన్ని మనం రెండుసార్లువాయిదా వేశాము. చర్యకు మూడవ పాక్షికతేదీ నిర్ణయించవలసి వుండినది. సంఘటనల పరిణామవల్ల తప్పనిసరిగా చర్యకు తేది నిర్ణయించబడినది. పరిస్థితి మరింత క్లిష్టమైనది.

తరువాత శ్రీ నెహ్రూ సమితి తాత్కాలిక ప్రధాన కార్యదర్శి డిశంబరు 15 న ఉభయదేశాలకు పంపిన సందేశాన్ని చదివి వినిపించారు: సమితి నియమావళి, సర్వ ప్రతినిధి సభి తీర్మానాల ప్రకారం వెంటనే సంప్రతింపులు ప్రారంభించవలసిందిగా సమితి ప్రధాన కార్యదర్శికి ఉథాంట్ కోరారు. పోర్చుగల్ సమితి నియమావళిని, సర్వప్రతినిధి సభ తీర్మానాలను అడ్డదారిగా ఉల్లంఘించినదనీ, యింతవరకు భారత్ చేసిన విజ్ఞప్తులన్నిటిని నిరాకరించిందని భారత్ శ్రీ ఊథాంట్‌కు సమాధానమిచ్చింది. గోవా పోర్చుగీసు భూభాగంలో ఒక ప్రాంతమని, భారత పోర్చుగీసు భూభాగాలు ఒకదానిప్రక్క ఒకటి ఉన్నవనే ప్రాతిపదికపై మాత్రమే సంప్రతింపు చేయడానికి తాము సిద్ధంగా వున్నామని పోర్చుగల్ జవాబుపంపింది. సమితి తీర్మానాలకు లోబడి సంప్రతింపేందుకు తాము సిద్ధపడలేదని పోర్చుగీసులు చెప్పారు. గనుక సమితి ప్రధాన కార్యదర్శి చూపేందుకు ప్రయత్నించినమార్గాన్ని పోర్చుగీసు ప్రభుత్వం మన్నించలేదని. నేను యింకేమి చేయగలను? అని సమితి ప్రధాన కార్యదర్శి అన్నారు.

డిశంబర్ 17 వ తేదీ మధ్యాహ్నం అస్పష్టమైన అమెరికా సందేశాన్ని వాషింగ్టన్ నుండి మన రాయబారి పంపారు. 6 నెలలు సైనిక చర్య తీసుకొనకుండా వుంటానని భారత ప్రధాని ప్రకటిస్తే, గోవా సమస్యా పరిష్కారమార్గాలను రూపొందించేందుకు ప్రయత్నిస్తామనే హామీని కొన్ని రాజ్యాలనుండి తాము పొందగలమని అమెరికా ప్రభుత్వం సూచించింది. ఇదే ఆ సందేశం ఈ సమస్యా పరిష్కారానికి సహాయపడటానికి అమెరికా చూపిన ఆతురతికు మేము చాలా సంతోషించాము. కాని అది అస్పష్టమైన సందేశము. ఇతర రాజ్యాలనడంలో బహుశా బ్రిటన్‌తో కలసి పోర్చుగల్ పైపతి డి లేదమ్మ. ఇమిచేసేది అందులో స్పష్టంగాలేదు. తరువాతి త్వరలోనే న్యూఢిల్లీలోని అమెరికా రాయబారి కూడా అలాంటి సందేశాన్నే అందజేశారు. ఈ సందేశాన్ని తనకు అందజేసిన అమెరికా అధికారి పోర్చుగల్ ధోరణిలో ఏ మాత్రం మార్పురాదని కుంటున్నానని, ఏమంతి ఫలితముండదనే అభిప్రాయాన్ని వెలిబుచ్చాడని వాషింగ్టన్‌లోని మన రాయబారి ఆ సందేశం వెంటనే తెలుపారు. అమెరికా సందేశము అస్పష్టంగా వున్నామేము సంతోషించాము. గోవా పోర్చుగల్ రాష్ట్రమంటూ అమెరికా సూచనను పోర్చుగల్ ఒకసారి నిరాకరించిన తరువాత 17 వ తేదీ సాయంత్రం యిదంతా జరిగింది. వాస్తవంలో ఈ సందేశం మాకు చాలా ఆలస్యంగా అందింది. అప్పుడు ప్రారంభించినచర్యను మార్చుకోవడం అసాధ్యము. డిశంబర్ 17 వ తేదీ రాత్రి భారత సైన్యాలు గోవాలోకి నడిచాయి. అప్పటికాలా ఏమాత్రముఆస్కారముండినజర్యనుఉపసంహరించుకునేందుకు పాయశిక్షులు ప్రయత్నించివుండుము ఎదోఒక విధంగా ఉద్రేకం విరుచుకపడి అన్ని వైపులా అలర్జను ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

గోవాపై శరవేగంతో సాగిన పోరాటం సమీక్ష

పారాట్రూపర్ల శక్తియుక్తులు గోవా దగ్ధంకాకుండా కాపాడిన వైనం

పాంజిమ్, డిసెంబర్ 27 :

గోవాను సర్వనాశనం చేసేందుకై పోర్చుగీస్‌వారు పెట్టి పుంచుకొన్న పథకాలను అద్భుతవేగము, శక్తి, పటిమ, యుక్తికల భారత పటాలాలు పారాట్రూపర్‌లు విఫలం చేసినవని, ఇవి మట్టపి ప్రారంభించిన 16 గంటలలోనే గోవా రాజధాని పాంజిమ్ శివార్లు చేరడంతో నలసపాలకుల యోచనలన్నీ వ్యర్థమైపోయినవని గోవాపై చర్యను కళ్లారా చూచిన ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేఖరి వ్రాస్తున్నారు.

భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించినమీదట 1947 లో శ్రీ తిజల్ శ్రీతు పుపై విజయం, పురాణాలలోని ఒక వీరునిపేరు యిది] స్మరణ చిహ్నంగా నెలకొల్పిన పారాచూట్ పటాలం ఎంతటి పటిమతో, వేగంతో గోవా ఆక్రమణను సహాయపడినదీ చూస్తే ఎంతటి సైనిక ప్రవీణులకైనా అబ్బురం కలగక మానదు. సమరంలో విజయానికి వేగము, పురోగమనశక్తి ప్రధానమని శ్రీతిజల్ సిద్ధాంతం. దానిని మన పారాచూట్ పటాలాలు అక్షరాలా నిరూపించినవి.

పారాట్రూపర్ లను విమానాలనుంచి దించకపోయినా, వారు కొండలు, వాగులు, ఇంకా అనేక అవరోధాలు ఒక్కరోజులో దాటారు. 50 మైళ్ళకు పైగా వారు ప్రయాణించారు. అందులో అధికభాగం కాలినడకన వచ్చినది. మాయాలేని బరువు వీపుపై వేసుకొని ఎత్తైట్ లను మించిన వేగంతో వారు పరుగిడారు. వారికి బ్రిగేడియర్ అరత్ సింగ్ నాయకుడు. డిసెంబర్ 18 వ తేదీ సంధ్యవేళ వాగు పాంజిమ్ సింహద్వారము చేరి, తిలుపు తెరచి పోర్చుగీసువారిని "మీ కాలం తీరింది. ఇక గోవా గడప దాటండి"అని హెచ్చరించేశారు. పదిగోజులైనా భారతి పటాలాలతో పోరాడగలమనే ధైర్యంతో వున్న పోర్చుగీసువారా ఆదిరిపడిఅస్త్రసన్యాసం చేశారు.

ఆరోజు ఏడుగంటలకు గోవా సైనిక చర్య సారథి లెఫ్టినెంట్ జనరల్ చౌధురి బెల్గామ్‌నుంచి హెలికాప్టర్‌లో భారతిపటాలాల విజయప్రవేశ సందర్భానికై పాంజిమ్ వచ్చారు. పాంజిమ్‌కు కొద్దిమైళ్ళ దూరంలోవున్న బాంబా స్టెరిమాద్ది ఆయన హెలికాప్టర్ దిగింది.

భారతిపటాలాల విజయప్రవేశానికి ఆయన చేరిన వేళారు. ఇంత శీఘ్ర విజయం ఆయనకే ఆశ్చర్యచకితులను చేసింది. జీపులో పాంజిమ్‌లోకివెళ్ళారు. ప్రజలు అత్యద్భుత సంతోష సంరంభాలతో ఆయనకు స్వాగతమిచ్చారు.

"మేము నెహ్రూజీని చూడాలి. ఎప్పుడువస్తారు?" అని వందలాదిప్రజలు పలుసార్లు సేనానిని ప్రశ్నించారు.

పోర్చుగీస్ వారు అసలు ప్రతిఘటించనేలేదనడం పొరపాటు. వారు ఎదురు పోరాడారు. అయితే వారి ప్రతిఘటనపై భారతి విజయగర్జం వల్లేరుపై పాగి పట్టుపోయింది.

పోర్చుగీసువారువిద్రోహానికివోడిగట్టిన సందర్భాలుకూడా వున్నవి. అగడా కోటవద్ద శ్వేతజెండా పతాకం చూపి లోపలకు వచ్చిన ఇద్దరు భారతీయ సైనికాధికారులపై తుపాకీపేల్చి చంపారు.

గోవాపై దండయాత్రలో ముఖ్యాంశం విజయం కావేకాదు; కాలం ప్రధానమైనది. గంటలలో విజయం సాధించకలిగారు. కొద్దిగంటలు ఆలస్యమైనా గోవా భస్మమయ్యేది. పోర్చుగీస్ వారు నగరాలను, పట్టణాలను ప్రేల్చి, కాల్చి, సర్వం దహనం చెయ్యదలచారు. భారతి వీరుల అద్భుత వేగము, పటిమ ఆ కుయుక్తులను భగ్నంచేసింది. భారతి సాహసులు గోవాను గోవాగానేమిగిలించగలిగారు; కలుపుకోగలిగారు.

పాంసే చివరిరోజులు లాగా పోర్చుగీసు వారు సంక్షుభితస్థితిలో పిక్కబలం చూపవలసి వచ్చింది.

భారత వీరసైనికులు వంతెనలువిధ్వంసమై వాహనాలు పోవీలులేకపోతే ప్రవాహాలు దాటారు; గుట్టలుఎక్కారు; అడవిపొదలలో సైనికులు అనుకొన్న వేళకు గోవా చేరి భారతిమాతిఒడిని సురక్షిత గోవా శిఖరమును చేర్చి ధన్యులైనారు.

డాక్టర్ ఎలెల్ కొలాకో భారత రాష్ట్రపతి ఎడల భక్తి ప్రపత్తులు చెల్లిస్తూ ప్రమాణం చేశారనీ, ఆయనకు తిరిగి ప్రభుత్వోద్యోగం ఇచ్చారనీ నేడిక్కడ అధికారప్రకటన వెలువడింది.

డా॥కొలాకో పోర్చుగీసు వారి మాయాంలో ఆక్రమించినలాంటిప్రధాన పదవినే తిరిగి ఆయనకు ఇవ్వటానికి గవర్నర్ కౌండెత్ అంగీకరించారు.

మాజీ గవర్నర్ జనరల్ భార్య లిస్బన్ ప్రయాణం

మాజీ గోవా గవర్నర్ జనరల్ భార్యను తనఇంట్లో దాచిపెట్టి ఆ విషయాన్ని భారత అధికారులకు తెలియపరచ నందుకు శ్రీ కొలాకో సైనిక గవర్నర్ శ్రీ కౌండెత్‌కు ఐచ్ఛికంగా క్షమార్పణ చెప్పుకున్నారు. ఈ క్షమార్పణను శ్రీ కౌండెత్ అంగీకరించారు.

శ్రీ కొలాకో గోవన్ జాతీయుడు.

మాజీ గోవా గవర్నర్ జనరల్ భార్య శ్రీమతి డిసిల్వాను డిసెంబర్ 30 వ తేదీన లిస్బన్‌కు పంపుతున్నారు. ఈమెవెంట ఒక పోర్చుగీసు డాక్టరు, ఒక పోర్చుగీసు సేవికకూడ వెళ్తున్నారు.

తనభార్యను లిస్బన్‌కు పంపటానికి అనుమతిఇచ్చిన భారతి ప్రభుత్వచర్య అత్యంతి సంతృప్తి కలిగించిందని మాజీ గవర్నర్ జనరల్ అన్నారు.

శ్రీమతిడిసిల్వాను ప్రత్యేక విమానంలో బొంబాయి తీసుకొనివెళ్లి అక్కడినుండి ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్ విమానంలో జెనీవా చేరుస్తారు. అక్కడ నుండి ఆమె ఒక స్విస్ విమానంలో లిస్బన్ చేరుకుంటుంది. ఈ ప్రయాణానికయ్యే ఖర్చు భారత ప్రభుత్వమే భరిస్తున్నది. మాజీ గోవా గవర్నర్ జనరల్ మాత్రం నిర్బంధంలోనే ఉంటారు.

గోవాలో భారతి సేవల కార్యక్రమానికి సంబంధించిన వివరాలన్నీ సేకరించే విషయం ఇక్కడి అధికార్లు ఆలోచిస్తున్నారు.

ఇనుము, తదితర ఘనిజాల గనులలో పని మామూలు గా జరుగుతున్నది. అయితే కొనుగోలుచేసే దేశాలకు భారతిదేశానికిమధ్య చెల్లింపుల విషయంలో ఒడంబడిక జరుగవలసి ఉన్నందున ఎగుమతులకు కొంత ఆటంకం కలుగుతున్నది.

తినిఖీ కేంద్రాలవద్ద తిమను గురించి సంతృప్తికరమైన వివరాలు అందించగల గోవనులందరూ గోవాలో ప్రవేశించవచ్చునని సైనిక గవర్నర్ ప్రత్యేక సలహాదారు శ్రీ హాండూ అన్నారు. గోవాను సందర్శించగోరే గోవ చేతిరులు కార్వార్, బెల్గాం, రత్నగిరి జిల్లా మేజిస్ట్రేటులనుండి అనుమతి పత్రాలు తెచ్చుకోవలసి ఉంటుంది.

త్రుతీయ ప్రణాళిక తొలి ఏడాది ఖర్చు

ఆంధ్రకు కేంద్రం ఇచ్చే మొత్తం రు 29 కోట్లనుంచి 21 కోటుకు హెచ్చింపు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి) హైదరాబాద్, డిసెంబరు 29 :

తృతీయ ప్రణాళికక్రింద మొదటి సంవత్సరం కేటాయింపు రు 48 కోట్లలో కేంద్రము ఇచ్చే వాటాను 29 నుండి 31 కోట్ల రూపాయలకు హెచ్చించారు.

కేంద్రము ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చే వాటాను 38 కోట్లకు హెచ్చరించవలసిందిగా కొంతకాలంక్రిందట రాష్ట్రప్రభుత్వము చేసిన విన్నపము ఫలితముగా ఈ పని జరిగినట్టు ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేడు విలేఖరులతో చెప్పారు.

రెండవ సంవత్సరములో కేంద్రము ఇవ్వవలసిన వాటా విషయంలో రాష్ట్ర ప్రభుత్వము ఈ మొత్తమును 38 నుండి 38 కోట్లకు హెచ్చించి ప్రణాళిక మొత్తమును 50 నుండి 53 కోట్లుగా ఏర్పాటు చేయవలసిందని రాష్ట్ర ప్రభుత్వము కోరింది. ఈ విషయమై ఇంకా ఏమీ తేలలేదని ప్రభుత్వ ప్రతినిధి నేడు తెలియజేశారు. లర్కిక విచారణ సంఘంవారి సిఫార్సులకోసము ప్లానింగ్ కమిషనర్ ఎదురు చూస్తున్నారు. వారి సిఫార్సులు అందిన తరువాత ఈ విషయమై నిర్ణయాలు చేస్తారు.

వర్తమాన సంవత్సరం ప్రణాళికా కార్యక్రమం అమలు సంతృప్తికరముగా వున్నదనీ, ఇంతవరకు కేటాయించిన మొత్తంలో 45% ఖర్చు అయిందనీ సంవత్సరాంతమునకు మొత్తము రు 48 కోట్లు పూర్తి కాగలదని ఆ ప్రతినిధి తెలియజేశారు.

కొత్తగూడెంలో 100 మెగావాట్లథర్మల్ కేంద్రాలు

ప్రపంచబ్యాంకు సలహా ననుసరించి రామగుండములో 60 మెగావాట్ల థర్మల్ కేంద్రాలు రెంటికిబదులు కొత్తగూడెంలో 100 మెగావాట్ల థర్మల్ కేంద్రాలు రెంటిని ప్రారంభించడానికి రాష్ట్ర ప్రభుత్వము వాగ్దానంచేశారని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేడు పత్రికా ప్రతినిధులతో చెప్పారు.

పరికరాలు నగ్గరాల సరఫరా నిమిత్తము 9 కోట్ల 20 లక్షల రూపాయలు విదేశీద్రవ్య రూపములో అప్పు ఇవ్వడానికి ప్రపంచబ్యాంకు ఈ విషయాన్ని ప్రణాళికా సంఘానికి తెలియజేశారని, ఇకవారు నిర్ణయం చేయవలసి వుంటుందనీ ఆయన అన్నారు. కొత్తగూడెంలో రెండు కేంద్రాలవలనఎక్కువ ప్రయోజనము వుంటుందని ప్రపంచబ్యాంకువారు భావిస్తున్నట్లు తెలియజేశారు.

సూర్యాపేటలో సభలపై నిషేధం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 29 : సూర్యాపేటలో సభలను ఊరేగింపులను నిషేధిస్తూ పోలీసుడిప్యూటీ సూపరింటెండెంటు జారీచేసిన వుత్తర్వులకు అనుమతి తెలుపుతూ ప్రతిపక్ష నాయకుడు శ్రీ పి. సుందరయ్య పోలీసు ఇన్‌స్పెక్టరు జనరలకు తంతిపంచారు.

శాసనసభలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలకు ఈవర్య విరుద్ధముగా వుందని అతంతి వార్తలో శ్రీ సుందరయ్య తెలియజేశారు.

కంపౌండరు విడుదల

సరోజినీదేవి ఆస్పత్రి కేసులో సిటీమేజిస్ట్రేటు తీర్పు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెం 27 : సరోజినీదేవి ఆస్పత్రిలో జూలైలో అబ్దుల్ రజాక్ ఫరూకీ అనే కంపౌండరు క్షేత్రగోగులకు ఇచ్చిన మందులవల్ల 85 ఏండ్ల వృద్ధుడొకాయిరెడ్డి మరణించారు. మరో 13 మంది స్పృహ కోల్పోయారు. పోలీసులు అతను తయారుచేసిన మందు మాత్రలేదును మందువంగుక నిమిత్తాయికి అందుకుందని అందువల్ల ఈ ప్రమాదం సంభవించిందనీ ఆరోపిస్తూ నేరం కాబట్టలచేసి విచారణకు నిలబెట్టారు.

విచారణ సిటీ మేజిస్ట్రేటు ఈ నేరం నిచారించి, ఆరోపణ బుజువుకాలేదంటూ అతన్ని విడుదల చేయవలసిందిగా నిన్న ఆదేశించారు.

ఈ గోగులంతా డాక్టరు శ్రీ రామచందర్ వద్ద చికిత్స పొందుతున్నారు.

దక్షిణ వియత్‌నాం

మలయా ఆయుధ సహాయ

—ప్రధాని రహిమాన్ హా

కౌలాలంపూరు, డిసెం 27: కమ్యూనిస్టు తిరుగుబాటును అణచివేయడానికి తమవద్దగల ఆయుధాలన్నిటినీ దక్షిణ వియత్నాంకు అప్పగిస్తామని, అవసరమయితే ఇతరదేశాలనుంచి కొనుగోలు చేసి అయినా సరే ఇస్తామని మలయా ప్రధాని శ్రీ తుంకు అబ్దుల్ రహిమాన్ నేడు బాంగ్‌కాంక్ నుంచి తిరిగి రాగానే విమానాశ్రయంవద్ద విలేఖరులతో చెప్పారు. వియత్నాంలో శాంతి సుస్థితిలను నాశనం చేయడానికి కమ్యూనిస్టులు సర్వప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ఆగ్నేయాసియా సంస్థ ప్రస్తావిస్తూ థాయిలాండ్, ఫిలిప్పైన్సు, మలయా, విదేశ మంత్రులు ముగ్గురూ మరోసారి ఇక్కడ సమావేశం కాగల అవకాశం వున్నదన్నారు.

గోవాపై త్వరలో సాలజార్ ప్రకటన

లిస్బన్, డిసెంబరు 28 : పోర్చుగల్లు ప్రధాని ఆంటోనియాడి ఆలివిరీరా సాలజార్ జనవరి 8. న పార్లమెంటు సమావేశమైనప్పుడు గోవా గురించి లాంఛనంగా ఒక ప్రకటన చేస్తారని నిన్న అధికారిత్యా వెల్లడించారు.

గోవాపై చర్య సమితికే బలం

మీనన్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 27: భారతదేశంలోని కొన్ని ప్రాంతాలలో పోర్చుగీసు బలప పాలనను అంతమొందించి స్వాతంత్ర్యం సీమను విస్తరించడం ఐక్యరాజ్య సమితికి బలమిచ్చేదే కాని, దాని బలం తగ్గించేదిమటుకు కాదని రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణ మీనన్ నేడిక్కడ న్యూఢిల్లీ విద్యార్థుల, ఉపాధ్యాయుల సమావేశంలో ప్రసంగిస్తూ విశద పరిచారు.

ఐక్యరాజ్య సమితిలో ఆసియా, ఆఫ్రికాలకు, పూర్వపు బలప ప్రాంత వర్గాలకు చెందినవారు గోవా, డయ్యూ డామన్‌లలో బలప పాలనను అంతమొందించడం పట్ల భయాందోళనలను వ్యక్తపరుస్తున్నారని శ్రీ మీనన్ చెప్పి పైవిధంగా అన్నారు.

గోవా విలీనాన్ని సమితి చరమదశకు ప్రారంభదశగా వారు వర్ణించడం గురించి రక్షణమంత్రి ప్రస్తావించి, అదినిజమైనా భారతదేశమే అవుతుందని అయితే వారి ఆరోపణలు యదార్థమైనవి కావని అన్నారు.

"స్వాతంత్ర్య సీమ విస్తరణ సమితిని బలహీనం చెయ్యకపోగా, శక్తివంతం చేస్తుంది" అని అన్నారు.

జాతీయ సమైక్యతా కాంక్షను స్వాతంత్ర్యేచ్ఛను అణచి వెయ్యడం ఎవ్వరి తరమూ లేదన్నారు.

పోర్చుగీసువారి దురాక్రమణ చర్యలు పెచ్చు పెరిగిపోతుంటే ప్రజల వ్యథలు ఇతోధిక మౌతూవుంటే భారత్ చూస్తూ ఊరుకొనలేదని, విదేశ పెత్తనాన్ని అంత మొందించడంలో గోవా ప్రజలకు సహాయపడక తప్పదని తెలియజేశారు.

గోవా విమోచనాన్ని మొత్తం ప్రపంచం హర్షిస్తున్నదంటూ, భారత్ తన విదేశీ నీతిని తుచ. తప్పకుండా పాటిస్తుందని, వివాదాలను శాంతియుతంగా పరిష్కరించ యత్నిస్తుందని స్పష్ట పరిచారు.

బలప పాలనను వ్యతిరేకించడం ద్వారా కాని, జాతి విచక్షణను దుయ్యబట్టడం ద్వారా కాని, ఐక్యరాజ్య సమితి ప్రణాళికను అక్షరాలా కాని, ఆచరణలో కాని భారత్ అతిక్రమించలేదని గుర్తించడం, గమనించడం మంచిదని సలహా యిచ్చారు.

రిక్షావాళ్ళను కొట్టినందుకు రెండునెలలు కఠిన శిక్ష

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 27 :— ఇద్దరు రిక్షావాళ్ళపై చేయిచేసుకున్న నేరానికి శేంకర్ జీ, వెంకటరెడ్డి, మరి ముగ్గురు ముద్దాయిలకు రెండేసి టిమేజిస్ట్రేటు శ్రీ డి. వి. జగన్నాథరావు ఒక్కొక్కరికి రెండు నెలల కఠినశిక్ష విధించారు.

ప్రాసిక్యూషన్ వారికథనం ప్రకారం నిందితులకు ఒక రిక్షా డ్రైవరుతో ఘర్షణ విషయంలో పేచీవచ్చి అతణ్ణి కొట్టారు. ఇంతలో మరో రిక్షా డ్రైవరు జోక్యం కల్పించుకోగా అతణ్ణి కూడ కొట్టారు. అంతట రెండవ రిక్షావాడు పారిపోయాడు. ఆతరువాత నిందితులు రిక్షావాని గృహంలో ప్రవేశించి ఆడువారిపైన కూడ చేయి చేసుకున్నారు. సహాయానికి పిలువనంపగా వచ్చిన పోలీసులు నిందితులు రక్షణగా నిలిచినట్టు ఫిర్యాదు చేశారు. ఈ సంఘటన గత జనవరి 7 వ తేదీన జరిగింది.

రాజభవనం వార్తలు

హైదరాబాద్, డిసెంబరు 28 : శాసనసభ్యుడు శ్రీ వి. రామచంద్రరావు, మరొకరు ఇవాళ ఉదయం గవర్నరును కలుసుకున్నారు.

సాయంత్రం గవర్నరు, శ్రీమతి లలితోపచార్ కృష్ణా, గుంటూరుజిల్లాల పర్యటనకు బయలుదేరి వెళ్లారు. వారు తిరుపతికూడా దర్శిస్తారు.

నిన్నఉదయం హాలాబా హఫీజ్ రహమాన్ యం. పి. గవర్నరును కలుసుకున్నారు. సాయంత్రంగవర్నరును బొంబాయిలో యుగోస్లావ్ రాయబారివారి భార్య కలుసుకున్నారు. శ్రీమతి లలితోపచార్ వారీసు భారీ సంఘం కార్యవర్గ సమావేశానికి అధ్యక్షత వహించారు.

జనవరి 11 నుంచి రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం

జిల్లా, జిల్లాకు నాయకుల నియామకం: ప్రదేశ్ కాంగ్రెస్ నిర్ణయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 28 : రాష్ట్రంలో ఇరవై జిల్లాలలో 1962 జనవరి 11 నుండి ఎన్నికల ప్రచారమును ఉధృతముగా సాగించాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంఘము వారు నిశ్చయించారు.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పల్లంరాజు జిల్లాకాంగ్రెసు సంఘాలకు ఒక పరిపత్రిమ జారీచేస్తూ ఎన్నికల ప్రచార ప్రారంభదినమునకు జిల్లాలలోఅంతటి నుంచీ జనసందోహాన్ని సమీకరించుటకు కృషిచేయాలని కోరారు. ఆరోజున ఉదయం ప్రభాత ఫేరీలు, పతాకారోహణ, బడిపిల్లలకు మిఠాయిపంపిణీ, జిల్లా కార్యకర్తల సమావేశము కార్యక్రమంగా సూచించారు. ఎన్నికల ప్రచార ఉపక్రమణోత్సవము సాయంత్రము బహిరంగసభతో సమాప్తమవుతుంది. కృష్ణాజిల్లాలో మినహా ఈ ప్రారంభోత్సవాలు జిల్లా కేంద్రపట్టణములలో జరుగుతాయి. కృష్ణాజిల్లాకు సంబంధించిన వుత్సవాలు విజయవాడలో జరుగుతాయి.

కాంగ్రెసు అభ్యర్థులందరు ఆయా జిల్లాలలో సమావేశాలకు హాజరయ్యేట్టు చూడవలసిందిగా జిల్లా కాంగ్రెసు సంఘాలను ప్రదేశ్ కాంగ్రెసు సంఘం ఆదేశించింది.

జనవరి 11 వ తేదీన మంత్రులు, కాంగ్రెసు నాయకులు ఈ క్రింది కార్యక్రమంప్రకారం ఎన్నికల ప్రచార ప్రారంభోత్సవాల్లో పాల్గొంటారు.

శ్రీకాకుళము: రాజా జి. రామేశ్వరరావు యం. పి., విశాఖపట్నం: ఆరోగ్యశాఖమంత్రి శ్రీ పి. వి. జి. రాజు; తూర్పు గోదావరి: విద్యామంత్రి శ్రీ పట్టాభి రామారావు పశ్చిమ గోదావరి: శ్రీ కల్లూరు సుబ్బారావు; కృష్ణా జిల్లా: శ్రీయుతులు అల్లూరి సత్యనారాయణరాజు కొసు బ

వరాసు ర్తలు

అహింసాయుత శాంతి: కామకోటి పీఠాధిపతి వచన

మద్రాస్, డిసెంబరు 26: అహింసాయుత శాంతికిగాను వచ్చేమకర సంక్రాంతినుండి ఫిబ్రవరి 6 వరకు దేవాలయాలు లేదా స్వగృహాలలో ముత్తుస్వామి దీక్షితార్ రచించిన 'నవగ్రహ కీర్తనలను' గానము చేస్తూ వుండవలసిందిగా కర్నాటక సంగీత విద్వాంసులకు కంచికామకోటి పీఠాధిపతి సలహా ఇచ్చారు.

దేశీయ వైద్యకళాశాల జులైనుండి ప్రారంభం

దేశీయ వైద్యములో విద్యార్థులను డిగ్రీ తరగతికి తయారుచేసే నిమిత్తము 1962 విద్యాసంవత్సరము (జూన్-జులై) నుండి కళాశాలను ప్రారంభించాలని మద్రాస్ ప్రభుత్వము వారు నిశ్చయించారు. నేడు సచివాలయంలో ప్రవీణుల సంఘం సమావేశానంతరం ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ మాణిక్యవేలు ఈ విషయాన్ని వెల్లడించి డిగ్రీ తరగతికిపాఠ్యక్రమంతయారుచేయుటకు కొత్త సంఘం ఏర్పడగలదని చెప్పారు.

శ్రీ ప్రకాశం జాతీయ సేవా సంఘం

శ్రీ ప్రకాశం జాతీయ సేవా సంఘం (84 వ సర్కిల్ వాడియానగర్) సర్వ సభ్యులు సోమవారం శ్రీ కె. జయరాం అధ్యక్షతన సమావేశమై శ్రీ యం. ఆదినారాయణులు అధ్యక్షులుగా ఎన్నుకున్నారు.

శ్రీ పి. జయరాం (ఉపాధ్యక్షులు) శ్రీ బి. నాగరాజ్ (కార్యదర్శి), శ్రీ బి. అప్పలకొండయ్య (కోశాధికారి)గా ఎన్నికైనారు.

గోవా విముక్తికి భారత ప్రభుత్వము తీసుకున్న చర్యను శ్లాఘించారు.

కుమారి శ్రీమణి నృత్య ప్రదర్శనము

మద్రాసు, డిశంబరు 26: శ్రీ త్యాగబ్రహ్మగాన సభవారి ఆధ్వర్యమున గత సాయంత్రం వాణీమహాల్ (త్యాగరాయనగర్)లో కుమారి శ్రీమణి సంప్రదాయ సిద్ధములైన భారతీయ నృత్యాలను చక్కగా ప్రదర్శించారు. ధని సమీరేయమూనాతీలేఖన్న అష్టపది నృత్యాభినయము, మోహినీ లాస్యము ప్రేక్షకులు కుమారి శ్రీమణి 10.11 రకాల నృత్యాలను ప్రదర్శించారు.

ములకనాడుసభ రజతోత్సవము

మద్రాస్, డిసెంబరు 26: అళ్వాగుపేటలోని ఎతిరాజ కల్యాణనిలయంలో డిశంబరు 24, 25 తేదులలో ములకనాటి సభ రజతోత్సవమును వైభవము శ్రీ కె. సూర్యనారాయణ (మద్రాస్ పరీక్ష) ప్రారంభించారు. శ్రీ టి. ఎస్. సుందరంగారు అధ్యక్షత వహించారు. ఈ రెండురోజులను సభలు సంగీత కాలక్షేపములు బాలబాలికల ఆటలపోటీలు జరిగినవి. కె. వి. సోమయాజులు గారు బహుమతులు పంచిపెట్టినారు. ఈ రెండు రోజులను కార్యక్రమము చాల జయప్రదముగా జరిగినది.

నగరంలో హత్య, ఆత్మహత్య

మద్రాస్, డిసెంబరు 19: కొత్వాల్ చావడిలో కూలిపని చేసుకునే కత్తిరికాయ ఉరఫ్ బాపు (65) అనేవాడు నిన్న మధ్యాహ్నం ఎలిఫెంట్ గేటు ప్రాంతములో వుంటున్న ఒక ఇంటికెళ్ళి చెల్లమ్మ (25) అనే ఆమె గొంతుకోసి తనగొంతు కోసుకున్నాడు.

కత్తిరికాయి, చెల్లమ్మ మూడేళ్ళు కలిసివున్నట్లు మూడురోజుల క్రితము పోట్లాటలాగా చెల్లమ్మ ఎలిఫెంటు గేటు దగ్గరవుంటున్న బంధువు ఇంటికి వెళ్ళినట్లు తెలుస్తున్నది. కత్తిరికాయి నిన్నమధ్యాహ్నం ఆమె వుంటున్నచోటుకు వెళ్ళి రమ్మనగా ఆమె నిరాకరించింది. అప్పుడు కత్తితీసి ఆమె గొంతుకోసి తనగొంతు కోసుకొనగా ఇద్దరు మరణించారు. పరిక్షనిమిత్తము శవాలను జనరల్ ఆస్పత్రికి చేర్చారు. పోలీసు దర్యాప్తు జరుగుతోంది.

సోవియెట్ విదేశాంగశాఖ అధికారులు పోర్చుగీసు పాలనను గోవాకు విముక్తి ప్రసాదించేందుకు భారత్ తీసుకున్న చర్యలను సమర్థిస్తున్నట్లు మాస్కోవార్త.



అదయారులోని కళాక్షేత్రం రజతోత్సవసభను ప్రారంభిస్తున్న భారత ఉపాధ్యక్షులు డాక్టర్. రాధాకృష్ణన్, సభాధ్యక్షులు డాక్టర్. సి. పి. రామస్వామి అయ్యర్‌ను, కేంద్రమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిని కూడా ఈ చిత్రంలో చూడవచ్చును.

రాష్ట్రవార్తలు

అవసరాల రామారావు చిత్రపటావిష్కరణ

ఆంధ్ర హైకోర్టు న్యాయమూర్తి ప్రశంస

రాజమండ్రి, డిసెంబరు 21: రాజమండ్రి న్యాయవాదుల సంఘ కార్యాలయంలో ఈనెల 16 వ తేదీన ప్రముఖ న్యాయవాది శ్రీ అవసరాల రామారావు చిత్రపటమును ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ కె. ఉమామహేశ్వరం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి శ్రీ కె. ఉమామహేశ్వరం మాట్లాడుతూ- శ్రీ రామారావు బహుముఖ ప్రజ్ఞను ప్రస్తుతించారు. 70 ఏండ్లు దాటినా ఉత్సాహంగావుండే శ్రీ రామారావుగారి చిత్రపటాన్ని ఆవిష్కరించుట తమకెంతో ముదావహంగా వుందన్నారు.

న్యాయవాద సంఘాధ్యక్షులు శ్రీ వాజేవు బాపిరాజు న్యాయమూర్తి ఉమామహేశ్వరం దంపతులకు స్వాగతం చెప్పారు.

న్యాయవాదులు సర్వశ్రీ ముక్కపల్లి సూర్యనారాయణ, కల్లూరి ఎల్లారెడ్డి, పి. సూర్యనారాయణ మూర్తి, పేటూరి వేంకటేశ్వర శిర్మగార్లు శ్రీ రామారావుగారి ప్రతిభ నుద్గడించారు. న్యాయవాదసంఘ కార్యదర్శి శ్రీ మంథా రామశర్మ శుభసందేశాలను చదివారు. న్యాయవాదుల సంఘాధ్యక్షుని కోరికపై శ్రీ అవసరాల రామారావు సన్మానికి సముచిత ప్రత్యుత్తర మిచ్చారు. రాత్రి ప్రభుత్వన్యాయవాది శ్రీ ముక్కపల్లి సూర్యనారాయణ తమ గృహంలో న్యాయమూర్తి శ్రీ ఉమామహేశ్వరం దంపతులకు విందు చేశారు. (స్వవి.)

అమలాపురం

అమలాపురం. డిశంబరు. 1: రాష్ట్ర ఎన్. జి. ఓ సంఘ అధ్యక్షులు శ్రీ రామల్లి ఇక్కడికి రాగానే స్థానిక ఎన్. జి. వో సంఘ అధ్యక్షుడు శ్రీ ఎం. ఖాన్ ఆయనకు స్వాగతం చెప్పి పుష్పమాల సమర్పించారు ఉదయం సుబ్బరాజ భవనంలో జరిగిన ఎన్. జి. వో. ల సమావేశంలో శ్రీ రాములు ప్రసంగిస్తూ కరువు భత్యాన్ని వేతనంతో విలీనం చేయడంలో వున్నలోపాలను వివరించారు. ప్రభుత్వం పెన్షను పథకాన్ని సడలించాలన్నారు. కొత్త క్లర్కులకు సభ్యులు అంగీకరించ రాదన్నారు. కార్యదర్శి శ్రీ ఎన్. బాలకృష్ణ అతిథిసందర్శనాలతో సభముగిసింది.

ముమ్మిడివరం, రాజోలు, కొత్తపేట కేంద్రాలలో కూడా ఎన్. జి. వోల సభలలో శ్రీ రాములు ప్రసంగించారు. (స్వ. వి.)

కోటనందూరు

ప్రాథమిక ఆరోగ్యకేంద్రం అధ్వర్యమున—డా॥ కె. బి. వి. దత్తు (మెడికల్ ఆఫీసరు), పంచాయతిబోర్డు ప్రెసిడెంట్ శ్రీ తిగుమలరాజు వెంకట సుబ్బరాజు, పంచాయతీబోరు ఉపాధ్యక్షుడు తితితర సభ్యుల పర్యవేక్షణలో కుటుంబ నియంత్రణ దినోత్సవం మహోత్సాహంగా జరిగింది.

సాయంత్రం శ్రీ తిరుమలరాజు అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో శ్రీ రమణమూర్తి, కుమారి అగస్త్యమ్మ, శాంతమ్మ, హెల్త్ విజిటర్లు), శ్రీ రాజు, కన్నయ్యశెట్టి ప్రభృతులు కుటుంబ నియంత్రణగూర్చి ఉపన్యసించారు. శ్రీ కె. బి. పి. దత్తు తుదిపలుకులు పలికారు. రాత్రి శ్రీ సరస్వతీ నాట్యమండలివారు 'విదిసుఖం' అన్న నాటికను ప్రదర్శించారు.

ఖమ్మం

స్థానిక విజ్ఞాన నికేతన గ్రంథాలయ భవనంలో ఈ నెల 1 వ తేదీ జరిగిన గురజాడ వర్ధంత్యుత్సవ సభకు అధ్యక్షత వహిస్తూ, మహాకవి శ్రీ గురజాడ అప్పారావుగారి "నవ్యాంధ్ర సాహితీ వైతాళికుడు" అని స్థానిక మల్టీ పర్పస్ ఉన్నత పాఠశాల ఆంధ్రోపాధ్యాయులు శ్రీ పుల్లాభొట్ల వేంకటేశ్వర్లు ఉద్ఘాటించారు.

గ్రంథాలయ కార్యదర్శి సదస్యులకు స్వాగతం చెప్పారు. శ్రీ యం. తులసీదాసులాల్ మోదియా, డా॥ యలమంచిలి రాధాకృష్ణమూర్తి, కొలిపాక మధుసూదనరావు, ఎర్రం విశ్వనాథగుప్త గారలు ప్రసంగించారు. (స్వవి.)

బాగల్లు చక్కెర ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం

కొవ్వూరు, డిసెంబరు 4: ఇక్కడకు పిడుమైళ్ల దూరంలోని బాగల్లులో సుమారు కోటి రూపాయల ఖర్చుతో నిర్మించిన వి. వి. ఎస్. మెగరు కంపెనీ అనే చక్కెర ఫ్యాక్టరీకి శ్రీమతి రాజేశ్వరి రామకృష్ణన్ (శ్రీ వి. రామకృష్ణ కుమార్తె) సాంప్రదాయ పూర్వకంగా పూజాదికాలతో ప్రారంభోత్సవం చేశారు. జయపూర్ షుగర్ కంపెనీ లిమిటెడ్, ఆర్. ఎస్. ఇండస్ట్రియల్ కార్పొరేషన్ ఆధ్వర్యాన దీని నిర్మాణం జరిగింది. శ్రీయుతులు వి. రామకృష్ణ, పి. ఆర్. రామకృష్ణన్ (ఎం. పి), పి. ఎల్. దత్తు, ఎన్. ఎస్. పాయ్ (మేనేజరు, ఇండస్ట్రియల్ కార్పొరేషన్, మద్రాసు) కె. ఆర్. వేపా, ఎన్. సీతారామారావు, కానమధ్యులు శ్రీ అల్లూరి బాపిరాజు, తాపేటి వీరరాఘవులు, కొవ్వూరి సమితి అధ్యక్షులు శ్రీ అల్లూరి బావన్న, అల్లూరి సర్వారాయుడు, అల్లూరి రామారావు ప్రభృతులు ఈ ఉత్సవంలో పాల్గొన్నారు.

మేనేజరు శ్రీ పి. పున్నయ్య ఫ్యాక్టరీ నిర్మాణం వివరాలు చెప్పారు. చీఫ్ ఇంజనీరు (శ్రీ ఎం. లక్ష్మణస్వామి అధ్వర్యాన ఒక్క ఏడాదిలో దీనిని పూర్తిచేశారన్నారు. సీజనులో లక్షా డెబ్బయ్ ఆరువేల టన్నుల చెరుకు (ఒక టన్ను చెరుకునకు ఒక బస్తా వంచదార వస్తుంది.) దీనిలో అడవచ్చునని, ప్రస్తుతం రోజుకు వేయి టన్నులు ఆడుతుందని, రెండు వెలల్లో 1250 టన్నుల వరకు ఆడగల శక్తి వస్తుందని, 1800 టన్నులు ఆడే ఏర్పాట్లు కలవని వివరించారు. సీజనులో 400 మంది, ఇతరప్పుడు 150 మంది పనివారు ఉంటారన్నారు. ప్రారంభోత్సవం సందర్భంలో ఆరువేల మందికి అన్నదానం చేశారు. (స్వ. వి.)

దేశభాషలన్నీ జాతీయభాషలే

విమర్శలకు డా॥ తారాచంద్ జవాబు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 24:— ఉర్దూను ప్రాంతీయభాషగా ప్రకటిస్తు సర్క్యులరు జారీచేయాలని ప్రభుత్వాన్ని గోరుతూ ఆంధ్రప్రదేశ్ ఉర్దూ మహాసభ నేడు ఒక తీర్మానము చేశారు.

ఉర్దూ ప్రాంతీయభాషగా వుండుటయే గాక తెలుగుతోపాటు అభివృద్ధి కావాలని పదేపదే హామీ ఇచ్చినందుకు ముఖ్యమంత్రికి మహాసభ తీర్మానము ద్వారా కృతజ్ఞత తెలియజేశారు.

ముఖ్యమంత్రి ప్రకటనలను అమలు జరుపుటకు ఉర్దూను ప్రాంతీయభాష చేసినట్లు ప్రకటించడము, పరిపాలనలో ఉర్దూకు ప్రముఖస్థానము ఇవ్వడము ఒకటేమార్గమని కూడా తీర్మానములో పేర్కొన్నారు.

నిన్న ముఖ్యమంత్రి ప్రారంభించిన సమావేశానికి డాక్టర్ తారాచంద్ అధ్యక్షతవహించారు. అధ్యక్షోపన్యాసములో డాక్టరీ తారాచంద్ యిలా చెప్పారు. 'ప్రజాస్వామ్యంలో ఉర్దూకు వుండవలసిన స్థానము ఏమిటో మనము చర్చించాలి. జాతీయసమైక్యతకు ప్రతిభాష తోడ్పడవచ్చును. రాజ్యాంగములో ఉదహరించిన 14 భాషలు జాతీయభాషలే. 'ఇండియాలో'నుండి ఏర్పడిన ఉర్దూకు, నేటి పర్వీన్‌భాషకు పోలికలు వున్నాయి. 'హిన్దీ' నుండి ఏర్పడిన పర్వీన్‌కు మాతృక 'అవస్తానీ' అవస్తానీకి సంస్కృతమునకు పోలికలు వున్నాయి.

బ్రిటిష్ సామ్రాజ్యవాదులు హిందీ, ఉర్దూ వివాదాన్ని రెచ్చిపెట్టారు. స్వాతంత్ర్యము వచ్చిన తిగువాతి హిందీని అధికారభాషగా, ఉర్దూను జాతీయభాషగా గుర్తించారు. రాజ్యాంగముద్వారానే అల్పసంఖ్యాకులకురక్షణ కల్పించారు. ఉర్దూ విషయంలో కాగితాలమీద అంతా బాగానే వుంటోంది. కాని ఆచరణలో లోపంగావుంటోంది. ఈ విషయాన్ని ప్రభుత్వమువారి దృష్టికి తీసుకొనిరావాలి. ప్రతిపాదనలను శీఘ్రముగా అమలుజరుపవలసిన బాధ్యత రాష్ట్రప్రభుత్వముపై వున్నది."

జాతీయతను, జాతీయ సమైక్యతను పెంపొందించే రచనలను ఎక్కువచేయాలని రచయితలకు డాక్టరు తారాచంద్ విజ్ఞప్తి చేశారు. ఉర్దూ భారతీయ సంస్కృతిని, సాంప్రదాయాలను పూర్తిగా ప్రతిబింబించడము లేదనే విమర్శ కేవలం 'అజ్ఞానం, మూఢత్వము' అన్నారు.

హైదరాబాదు వార్తలు:

పారిశ్రామికవాడల్లో భవనాలు, స్థలాల కేటాయింపు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 28: రాష్ట్రములోని పారిశ్రామికవాడల్లోని భవనాలు, స్థలాలు కేటాయించే సందర్భమున వచ్చే దరఖాస్తులను పరిశీలించి నిష్పాక్షముగా చేసే నిమిత్తము జిల్లా సాయిలో సంఘాలను ఏర్పాటుచేసే ప్రతిపాదనను ప్రభుత్వమువారు ఆమోదించారు. నవత్ నగర్, రాజధానిలోని ఇతర పారిశ్రామిక నగరాలలోని భవనాలు, స్థలాలకేటాయింపుకు కూడా ఇల్లాంటి ఏర్పాటుచేస్తారు.

శ్రీశైలం-తిరుపతి బస్సు సర్వీసు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, డిశం 27: శ్రీశైల మహాక్షేత్రమునకు తిరుపతినుంచి తీసుకుని తిరుపతి దేవస్థానం వారు నడపదలచిన బస్సు సర్వీసు ప్రారంభోత్సవం జరిగింది. శ్రీశైల దేవస్థానం బస్సు తిరుపతి శ్రీశైలం (కొర్నూలునుంచి) శ్రీశైల దేవస్థానం కార్యనిర్వాహక ఉద్యోగి శ్రీ పి. సీతారామయ్య నమక్షంలో శ్రీశైలంలో అర్చనలు జరిగాక ప్రారంభమయింది. ఈ బస్సు దోర్నాలనుంచి మార్కాపురం, పొదిలి, ఒంగోలు, సింగరాయకొండ, కావలి, నెల్లూరుగూడూరు, కాళహస్తిమీదుగా సాయంత్రము 4 గంటలకు 228 మైళ్ళు ప్రయాణించి తిరుపతి చేరుతుంది. అలాగే ఉదయం తిరుపతి దేవస్థానం బస్సు ఒకటి తిరుపతిలో బయలుదేరి శ్రీశైలం వస్తుంది. దీనిని శ్రీశైలం నుంచి కొండపైకి శ్రీశైలం బస్సుల్లో యాత్రికులు స్వామి దర్శనానికి వెళ్ళవచ్చు. ఈ బస్సు సర్వీసు ప్రారంభంతో తిరుపతి వచ్చే యాత్రీకులకు శ్రీశైలం, శ్రీశైల యాత్రీకులకు తిరుపతి, ఒకేనాడు చూసే అవకాశం లభించింది.

ఇటీవల జరిగిన రాష్ట్ర జి. సి. ఐ. ఎం విద్యార్థులసంఘ సమావేశంలో ఎన్నో జరిగేందుకు నిర్ణయం జరిగింది. మైసూరు, బళ్లారి, బెంగుళూరులోని ప్రభుత్వ కళాశాలలకు చెందిన వేలు మంది విద్యార్థులు సమ్మెలో పాల్గొంటారు.

దేశాభ్యుదయంలో భవన నిర్మాణ ప్రాధాన్యం

పబ్లిక్ వర్క్స్ శాఖ సిబ్బంది సంక్షేమ సంఘ వార్షికోత్సవంలో గోపాలరెడ్డి వివరణ

మద్రాసు, డిసెంబరు 28:

"భవననిర్మాణం దేశపురోగతికి అత్యంత ప్రధానమైనది. ఏ విద్యాసంస్థైనా, ఆస్పత్రియైనా, కార్యాలయాలయైనా భవననిర్మాణం ముఖ్యమైనది, అవసరమైనది. అందుకనే దేశనిర్మాణాత్మక కార్యక్రమంలో కేంద్ర పి. డబ్ల్యు. డి. శాఖకు ప్రముఖపాత్ర ఉన్నది. అది ఇటీవల చేస్తున్న కృషికూడా మెచ్చదగింది," అని కేంద్ర గృహనిర్మాణశాఖ, సరఫరాలమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి నిన్న సాయంకాలం మీనంబాకం విమానాశ్రయంలో జరిగిన కేంద్ర పి. డబ్ల్యు. డి. పనివారల సంక్షేమసంఘం యొక్క దశమ వార్షికోత్సవానికి అధ్యక్షత వహించినపుడు తమ ప్రసంగంలో పేర్కొన్నారు.

ఆయన ఇలా చెప్పారు:

"కేంద్రప బ్లిక్ వర్క్స్ శాఖ దిన దినాభివృద్ధి పొందుతున్నది. దేశంలోని తితితరశాఖలన్నింటికీ యీశాఖ రాయంలో అవసరమైన సహాయసంపత్తి అడిగినప్పుడల్లా యిస్తున్నది. ముఖ్యంగా పారిశ్రామిక భవనాలు, విమానాశ్రయ నిర్మాణాల కట్టడంద్వారా దేశంలోని వివిధ ప్రాంతాలకు రవాణా తంతి తపాలా సౌకర్యాలకు సి. పి. డబ్ల్యు. డి తోడ్పడుతున్నది. మద్రాసు సివిల్ ఎవియేషనువారి పనిచేస్తున్న పబ్లిక్ వర్క్స్ శాఖ, త్వరలోనే ఎంతో పెద్ద విమానాలేవా యిక్కడ దిగింది అనువుగా యీ విమానాశ్రయాన్ని రూపొందించే ప్రయత్నాలను దృష్టిలో పెట్టుకుంటే రేపటితో ప్రాధాన్యత వహిస్తున్నారు. మిమ్మల్ని చిన్నచూపుచూస్తున్నామని అనుకోనక్కర్లేదు. కేంద్ర పి. డబ్ల్యు. డి. కృషిని గుర్తిస్తుంది. ఈ విమానాశ్రయం అభివృద్ధి కావలదు.

ఈ సందర్భంలోనే ఆయన ఏటేటా నిర్మించడానికి తితితర పనులకు వచ్చే విదేశీయులు, టూరిస్టుల సంఖ్య సుమారు 17 శాతంపంతున పెరుగుతున్నదనుకు వీరందరికీ వలసిన వసతులను కల్పించవలసిన బాధ్యత లో ఎక్కువ పాలు పంచుకోవలసినది సివిల్ ఏవియేషను పి. డబ్ల్యు. డి. శాఖయేనని చెప్పారు.

"ఈ సంక్షేమ సంఘంవారు పనివారలకు సిబ్బందికి కల్పిస్తున్న విజ్ఞానవినోద కార్యక్రమాలు, ఆటలు మున్నగునవన్నీ ఒక వాలుగడాల సెలవారీ సభ్యత్వాలలోనే చేస్తున్నారని విని నే నెంతో సంతోషిస్తున్నాను," అని కేంద్ర పి. డబ్ల్యు. డి. పనివారల సంక్షేమ సంఘం క్లబ్బు కార్యక్రమాలను ఆయన ప్రశంసించారు. కొందరు, తితితమ సర్కిలు కార్యక్రమాలను ఏమార్చకుండా సాయంకాలాలు; క్యారెంబోర్డు, చదరంగం, బంతాట, మొదలైన ఆటలు ఆడడం వారాపత్రికా పఠనం మున్నగునవి చేసి, మనోవికాసం పెంపొందించుకోవాలని చెప్పారాయన.

"సాధ్యమైనంత త్వరలో నే అందరికీ గృహవసతి సౌకర్యాలను కల్పించాలనే కృషిని ప్రభుత్వం చేస్తున్నది. గృహనిర్మాణశాఖ మరికొందరికి ఉద్యోగాలు కూడా యివ్వగలదనే అనుకుంటున్నాను" అనికూడా శ్రీ గోపాలరెడ్డి చెప్పారు.

అంతకు పూర్వం కేంద్ర మంత్రి; ఆహ్వానితులకు సూపరింటెండెంట్ ఇంజనీరు శ్రీ ఎన్. ఎస్. ఎల్. రావు స్వాగతం చెప్పారు. సంఘ కార్యదర్శి వార్షిక నివేదిక చదివి వినిపించారు. ఈ సంఘం నిర్వహించిన పోటీలలో బహుమతులందినవారికి శ్రీమతి ఎన్. ఎస్. ఎల్ రావు బహుమానాలందించారు. కార్యక్రమం జయప్రదమైనందుకు సంఘం అధ్యక్షుడు శ్రీ ఎమ్. ఎస్. వి. రత్నం అభినందనలు చెప్పారు. పిమ్మట సంగీత హాస్య ప్రదర్శన కార్యక్రమాలు జరిగాయి.

పర్తకులకు ఆప్పులు

నిజాయితీ పరులైతే ఇవ్వాలని మొరార్జీ

న్యూఢిల్లీ, డిశంబరు 27: నీతి, నిజాయితీ ఉన్న వ్యక్తులకు ఋణాలు ఇవ్వవలసినదిగా ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ బ్యాంకు యజమానులను కోరారు.

ఈ పద్ధతి కొన్ని అభివృద్ధి చెందిన దేశాలలో అమలు జరుగుతున్నదని చెపుతూ మనదేశంలోగూడా యీ విధానాన్ని అనుసరిస్తే పరిశ్రమలు, వ్యాపారము వృద్ధిచెందటానికి దోహదం కలుగుతుందని సెంట్రల్ బ్యాంక్ వర్తోత్సవాల సందర్భంలో యిక్కడ ఏర్పాటైన విందులో మాట్లాడుతూ శ్రీ దేశాయ్ వైవిధ్యంగా సూచించారు.

కేవలం వ్యక్తుల సంపదను బట్టే మాత్రమే కాకుండా వ్యక్తి గతమైన వారి శక్తి సామర్థ్యాలను, నీతినిజాయితీలను కూడా గణనలోకి తీసుకొని అలాంటి వారికి సహాయపడటంలో, ప్రముఖ పాత్ర నిర్వహించవలసినదిగా కేంద్ర మంత్రి కోరారు.

సెంట్రల్ బ్యాంకు గనుక అలాంటి ఋణాలివ్వటం ప్రారంభిస్తే యితర బ్యాంకులుగూడా అనుసరిస్తే అవలంబిస్తాయని ఆయన అన్నారు.

ప్రపంచ బ్యాంకింగ్ వ్యవస్థకు దేశంలోని బ్యాంకింగ్ పరిశ్రమ అభివృద్ధికి ఉపయోగకరమైన కొన్ని ఉత్తమ సంప్రదాయాలను సెంట్రల్ బ్యాంకు వ్యవస్థీకరించి ఉన్నదన్నారు.

బ్యాంకింగ్ పరిశ్రమ: పెద్దోగుల శిక్షణకు కళాశాల

సెంట్రల్ బ్యాంకు అధ్యక్షుడు సర్ జాన్ మైకేల్ మాక్డోనాల్డ్ బ్యాంకింగ్ పరిశ్రమకు కావలసిన ఉద్యోగుల శిక్షణకు తమ బ్యాంకు త్వరలో ఒక కళాశాలను నెలకొల్పుతుందని ప్రకటించారు.

మైసూర్ ఆయుర్వేద విద్యార్థుల సమ్మె

జనవరి 12 నుంచీ

బళ్లారి, డిసెంబరు 26: అల్లోపతి మందులను ఆయుర్వేద వైద్యులు రోగులకు ఉపయోగించటాన్ని నిషేధిస్తు ప్రభుత్వం చేసిన ఉత్తర్వుకు నిరసనగా జి. సి. ఐ. ఎం. ప్రభుత్వ కళాశాలల్లో జి. సి. ఐ. ఎం. కోర్సు విద్యార్థులు జనవరి 12 నుండి నిరవధికంగా సమ్మె జరుపుతారు.

ఆంధ్రాబ్యాంకు హెడ్ ఆఫీసు మార్పు

మచిలీపట్నం వర్తకుల హర్షాశ

మచిలీపట్నం, డిశంబరు 26: ఆంధ్రాబ్యాంకు హెడ్ ఆఫీసు నహైదరాబాదుకు మార్చేందుకు స్థానిక బ్యాంకు అధికారులు నిశ్చయించినందుకు నిరసనగా, కృష్ణాజిల్లా వాణిజ్యమండలి ఆధ్వర్యమున కూరగాయల వ్యాపారులతోబాటు మచిలీపట్నం వర్తకులంతా నేడు హర్తాళ్ పాటించి సాయంత్రం టౌన్ హాలులో జరిగే సభకు శ్రీ జి. రామారావు అధ్యక్షతి వహిస్తారు.

బేస్తవారపుపేట పంచాయితి సమితి

టెండరు నోటీసు నెం. 2/61. 19.12.61

బేస్తవారపుపేట పంచాయితి సమితికి అదనంగా భవంతికట్టుట కున్ను, ఆర్టీడులో ప్రాథమిక ఆరోగ్యకేంద్రమునకు భవనం కట్టుటకున్ను బేస్తవారపుపేట పంచాయితీసమితి బ్లాకుడెవలప్‌మెంటు ఆఫీసు గారిచే రిజిస్టరు కంట్రాక్టర్లనుండి 5-1-62 నేటి వా॥ 4 గం. వరకు సీలుచేసిన టెండర్లు కోరబడుచున్నవి. బ్లాకుడెవలప్‌మెంటు ఆఫీసుగారిచే టెండర్లు అదే రోజున సా॥ 4-15 గంటలకు తెరవబడును.

ఆఫీసు పనిచేయుకాలములో ఉద్దేశింపబడిన షెడ్యూలుకట్టి పంచాయితీ సమితి ఆఫీసునుండి టెండరు డాక్యుమెంట్లు పొందవచ్చును.

పనిపేరు	ఎస్టిమేటు విలువ	ధరావతు సొమ్ము	డాక్యుమెంటు ఖరీదు
	రూ.	రూ.	రూ.
1. బేస్తవారపుపేట పంచాయితీ సమితి ఆఫీసునకై అదనంగా భవంతినిర్మాణము	31,500	788	5-10
2. ఆర్టీడులో ప్రాథమిక ఆరోగ్యకేంద్రమునకుగాను భవంతి నిర్మాణము	57,000	1425	5-10

టెండరు నైజము: 1. ప్రత్యేకముగా కోటుచేయబడిన రేట్లు ఆధారము.
2. పూర్తిచేయవలసిన కాలము: 3 మాసములు.
3. పై వివరించిన టెండరుతో దరావతుసొమ్ము "బేస్తవారపేట పంచాయితీసమితి జనరల్ ఫండుకు దలవారూపేణ కట్టవలెను.

పంచాయితీ సమితి, బేస్తవారపుపేట. } (సం) ఎస్. అబ్దుల్ గఫార్, బ్లాకుడెవలప్‌మెంటు ఆఫీసర్,



ఇరాస్మిక్ క్షౌరంతో ఆయనదినారంభం

సరళ స్వభావైన పురుషులు ఇష్టపడేయుడుగు, వారు...ప్రత్యేకంగా ఇరాస్మిక్ షేవర్ క్రీమ్‌తో రోజూ క్షౌరం చేసుకుంటారు. అది చాలా మృదువుగా నురగ నిస్తుంది, చిరుసు గడ్డం వెంట్రుకలను మెత్త పడుస్తుంది. మీరు ఇరాస్మిక్‌తో స్వతంత్రంగా సుందరంగాను, సుఖకరం చేసుకోగలరు, షేవర్ క్రీమ్, కప్ సోప్ లేదా షేవింగ్ స్టిక్, ఏది వాడినా సరే, ఇరాస్మిక్ మంచి క్షౌరమునకు చిహ్నమైనది!

ప్రముఖ పురుషులు ఇరాస్మిక్‌తో రోజూ క్షౌరం చేసుకుంటారు

ESC 15-X52 3 TL

చెయికు చీడల నిర్మూలించండి

ఇందుకు తగిన సాధనం

ప్రఖ్యాత మలమార్ 50

ఇది ఒక HEXAMAR వారి తయారింపు

వివరములకు:—

భారత్ పల్వరైజింగ్ మిల్సు ప్రైవేట్ లిమిటెడ్

'హెక్సామార్ హౌస్' : : మద్రాసు - 19

I M 27

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radhakrishna, at The Andhra Patrika Press, 617 Thambu Chetty Street, Madras-1. Editor: S. Sambhu Prasad. Phone: Madras: 22244 & 21747 Hyderabad: 5703.